# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారము, ఫిబ్రవరి 25, 2003

11వ శా. స. X స. వాల్యూం -- II నంబరు -- 1

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 6

**TUESDAY, THE 25th FEBRUARY, 2003**

**11 L.A. X S. VOL-- II No. - 1**

6 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పదవ సమావేశము )

**మంగళవారము, ఫిబ్రవరి 25, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ

6. ప్రభుత్వ బిల్లు

2003, ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలు, పట్టణాభివృద్ధి సంస్థలలో అనధీకృత నిర్మాణాల క్రమబద్ధీకరణ బిల్లు (ప్రవేశపెట్టబడినది)

7. సభా సమక్షంలో ఉంచిన పత్రము

8. సభా సమక్షంలో పెట్టిన పత్రము

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

ఐ.ఎస్.ఐ. క్రియాశీలక మద్దతుతో రాష్ట్రంలో అమాయక ప్రజలను హత్య చేయడంలో డి.డి.ఎస్. మరియు ఎస్.ఐ.ఎం.ఐ ల చట్ట విరుద్ధ కార్యకలాపాల గురించి

10. హోమ్ మంత్రి స్టేట్‌మెంట్

ఫిబ్రవరి 24, 2003న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన సంఘటన గురించి

-------

## సభా కార్యక్రమము

(సభ ప్రారంభం కాగానే శ్రీ నోముల నర్సింహయ్య మరియు సున్నం రాజయ్య , ప్లేకార్డ్సు పట్టుకుని తాము ఇచ్చిన ఎడ్జర్నమెంటు మోషన్‌పై మాట్లాడటానికి ప్రయత్నం చేశారు . కాంగ్రెసువారు కూడా – ఫుడ్‌ఫర్ వర్కు అక్రమాలపై విచారణ జరిపించాలని– కరువు పనులు చేపట్టాలని , వ్రాయబడిన ప్లె కార్డ్సును పట్టుకుని తమ స్థానాల్లో నిలిచి వున్నారు .

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్) :– అన్యాయం మేడమ్ – విపరీతమైన దెబ్బలు కొడుతున్నారు . కరువు లో 26 తారీఖు నుంచి 4వ తారీఖువరకు జన్మభూమి చేస్తామంటున్నారు . శాసనసభ మీద గౌరవం వుందా?

మేడమ్ స్పీకరు :– దానికి దీనికి సంబంధం లేదు ... 4వ తేదీన కరువుపై చర్చ వుంది . చర్చించవచ్చు .

శ్రీ వై. రామకృష్ణుడు – స్పీకరుగారి పర్మిషన్ లేకుండా పార్టీ బ్యానర్స్ తీసుకురావడానికి వీలు లేదు . ఒకే . తమరు రిజనబుల్ డిస్ప్లేకు పర్మిషన్ ఇస్తున్నారు . సిపిఐఎం . పార్టీ బ్యానరు తీసుకొచ్చి చూపించకూడదు ఇక్కడ . ఆల్రెడి కరువు పరిస్థితి మీద రాజశేఖరరెడ్డిగారు మాట్లాడారు . నోముల నర్సింహయ్యగారికి ఛాన్సు వస్తుంది . మాట్లాడవచ్చు . గవర్నమెంటు రిప్లెయి ఇవ్వడానికి సిద్ధంగా వుంది . అందుచేత కోపరేట్ చేస్తే బాగా వుంటుంది .

శ్రీ నోముల నర్సింహయ్య :– కోటి రూపాయలు ఇచ్చారంటున్నారు . ఇక్కడ ప్రజాప్రతినిధులు మట్లాడతారు . అది ఎట్లా అండి? ప్రజాస్వామ్య వ్యతిరేకమైన పనులు చేస్తున్నారు .

MADAM SPEAKER: First Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding indiscriminate lathi charge by police on the farmers on 24-02-2003 who were peacefully demonstrating all over the State against the Government for its failure in providing adequate drought relief - has been disallowed

Second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding indiscriminate lathi charge by police on the people particularly S.T. women who were demonstrating in front of the District Collectorates on 24-02-2003 against the failure of the Government in providing the adequate drought relief - has been disallowed.

ఉ. 8.40

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్నగర్): క్షమాపణ చెప్పాలి. ఏదయినా ప్రకటన ఇవ్వాలి కదా? సభ ముందు చెప్పాలి.

మేడమ్ స్పీకర్: మీరు చేసేది ఇదేనా? ఇదేం పద్ధతి?

శ్రీ నోముల నర్సింహయ్య: గిరిజన మహిళ అని కూడా చూడకుండా పశువును బాదినట్లు బాదారు.

శ్రీ డి. నాగేందర్: అధికారం ఉంది కదా అని కొడితే, మేము స్పెక్టేటర్స్ కాము.

(అధికార పార్టీ నుండి అంతరాయం)

(శ్రీ కాగిత వెంకట రావు, శ్రీ ఇ. దయాకర రావు ల నుండి అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ(జనగాం): ఇంత దారుణమైతే ఎట్లా? మీకేమయినా తెలుసా? ప్రభుత్వం సంయమనం పాటించాలి.

శ్రీ డి. నాగేందర్: మా విప్ను చూసయినా పద్ధతి తెచ్చుకోవాలి. మా విప్ మాట్లాడనే మాట్లాడరు.

శ్రీ నోముల నర్సింహయ్య: స్టేట్మెంట్ ఇవ్వమనండి. గిరిజన మహిళను విపరీతంగా కొట్టినట్లు కనిపిస్తున్నది. పోలీసుల స్వైర విహారం చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః దీని మీద స్టేట్‌మెంట్ ఇవ్వాలి. ప్రభుత్వం చర్చ చెయ్యాలి.

శ్రీ నోముల నర్సింహయ్యః హౌస్ మీద ఈ ప్రభుత్వానికి గౌరవం ఏమయినా ఉందా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి(మడకశిర)ః అసెంబ్లీ జరిగేటప్పుడు ఈ విధంగా చెయ్యడం బాధాకరంగా ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్యః ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. శాసన సభ జరుగుతుంటే కలెక్టర్లను పంపుతున్నారు. జిల్లాకు రు. 1 కోటి చొప్పున పనులు చెయ్యాలని అన్నారు. మేడమ్, మీరు మా రెస్క్యూకి రావాలి. ప్రభుత్వం వినాలి కదా?

మేడమ్ స్పీకర్ః వినడానికి, మీరు 'వెల్' లోకి రావడానికి సంబంధం లేదు. ఇది కరెక్ట్ కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః శాసన సభకు విలువ ఏముంది? శాసన సభలో చర్చించకుండా ఎట్లా పోతున్నారు? కరవు గురించి అడిగితే దెబ్బలు కొడుతున్నారు. చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ః బాధ్యత లేకుండా మాట్లాడితే ఎట్లా? కూర్చోండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః మా బాధ్యతులను ప్రభుత్వం గుర్తించడం లేదు.

శ్రీ నోముల నర్సింహయ్యః తప్పనిసరి పరిస్థితులలో ఇక్కడ నిలబడ్డాము. మీరు మా రెస్క్యూకి రావాలి. ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలి. వారి ఇష్టం వచ్చినట్లు చెయ్యడానికి వీలు లేదు. శాసన సభ నడుస్తుంటే రు. 1 కోటి జిల్లాకు ఇచ్చి, కలెక్టర్‌కు అప్పచెబుతారా? వారేమయినా ప్రజా ప్రతినిధులా? ఇదేం పద్ధతి?

శ్రీ డి. నాగేందర్ః మానవతా దృక్పథంతో ఆలోచించాలి. అధికారం ఉంది కదా అని చేస్తారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః విధ్వంస కార్యక్రమం. అన్నమో రామచంద్రా అంటున్నారు. రోడ్డు మీద బాదడం అన్యాయం. హోం మంత్రిగారూ, ఇదేమిటి?

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. ఖడ్గమృగం లాంటిది. కరవు గురించి అడిగితే గిరిజనుల మీద దెబ్బలు కొట్టిస్తున్నారు. దయచేసి శాసన సభను అవమానపరచకండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అన్నమో రామచంద్రా అంటే లాఠీఛార్జి చేయిస్తారా?

(మద్యనిషేధ, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ టి. సీతారాం నుండి అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ః సారాకి కరవు లేదు. నీటికి కరవు ఉంది. సారా హయ్యస్ట్ కలెక్షన్.

శ్రీ నోముల నర్సింహయ్య: చెప్పమనండి. కరవు పనులు కావాలంటే దెబ్బలు కొట్టిస్తే ఎట్లా? చెప్పమనండి.

శ్రీ డి. నాగేందర్: సారా ఇస్తున్నారు మంచినీరు అడిగితే.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ప్రభుత్వం వెంటనే స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

శ్రీ డి. నాగేందర్: మేడమ్ మీరు రూలింగ్ ఇవ్వాలి. స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

శ్రీ కాగిత వెంకటరావు: బి.ఎ.సి లో ఒక మాట. ఇక్కడొక మాట. 24 గంటలు కూడా కాలేదు చెప్పి.

( శ్రీ డి. నాగేందర్ నుండి అంతరాయం)

మేడమ్ స్పీకర్: నాగేందర్ ఇది పద్ధతి కాదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, నిన్నటి రోజున జిల్లా కేంద్రాలలో సి.పి.ఐ (ఎం) వారు కలెక్టర్ భవనాల ముందు పికెటింగ్ చేసి కరవు పనులు చెయ్యండని, గంజి కేంద్రాలు తెరవండనీ అడిగితే ఎంత దారుణంగా అంటే, ఆర్గనైజ్డ్‌గా విపరీతంగా లాఠీఛార్జి చేశారు. దీని గురించి గవర్నమెంట్ స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, during the course of BAC meeting, as it was unanimously agreed to discuss in detail on the issue of drought, there is no need to give any statement at this moment by the Government.

శ్రీ డి. నాగేందర్: హోం మినిస్టర్ స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఇంతకు ముందు నేను చెప్పాను. బి.ఎ.సిలో యునానిమస్‌గా 4వ తేదీన కరవు గురించి డిస్కస్ చెయ్యాలని అనుకున్నాము. ఏది చెప్పాలన్నా, ఏదయినా డిస్‌ప్లే చెయ్యాలన్నా ఆ రోజున చెయ్యవచ్చును. కరవుకు సంబంధించి వివరంగా చర్చించవచ్చు. ఇప్పుడు స్టేట్‌మెంట్ అవసరం లేదు. లాఠీ ఛార్జిల గురించి అంటే సెపరేట్ నోటీసు ఇస్తే, దాని గురించి ఇస్తాము.

( సి.పి.ఐ(ఎం) పార్టీకి చెందిన శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్యలు పోడియం లోకి వచ్చారు.)

శ్రీ నోముల నర్సింహయ్య: 4 వ తరువాత కరవు జన్మభూమి పెట్టవచ్చు కదా?

మేడమ్ స్పీకర్: గవర్నమెంట్ చేసుకునే పనులు గవర్నమెంట్ చేసుకోవద్దా? మీరు చెబితేనే నడవాలా? ఇది కరెక్ట్ కాదు. 4వ తేదీన థరోగా డిస్కస్ చెయ్యండి. నేను ఎలవ్ చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: 4 వ తేదీ కంటే ముందే ఎందుకు పెట్టారు? కలెక్టర్లు శాసన సభ కంటే పెద్దా?

మేడమ్ స్పీకర్ః మీకు సభ నడవాలని లేదు. రెగ్యులర్ బిజినెస్ అవసరం లేదు. You do as you like.

శ్రీ నోముల నర్సింహయ్యః సభలో చెప్పాలి కదా?

శ్రీ ఎస్. విజయరామ రాజుః ప్రకటన కరవు గురించి కాదు. లాఠీ ఛార్జి గురించి ఇవ్వమనండి.

శ్రీ నోముల నర్సింహయ్యః కరవు ఉందని అడిగితే లాఠీ ఛార్జి చేయిస్తారా? గిరిజన మహిళను విపరీతంగా కొట్టారు. ఆకిలి అవుతోందని కలెక్టర్ ఆఫీసుకు పోతే దెబ్బలు కొడతారా? శాసన సభ నడుస్తుంటే, మనం చర్చించే పనే లేదా? ఇంత కంటే అన్యాయం ఏమయినా ఉంటుందా? ఇది చాలా అన్యాయం.

ఉ.8.50

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, సమస్యల్లా వచ్చింది నిన్న జరిగిన లాఠి ఛార్జ్ గురించి. రెండవది, ఒక ప్రక్క అసెంబ్లీ జరుగుతున్నది. మరో ప్రక్క 26వ తేది నుండి వచ్చే నెల నాలుగవ తేదీ వరకు కరవు జన్మభూమి అంటున్నారు. జన్మభూమి కార్యక్రమాల్లో శాసనసభ్యులు పాల్గొనవసరం లేదని అనుకొంటున్నదా ఈ ప్రభుత్వం? ఇక్కడ హౌజ్ జరుగుతుంటే అక్కడ జన్మభూమి ఎట్లా పెడతారండీ? శాసనసభ మీద ఉన్న గౌరవం ఇదేనా ? ఈ రెండింటిపైన దయచేసి క్లారిఫికేషన్ ఇవ్వాలి. ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి . ఒకవేళ కరవు జన్మభూమి కావాలనుకొన్నప్పుడు, ఇంతకు ముందే చేసి ఉండాల్సింది. 15వ తేదీ నుండి అసెంబ్లీ పెట్టాలనుకొన్నప్పుడు, అంతకు ముందే 10 నుండి 15వ తేదీ వరకు కరవు జన్మభూమి పెడితే, ఎవరూ వద్దు అనరు కదా ! అప్పుడు మీకు కరవు కనపడలేదా? తీరా ఇప్పుడు అసెంబ్లీ జరుగుతున్నప్పుడు 26 నుండి 4వ తేదీ వరకు కరవు జన్మభూమి అంటున్నారు. ఆ విషయం అసలు అసెంబ్లీకి కూడ ఇన్‌ఫార్మ్ చేయలేదు. బయట ప్రెస్‌లో స్టేట్‌మెంట్ ఇస్తారా? అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ఈ విధంగా అసెంబ్లీని పూర్తిగా నెగ్లెక్ట్ చేయడం చాల తప్పు, ఇది పూర్తిగా కానిస్టిట్యూషనల్ వయలేషన్. ప్రభుత్వం అంటే కేవలం మా మీ జాగీరు అనే పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఇది చాల తప్పు అయిన విషయం . అసెంబ్లీని కాన్ఫిడెన్స్‌లో తీసుకొనే పద్ధతిలో కాకుండా, అసెంబ్లీని పూర్తిగా అగౌరవపరిచే విధానం చాల తప్పు అధ్యక్షా, కాబట్టి కరవు జన్మభూమిని వాయిదా వేయండి......

(తెలుగుదే శం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ రెవెన్యూ ..

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు : కరవు గురించి ...........

(శ్రీ నోముల నరసింహయ్య, శ్రీ సున్నం రాజయ్యల నుండి అంతరాయం )

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.. please resume your seats.

(ఈ దశలో శ్రీ డి. నాగేందర్ నుండి అంతరాయం )

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం): కూర్చో నాగేందర్.

శ్రీ డి . నాగేందర్ : నువ్వు కూర్చో . బుద్ది లేకుండా మాట్లాడుతున్నావు. ఈ హౌజ్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోరా?

MADAM SPEAKER: I am not allowing anybody. I will not allow anybody.

శ్రీ డి . నాగేందర్ : ఒక ప్రక్క హౌజ్ నడుస్తున్నది. మరో ప్రక్క కరవు జన్మభూమిని ఎట్లా పెడతారండీ? ఇదెక్కడి న్యాయం ? హౌజ్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవలసిన అవసరం లేదా? వాట్ ఈజ్ దిస్? యూ కాంట్ డూ లైక్ దిస్. దిస్ ఈజ్ నాట్ యువర్ ప్రాపర్టీ .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : వాళ్లు ఏమి సాంప్రదాయాలు పాటిస్తున్నారండీ?

శ్రీ కాగిత వెంకట్రావు : మిమ్మల్ని చూసే నేర్చుకోవాలి మేము .

శ్రీ డి . నాగేందర్ : అధికారం ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడటం కుదరదు. శాసనసభను కాన్ఫిడెన్స్‌లో తీసుకోండి. ఇది మీ జాగీరు కాదు.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు : అధ్యక్షా,కరవు ఒక సమస్య . మనందరికీ తెలుసు . ఇంత తీవ్రమైన కరవు బహుశా 30 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఎప్పుడూ చూడలేదు. That is one thing agitating the minds of all the Members here to whichever party they belong to.

SRI YOUNIS SULTAN(Khammam): They are sleeping over the matter.

SRI P.ASHOK GAJAPATHI RAJU: In the First BAC of our Budget Session, it was decided that this is a serious problem and the House is seized of the matter. Therefore a separate discussion is also in the order. Meanwhile, there will be a discussion on the Governor's address and there will be a discussion on the Budget. So these two matters will also be reflecting drought besides a separate discussion on 4th. తమరు అనుమతి కూడ ఇచ్చారు. It is coming up for discussion.

SRI D.NAGENDER: Whenever this sort of crisis occurs, we are entitled to raise. He is not supposed to question us.

శ్రీ నోముల నరసింహయ్య : శాసనసభ మీద నమ్మకం ఉందా? ఉంటే ఇట్లా చేస్తారా?

SRI P.ASHOK GAJAPATHI RAJU: Besides this, they are telling just like that that we are sleeping over the matter. Madam, hybernation is a wrong attitude. Relief has to be reached out to the people and the administration is responding in that direction. And here what is that they are saying. నోముల నరసింహయ్యగారు ఇక్కడ వచ్చి అరుస్తారు . There is no policy. What is the policy? Administration responding is incorrect.

(శ్రీ నోముల నరసింహయ్య నుండి అంతరాయం )

SRI P.ASHOK GAJAPATHI RAJU: Yes, there you are. They do not want the administration to respond. They do not want the peoples' problems to be attended to. What is this? అధ్యక్షా, తమరు ఇప్పుడు అయినా అనుమతి ఇస్తే, we are willing to answer. If the Janma Bhoomi follow up round is taking place and peoples grievances are being attended to, that is found fault with. Are we in a federal structure or are we in a Democracy? We are ready to answer. In fact, we are proud to answer.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి (కమలాపురం): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ . కౌల్ అండ్ షక్దర్ బుక్‌లోని పేజ్ నంబరు 409, థర్డ్ ప్యారాగ్రాఫ్ చూడండి. It has also been held, the policy statement should first be made on the Floor of the House when the House is in session before releasing them to the press and public. ఏమండీ ఏమి పోతుందండీ ? కరవు మీద చాల రోజుల నుండి చర్చ జరుగుతున్నది.......మాకు తెలుసులేండి, దాని కింది లైన్ చదువుతారు. ఆ లైన్ కింద ఉన్న ఇంకొక లైన్ కూడ చదవండి.....శాసనసభ జరుగుతున్నప్పుడు శాసనసభను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని చేస్తే తప్పేమిటి? బిఎసి లో డిసైడ్ చేసి ఉండవచ్చు. నాల్గవ తేదీ కన్నా ముందే చర్చ జరుపుకోవచ్చు . అలా అంటే గవర్నర్ స్పీచ్, బడ్జెట్ స్పీచ్ అంటారు. అంత అర్జన్సీ అన్నప్పుడు శాసనసభలోనే ప్రభుత్వం స్పందించవలసిన అవసరం లేదా? హౌజ్‌లోనే స్యూ మోటోగా ఇప్పుడు ఒక స్టేట్‌మెంట్ చేస్తే వచ్చే ఇబ్బందికర పరిస్థితి ఏమిటి?

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ హోమ్ .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : మార్చి నాలుగవ తేదీన డిస్‌కషన్ ఉంది కదా అప్పుడు వరకు వాళ్లు ఆగవచ్చు కదా ! ఈ లోపలే కలెక్టర్ల కార్యాలయాల మీద పడి బీభత్సం చేయడం ఎందుకు? It is not at all a policy matter. కరవు మీద రెగ్యులర్‌గా తీసుకొనేటటువంటి అడ్మినిస్ట్రేటివ్ మెజర్స్ అవి and we are taking those administrative measures. We are asking the Collectors to go to the villages to find out and give some relief measures. దాంట్లో పాలసీ మ్యాటర్ ఏముంది? మీరు చదివిన దాని ప్రకారం చూసుకొన్నా, is there any policy involved in it? There is no policy in it. It is a routine administrative activity where the Government is acting to react to the problem. శాసనసభ గౌరవం అన్నప్పుడు, మీకు అయినా కనీసం ఉండాలి కదా ! ఎందుకు నిన్ననే పోయి కలెక్టర్ల కార్యాలయాల మీద పడి బీభత్సం చేసి, ఇష్టానుసారంగా బిహేవ్ చేయాలి? అది ఎంతవరకు సమంజసం ? మీరు కూడ అర్థం చేసుకోవాలి.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మైసూరారెడ్డిగారు చదివిన దాని కింద ఉన్న లైనును నేను చదవను. కాని వారు చదివిన లైన్‌ను అయినా వారు అర్థం చేసుకొంటే బాగుంటుంది, ఎందుకంటే అందులోనే ఉంది. బయట డ్రాట్ సివియర్‌గా ఉన్నందు వల్ల, బిఏసిలో చర్చించి, తీసుకున్న నిర్ణయం మేరకు 4వ తేదీన చర్చ చేద్దామనుకొన్నాం. It is an administrative machinery to act to the problem. There is no policy involved in it. Regular administrative action has been taken by the Government. అంచేత, కరవు సహాయం కింద డబ్బులు రిలీజ్ చేయడం రొటీన్‌గా జరిగేది. There is no policy involved in it. డ్రికింగ్ వాటర్ ప్రాబ్లమ్ ఉంది. ప్రజల అవసరాలను అటెండ్ కావలసిన అవసరం ఉంది. డబ్బునంతా కలెక్టర్ల దగ్గర పెట్టి లోకల్ రిప్రజెంటేటివ్స్ అందరూ 26వ తేదీ నుండి జరిగే జన్మభూమిలో వాళ్ల వాళ్ల గ్రామాల్లో గ్రామ సభలు పెట్టుకుని, అక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి కావలసిన నిధులను కేటాయించి, ఇవ్వడం జరుగుతుంది. Where is the policy in it? ఏమైనప్పటికీ నాల్గవ తేదీన మీరు డిస్‌కస్ చేస్తారు. డిస్‌కస్ చేసిన తరువాత మీరు ఇచ్చే సూచనలను ప్రభుత్వం వీలైనంతవరకు పరిగణనలోకి పరిష్కారం చేసి, ఇంకా ఇంటెన్సివ్‌గా చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. కాబట్టి దీనిగురించి తొందర పడి అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌ను ఆపు చేసుకోవలసిన అవసరం లేదు. There is no policy in it. It is a routine administrative activity where the Government is going to react to the problem. అడ్మినిస్ట్రేటివ్

మెషినరీని అంతా గేర్ అప్ చేస్తున్నాం . అదే విధంగా జన్మభూమి గురించి అడుగుతున్నారు. జన్మభూమిలో ప్రజలు పాలుపంచుకోవాలి. అదే విధంగా కరవు జన్మభూమిని పెట్టడంవల్ల పంచాయితీ దగ్గర నుండి జిల్లా పరిషత్ వరకు పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ అంతా అందులో ఇన్వాల్వ్ అవుతారు, తద్వారా రిలీఫ్ మెజర్స్ తీసుకోవడానికి వీలవుతుంది. మనం నాలుగవ తేదీనడిసకస్ చేస్తాం . తప్పకుండా మీరు సూచనలు ఇవ్వండి . వీలైనంతవరకు గవర్నమెంట్ ఆ సూచనల్ని పాటిస్తుంది . అంతేగాని, దీనిని వేరే రకంగా ఇంటర్ప్రిట్ చేయవలసిన అవసరం లేదు. I request the Hon'ble Members who are in the Well to resume their seats so that and proceedings can be taken up.

శ్రీ నోముల నరసింహయ్య : ఈ వివరాలనే మీరు కలెక్టర్ల చేత చెప్పించవచ్చు కదా ! కలెక్టర్లతో ఎందుకు కొట్టించారండీ ?

డా. ఎం .వి. మైసూరా రెడ్డి : స్పీకర్‌గారు, మంత్రిగారు నేను చెప్పిన దానిని తప్పుగా అర్థం చేసుకున్నారు. నాలుగవ తేదీ వరకు చర్చను పోస్ట్‌పోన్ చేయమనడం లేదు. అడ్మినిస్ట్రేటివ్ మ్యాటర్ అయినా హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని ఒక స్టేట్‌మెంట్ ఇస్తే సరిపోతుంది. జీరో అవర్‌లో నిన్న జరిగిన లాఠి ఛార్జ్ గురించి స్టేట్‌మెంట్ ఇస్తానని చెపితే, హౌజ్‌ను ఇంతగా స్టాల్ చేయవలసిన అవసరం ఉండి ఉండేదు కాదు కదా ! మా కాన్ఫిడెన్స్ అవసరం లేదని మీరు అనుకొంటే అది వేరే విషయం .
ఉ.9.00

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, బిఏసి మీటింగ్ సందర్భంగా కరవు గురించి ముందుగానే డిస్కస్ చేయాలని ప్రపోజల్ పెట్టినపుడు రెండు వైపుల నుండి ఏమి వచ్చిందంటే, ఎలాగూ గవర్నర్ స్పీచ్ సందర్భంగా కరవు ఇష్యూ రేయిజ్ చేస్తారు, బడ్జెట్‌లో రేయిజ్ చేస్తారు , వాటి మీద రిప్లయ్స్ వస్తాయి, రిప్లయ్స్ వచ్చిన తరువాత ఎక్స్‌క్ల్యూజివ్‌గా నాలుగవ తేదీన డిస్కస్ చేద్దామని చెప్పి ఆ రోజున చెప్పారు. ఈ మధ్యలో కొంత డిస్కస్ జరిగాక, నాలుగవ తేదీనే డిస్కస్ చేయాలనుకొన్నాం . అయితే ఈ రోజే డిస్కస్ చేయవలసిన పరిస్థితి ఉన్నట్లయితే, ఈ రోజే చేసుకోవచ్చు. మనం ఈ రోజూ ఎలాగు ఏ సబ్జెక్ట్సు డిస్కస్ చేయాలనే దానిమీద బిఏసి మీటింగ్ పెట్టుకున్నాం కాబట్టి, అక్కడ చర్చించి, డిస్కషన్‌ను ప్రీ పోన్ చేసుకొంటే బాగుంటుంది.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు సమస్యల్లా కరవు గురించి నాలుగవ తేదీన చర్చ జరగాలా, లేదా ఇవ్వాళా జరగాలా అని కాదు. పోయిన సమావేశాల్లో కూడ కరవు గురించి డిస్కస్ చేశాం . నవంబర్‌లో చేశాం, అంతకు ముందు ఆగస్టులో చేశాం . చేయాలేదా అధ్యక్షా ? అయితే ఈవేళ సమావేశాలు జరుగుతున్నప్పుడు, జన్మభూమి జరుపుతామంటున్నారు. దానికి కరవు జన్మభూమి అని కూడ పేరు పెట్టారు. దానిని అసెంబ్లీ సమావేశాలకు ముందే ఏర్పాటు చేసి ఉండి ఉంటే శాసనసభ్యులు అందులో పూర్తిగా పాల్గొనడానికి అవకాశం ఉండేది కదా ! ఆ ఆలోచన ఎందుకు రాలేదు? జనవరిలో జన్మభూమి జరిగింది . అప్పుడు మీకు కరవు కనపడలేదా ? లేదూ జనవరిలో కనపడలేదంటే, కనీసం ఈ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు అయినా ఎందుకు పెట్టలేదు ? ఇది కేవలం ప్రజల్ని మభ్య పెట్టడానికే. మాకు తెలిసి, ఒక్కొక్క వర్గానికి సంబంధించి ఒక్కొక జన్మభూమి పెట్టినపుడు ఆ వర్గాలకు ఏ విధమైన మేలు జరగలేదు. బలహీన వర్గాల జన్మభూమి అన్నారు. దాని వల్ల బలహీన వర్గాలకు ఏమి మేలు జరిగింది ? .....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

రైతులకు సంబంధించి రైతు జన్మభూమి అన్నారు. వారికి ఏ మేలు జరిగింది ? రైతులు ఆత్మహత్యలు పెరిగాయి తప్ప ఏమి ఒరగలేదు ...

(డా. ఎన్. జనార్దన రెడ్డి నుండి అంతరాయం )

అందుకే అడుగుతున్నాను ఈవేళ 26 నుండి 4వ తేదీ వరకు ఖచ్చితంగా మీరు జన్మభూమి కార్యక్రమం జరపాలనుకొనప్పుడు, ఆ వారం రోజులు శాసనసభ సమావేశాల్ని వాయిదా వేయండి. Let all the Members go and participate in the so called Janma Bhoomi. అక్కడి సమస్యలను కాని, అక్కడి పరిస్థితులను కాని, శాసనసభ్యులందరూ తెలుసుకొనడానికి ఇంకా ఎక్కువుగా ఇంటరాక్ట్ కావడానికి , ఏ మేరకు రిలీఫ్ వస్తుంది, రాదూ అనే విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. మాకేమి అభ్యంతరం లేదు, ఆ కార్యక్రమం చేయండి. ప్రజల్ని మభ్య పెట్టవద్దండీ దయచేసి. వీలైతే జన్మభూమి విషయంలో తప్పనిసరిగా శాసనసభ్యులు పాల్గొనేటట్లు చేయించండి. రెండవది, హోమ్ మినిస్టర్‌గారు, కరవుకు సంబంధించి గంజి కేంద్రాలు తెరవండి , కరవు పనులు చేయండి అని ప్రజలు కోరుతుంటే, వారు లాఠిలు తినిపిస్తున్నారు. అన్యాయంగా, అమానుషంగా కొడుతున్నారు. ఇదెక్కడి న్యాయం ? కమ్యూనిస్టు మార్క్సిస్టు నాయకుల్ని, కార్యకర్తల్ని ఇంత అన్యాయంగా కొట్టడం ఏ మేరకు న్యాయమో చెప్పండి. దయచేసి చెప్పమనండి .

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు :అధ్యక్షా, ఏమి జరిగింది ? .......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ నోముల నరసింహయ్య : ఏది జరగకూడదో అదే జరిగింది.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : కరవు విపరీతంగా ఉంది. ప్రభుత్వం ప్రజల వద్దకు వెళ్లాలి. ప్రజల దగ్గర ఉండి వారి సమస్యలను తీర్చే విధంగా ప్రభుత్వం కృషి చేయసాలి.....

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ : ఏమిటండీ, వారు చెప్పే దానిని విననీయండి.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు : మేము ఆర్డర్ ఇచ్చాం . జన్మభూమి టీమ్స్ గ్రామాలకు వెళ్లి వాళ్ల త్రాగు నీటి సమస్యను పరిష్కరించమన్నాం . అవన్నీ ఉన్నాయి కదా ! ఆ సమస్యలు ఏమిటో తెలుసుకొని అటెండ్ అవ్వాలని, ఐడింటిఫికేషన్ పూర్తి చేయాలని ఉద్దేశ్యం . గౌరవ శాసనసభ్యులు గ్రామాలకు వెళ్లకూడదు అని ఎక్కడా లేదు. ఒక ప్రక్క మీరు కరవు అంటున్నారు, మరో ప్రక్క అసెంబ్లీ జరుగుతున్నది అంటున్నారు. అంటే అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ప్రభుత్వ యంత్రాంగం అసలు పనిచేయరాదనా? ఇదేమి సూత్రం ? అధ్యక్షా, నేను గత 25 సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా, 15 సంవత్సరాలు ప్రతిపక్ష సభ్యుడిగా ఉన్నప్పుడు ఏప్పుడు కూడ ప్రభుత్వాన్ని ఇటువంటి డిమాండ్ చేయలేదు. నాకు ఆశ్చర్యం కల్గుతున్నది . ఏమిటంటే, వారు డిమాండ్‌ను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నారు. దానికి స్పందించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. Reaching out succour to the victims of the drought is the responsibility of the Government of the day. We should not be found fault with. దయచేసి, ప్రజల దగ్గరకు ప్రభుత్వం వెళ్లుతున్నప్పుడు, దానిని ప్రజా ప్రతినిధులను అగౌరవపరిచే విధంగా చిత్రీకరించడం మంచిది కాదు. ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. మన బాధ్యతలను మనం నిర్వర్తించాలి. దయచేసి తమరి ద్వారా హౌజ్‌కు అప్పీల్ చేస్తున్నాను.

ఉ.9.10

Let us rise to the occasion. Let us rise to the occasion and be useful to the people. By stalling the question hour and violating Rule 38, we are not going to strengthen Democracy. Let us go ahead

and assist the Government. Let us make the Government responsible and more vibrant to the peoples' needs.

SRI D.NAGENDER: How can they expect assistance from us? ఏ రకంగా అసిస్ట్ చేయగలము? రెవిన్యూ మంత్రిగారు ఏమి మాట్లాడుతున్నారు? అసెంబ్లీలో కూర్చోబెట్టి అసిస్ట్ చేయమంటే ఎలా? How can they expect our assistance?

( శ్రీ నోముల నర్సింహయ్య , శ్రీ సున్నం రాజయ్య బ్యానర్స్ పట్టుకొని పోడియం దగ్గర నిలబడే వున్నారు. )

నాలుగు గోడల మధ్య ఎసిలో కూర్చుంటే ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయి? ఇది రాజుల కాలం కాదు, ప్రజాస్వామ్యం . వారు రాజుల లాగా మాట్లాడుతున్నారు.

( డా. యస్. అరుణ నుండి యింటరప్షన్స్)

కూర్చోమ్మా తల్లీ. మంత్రి పదవి పోయాక మరీ రెచ్చిపోతున్నావు. ఏమిటమ్మా తల్లీ యిది? ఆరోగ్యమాతా కూర్చో. మేడమ్ స్పీకర్, ఏమిటమ్మా యిది? మమ్మల్ని అసెంబ్లీలో కూర్చోబెట్టి అసిస్ట్ చేయమంటే ఎలా అసిస్ట్ చేస్తామండీ. ఎలా అసిస్ట్ చేయగలమో అడగండి.

( డా. యస్. అరుణ నుండి యింటరప్షన్స్)

ఆరోగ్య మాతా కూర్చో. మమ్ములను అనారోగ్యానికి గురిచేయవద్దు. ఇప్పటికి దేవుడి దయవల్ల ఆరోగ్యంగా వున్నాము. మీరిద్దరు తప్ప మిగతా మా సిస్టర్స్ అందరూ మంచివారు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు ''జన్మభూమి''లో పార్టిసిపేట్ చేయాలన్నారు. చాలా సంతోషం . ఇప్పటికైనా జన్మభూమి విలువను వారు గుర్తించినందుకు ధన్యవాదాలు.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మొన్నటివరకు '' జన్మభూమి బోగస్. ఉపయోగం లేదు'' అన్న నాయకులు ఈరోజు తాము కూడా పార్టిసిపేట్ చేయాలనడం వల్ల జన్మభూమి యింపార్టెన్స్ వారు తెలుసుకున్నట్లవుతుంది. అందుకు వారికి ధన్యవాదాలు. కరువు మీద వున్న సీరియస్‌నెస్‌ను బేస్‌గా చేసుకొని కరువు జన్మభూమిని పెడుతున్నాము. ఈ డిస్కష్షన్స్ ఎప్పటికప్పుడు అవుతున్నాయి. సభ్యులు ఎక్స్‌ప్రెస్ చేసిన అభిప్రాయాలను ప్రభుత్వం కన్సిడరేషన్‌లోకి తీసుకుంటోంది. హౌస్‌ను యిగ్నోర్ చేసే ప్రశ్నే లేదు. అడ్మినిస్ట్రేషన్ యొక్క యాక్టివిటీ గ్రాస్ రూట్స్ వరకు వెళ్లాలనే విధానంతో we have started discussion at various stages and we are going to culminate our discussions on 4th itself. Meanwhile, for two days, they can participate in Karuvu Janma Bhoomi. అందరూ పాల్గొనాలనేది ప్రభుత్వ ఆలోచన. జన్మభూమి అనేది ఒక్కరోజు పెట్టుకునే కార్యక్రమం కాదు. ఈనెల 26 నుండి మార్చ్ 4 వరకు జరుగుతుంది. కరువు పరిస్థితులను అవగాహన చేసుకొని బాగా డీప్‌గా గ్రాస్ రూట్ లెవెల్ వరకు వెళ్లడానికి, అడ్మినిస్ట్రేటివ్ రిలీఫ్ అందించడానికి , ప్రతి గంట, ప్రతి రోజు రెవ్యూ చేయడానికి, ప్రతి ఆల్టర్‌నేటివ్ డే మినిస్టర్స్ యిక్కడి నుండి పార్టిసిపేట్ చేయడం, అంతా వుంది. మనం వన్ వీక్ జరిగే జన్మభూమికి మొత్తం హౌస్‌ను ఎడ్జర్న్ చేసి వెళ్లలేము.

మధ్యలో రెండు రోజులు హాలిడేస్ వున్నాయి. గౌరవసభ్యులందరూ ఆ రెండు రోజులు జరిగే కార్యక్రమాలలో పాల్గొని, ఆతదుపరి యిక్కడకు వస్తే డిస్కషన్స్ అవుతాయి. హౌస్ స్పందించేందుకు అవకాశం వుంటుంది. మధ్యలో రెండు రోజులు హాలిడేస్ వస్తున్నాయి. సభ్యులు అటెండ్ కావడానికి స్కోప్ వుంది. ఈరోజు హౌస్ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయవలసిన అవసరం లేదు. They can participate for two days in the Janma Bhoomi programme. కరువు జన్మభూమిలో పార్టిసిపేట్ చేయవచ్చు. అందుకు రెండు రోజులు సెలవులు వున్నాయి. మిగతా రోజుల్లో ఆఫీసర్స్, లోకల్ రిప్రజెంటేటివ్స్, సర్పంచ్‌లు, మండల్ ప్రెసిడెంట్స్, జిల్లా పరిషత్ ఛైర్మెన్ అందరూ పార్టిసిపేట్ చేయడానికి అవకాశం వుంటుంది. మొత్తం పబ్లిక్ రిప్రజెంటేటివ్స్‌ను, మొత్తం మిషనరీని టోటల్‌గా యిన్‌వాల్వ్ చేసి కావలసిన ఫండ్స్ యిచ్చి ప్రజలను ఆదుకోవాలనే వుద్దేశంతో ప్రభుత్వం ముందుకు పోతున్నదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ విధరగా రప్చర్స్ క్రియేట్ చేయవలసిన అవసరం లేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, గత శాసనసభ సమావేశాల్లో మీముందు జరిగిన విషయం గుర్తు చేస్తున్నాను. ఒక్కరోజు శాసనసభా సమావేశాలను పెంచండంటే, కాదు, కూడదు, కరువు తీవ్రంగా వుంది. శాసనసభ్యులందరూ తమ తమ నియోజకవర్గాలకు వెళ్లాలి. ప్రభుత్వం విపరీతంగా పనులు చేయవలసిన అవసరం వుంది. ఒక్కరోజు కూడా శాసనసభ అదనంగా సమావేశమవడానికి మేము ఒప్పుకో ము అని వారు ఆనాడు నిర్ద్వంద్వంగా చెప్పిన విషయం గుర్తు చేస్తున్నాను. ఈరోజు రెవిన్యూ మంత్రిగారు ఏమంటున్నారంటే "మేము ఆల్‌రెడీ జీవో యిష్యూ చేశాము. ప్రభుత్వం చాలా వైబ్రెంట్‌గా వుంది. కరువులో వున్న ప్రజలను ఆదుకునే కార్యక్రమం పెద్ద ఎత్తున చేస్తున్నాము. అందుకే జన్మభూమి కార్యక్రమం పెట్టాము" అంటున్నారు. మేము అదే అడుగుతున్నాము. జన్మభూమిలో మేము పాల్గొనడానికి అవకాశం యివ్వండని అడుగుతే " ండు రోజులు పాల్గొనండి. మిగతా ఐదు రోజులు అవసరం లేదు" అంటున్నారు. రామకృష్ణుడు గారు మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీవారు జన్మభూమిలో పార్టిసిపేట్ చేసే విధానం చాలా గొప్పగా వుంది. మేము చాలా సంతోషిస్తున్నాము. జన్మభూమి గొప్పదనం వారు యిప్పటికైనా తెలుసుకున్నందుకు సంతోషం" అన్నారు. అయ్యా, రామకృష్ణుడు గారూ, ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమంగా ఎంత పనికిమాలిన కార్యక్రమం అయినా మేము కూడా పాల్గొనక తప్పదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

జన్మభూమి ఎంత పనికిమాలిన కార్యక్రమమో, ఎంత బోగస్ కార్యక్రమమో మా అందరికీ తెలుసు. రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. ఇప్పటికి 18 విడతలు జన్మభూమి కార్యక్రమం జరిగిన తరువాత రాష్ట్ర ప్రజల యొక్కజీవన స్థితిగతులు ఏమేరకు మెరుగుపడ్డాయనేది రాష్ట్రప్రజలు చేసుకుంటున్న ఆత్మహత్యలను బట్టి తెలియడం లేదా? ఇంకా మీ కళ్లు మూతలుపడే వున్నాయా? ఆ ఒక్క విషయం చూస్తే చాలు, మరేమీ అవసరం లేదు. అధ్యక్షా, జన్మభూమి యొక్క గొప్పదనాన్ని గురించి మాకు చెప్పవలసిన పనిలేదు. మొదట్లో మూడు నెలలకు ఒకసారి పెట్టిన జన్మభూమి యిప్పుడు ఆరు నెలలకు ఒకసారి అయింది. ఆరు నెలలు పోయి సంవత్సరం అవుతుంది. మామూలుగా జన్మభూమి కార్యక్రమాలకు వృద్ధాప్యపు పెన్షన్స్ తీసుకునే వారు తప్ప ఎవరూ పోవడం లేదు. ఈ విషయాలు ఎవరికీ తెలియనివి కాదు. గవర్నమెంట్ కార్యక్రమం ఏదయినా జరిగినప్పుడు శాసనసభ్యులు పార్టిసిపేట్ చేయవలసిన అవసరం వుంది కాబట్టి పార్టిసిపేట్ చేస్తాము. ఇప్పుడు శాసనసభ్యులు పాల్గొనడానికి ఎందుకు అవకాశం యివ్వడంలేదని అడుగుతున్నాము. మేము జన్మభూమి కార్యక్రమం మానివేయండని అనడం లేదు. జనంలోకి అధికారులు పోతున్నప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పోవలసిన అవసరం ఎంతయినా వుంది. కాబట్టి ఈనెల 26 నుండి వచ్చేనెల 4 వరకు మొత్తం శాసనసభను వాయిదావేయండి. కావాలంటే మరొక వారం ఎక్కువ కూర్చుందాము. ఏమవుతుంది? ఆ కార్యక్రమం తీసుకోవలసిందిగా కోరుతున్నాము. ఇప్పుడు మరొక ప్రొవొకేషన్ ఏమంటే లాఠీ ఛార్జ్ . లాఠీ ఛార్జ్‌కి సంబంధించి మంత్రిగారిని స్టేట్‌మెంట్ యివ్వమనండి. ఎంత అన్యాయం? గంజి కేంద్రాలు కావాలని అడగడం తప్పా అధ్యక్షా. మార్కిస్ట్

కమ్యూనిస్ట్ పార్టీవారు  కరువు కార్యక్రమాలకు సంబంధించిన విషయాల్లో కలెక్టరేట్‌ను చుట్టుముట్టడం తప్పా?  అది ప్రజాస్వామ్యబద్ధంగా చేసిన కార్యక్రమం కాదా?  పర్మిషన్ లేదని, అదని, యిదని లాఠీలు ఝుళిపిస్తే , స్టేట్‌మెంట్ కూడా కావాలని అడగలేకపోతే యిక మేము హౌస్‌లో వుండడం ఎందుకు?  ఇప్పటికైనా డైరెక్షన్ యివ్వండి.  Please give a direction to the Government asking the Minister for Home to give a statement so that the matter can be closed.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:  అధ్యక్షా, తమరు అనుమతిస్తే నిన్న జరిగిన లాఠీ ఛార్జ్‌పై స్టేట్‌మెంట్ యివ్వడానికి నాకు అభ్యంతరం లేదు.  వారు చాలా యితర అంశాలను కూడా మాట్లాడుతున్నారు.  దానిపైన ఆలోచన చేయండని చెబుతున్నాను. వారు మిగతా విషయాల పైన తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నందున కూర్చున్నాను.  సభకు నిన్న జరిగిన సంఘటనను గురించి తెలియజేయడానికి, I have no objection.

శ్రీ వై. రామకృష్ణుడు:  అధ్యక్షా,

శ్రీ డి. నాగేందర్: అమ్మా, వాళ్లు ఎంతసేపలా నిలబడతారు? కూర్చోమని చెప్పండి.  నర్సింహయ్యగారూ, వెళ్లి కూర్చోండి.

MADAM SPEAKER: They do not want to go. They want to stand like that. It is not correct. Mr.Narasimhaiah this is not proper. I am telling you. Please resume your seats.

( శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ సున్నం రాజయ్య '' చిత్తశుద్ధి లేని ప్రభుత్వం'' అని నినాదాలు చేస్తూ వెళ్లి తమ సీట్లలో కూర్చున్నారు.)

ఉ. 9.20

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఇట్లాగే రాజశేఖరరెడ్డి గారు జన్మభూమి గురించి విమర్శలు  చేయడం వల్ల వారికి మళ్లీ అక్కడ కూర్చునే భాగ్యం కలిగింది.  ప్రజలు అంగీకరించిన జన్మభూమిలో ప్రజల అవసరాలు తీర్చి, పబ్లిక్ రిప్రజెంటేటివ్స్, పీపుల్ పార్టిసిపేషన్ చేసేది.  ఇది అందరి ప్రజల ఆమోదం పొందింది.  రాజశేఖరరెడ్డి గారు జన్మభూమి పనికిమాలింది అంటే ప్రజలు అంగీకరించే పరిస్థితిలో లేరు.  ఇటువంటి మాటలు మాట్లాడటం వల్లనే వారు అక్కడ కూర్చునే పరిస్థితి వచ్చింది.  మంచి స్కీమును చెత్త స్కీముగా చిత్రీకరించే సామర్థ్యం వారికుంది.  గవర్నమెంటుకి ఒక పోలసీ ఉంది.  దాని ద్వారా ప్రజల పార్టిసిపేషను, ఇన్‌వాల్‌మెంటు ఉండాలన్నది ప్రభుత్వ పాలసీ.  ఎకౌంటబిలిటీ ఉండాలన్న ఉద్దేశంతో చేపట్టాము.  ఈరోజు ఇటువంటి కరువు పరిస్థితులలో జన్మభూమి ద్వారా యాక్టివిటీస్ బాగా చేయాలనే ఒక ఆలోచనతో చేసింది. లోకల్ రిప్రజెంటేటివ్స్, గవర్నమెంటు రిప్రజెంటేటివ్స్‌ను దీనిలో ఇన్‌వాల్వు చేయాలనే ఉద్దేశ్యం.   దీనికి హౌసును అడ్జర్న్ చేసే స్కోపు లేదు.  సిస్టమేటిక్‌గా మార్చి 31 లోపున బడ్జెట్ మీద డిబేట్ పూర్తి చేయాల్సిన అవసరం ఉంది.  నిన్న బిఏసిలో కూడా డిస్కస్ చేశాము.  ఒక రోజు కూడా వాయిదా వేసుకునే అవకాశం లేదు.  అందుచేత వారం రోజులు అడ్జర్న్ చేసుకోడానికి స్కోపు లేదు.  31వ తేదీ లోపున బడ్జెట్ పాస్ చేసుకోవాల్సిన అవసరం ఉంది.  We cannot avoid  Constitutional obligation.  అటువంటి స్కోపు లేదు.  అందుచేత గౌరవ సభ్యులకు మనవి చేసేది జన్మభూమి పాల్గొనాలన్నది గవర్నమెంటు ఆలోచన.  ఎప్పుడు వీలయితే అప్పుడు అమలు చేయవచ్చు.  రెండురోజులు సెలవులు వస్తున్నాయి.  మధ్యాహ్నం హాలిడే వుంటోంది.  ఆ విధంగా పార్టిసిపేట్ చేయవచ్చు. అందరు పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ పాల్గొనాలన్నది గవర్నమెంటు ఆలోచన.

MADAM SPEAKER: It is 9.25 a.m.  షార్ప్‌గా 9.30కి క్వశ్చన్ అవర్ క్లోజ్ చేస్తాను.  No single supplementaries.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## డి.ఎస్.సి. – 2002లో వికలాంగులకు ప్రత్యేకింపు నియమం

ప్రశ్న నెం. 61(6396)

శ్రీమతి పి. వరలక్ష్మి(విశాఖపట్నం), శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం)– గౌరవనీయులైన పాఠశాల విద్య, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. శ్రీకాకుళం, కొన్ని ఇతర జిల్లాలలో డి.ఎస్.సి.–2002 వికలాంగులకు రిజర్వేషను నియమాన్ని పాటించడం లేదన్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎం. వెంకటేశ్వరరావు):-**

అ మరియు ఆ . రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో డిఎస్సి – 2002 లో వికలాంగులకు ప్రస్తుతం అమలులో ఉన్న నియమావళి ప్రకారం రిజర్వేషను నియమాన్ని పాటించడం జరిగింది.

శ్రీమతి పి. వరలక్ష్మి :- అధ్యక్షా, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో డిఎస్సి –2002లో వికలాంగులకు ప్రత్యేకింపు నియమాన్ని ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ కొన్ని ప్రభుత్వ డిపార్టుమెంట్సులో దీనిని అమలు చేయడం లేదు. మీద్వారా నేను మంత్రి గారిని కొన్ని వివరాలు కోరుతున్నాను. వికలాంగులకు డిఎస్సి సెలక్షన్సులో 3 శాతం రిజర్వేషను అమలు చేయాలన్న నిబంధన ఉందా? అలాగే వికలాంగులకు సంబంధించిన రోష్టరు పాయింట్సు□ పై సరైన అవగాహన లేకపోవడం వల్ల డిఎస్సి కమిటీ వికలాంగులకు ఆ ప్రత్యేకింపు నియమాన్ని అమలు సరిగా చేయలేకపోతున్నారన్నది వాస్తవమా? వికలాంగులకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషను అమలు చేయకపోతే రూ.200 నుంచి రూ.20,000 వరకూ ఫైను వేయాలని కమిషనర్ ఫర్ వెల్ఫేర్ ఆఫ్ ఫిజికల్లీ హేండీకేప్డ్ ఒక సందర్భంలో స్పష్టమైన స్టేట్మెంట్ ఇచ్చారు. ఇది డిఎస్సి కి వర్తిస్తుందా? దీనిని మంత్రి గారి ద్వారా అడుగుతున్నాను. అంతేకాకుండా వికలాంగులకు కేటాయించిన సెకండరీ గ్రేడ్ మయు అసిస్టెంట్ గ్రేడ్ టీచరు పోస్టులు ఎన్ని ఖాళీలున్నాయి? స్పెషల్ డ్రైవ్ పెట్టి ఎప్పటి లోగా వీటిని భర్తీ చేస్తారు? అలాగే వికలాంగులని చెప్పి తప్పుడు సర్టిఫికెట్సు ఇచ్చిన వారి మీద ఏమైనా చర్యలు చేపట్టే అవకాశం ఉందా?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, రాష్ట్రంలో మొత్తం నోటిఫై చేసిన 35,960 పోస్టులకు గాను, ఫిజికల్లీ హేండీక్యాప్డ్‌కి 1,215 పోస్టులు నోటిఫై చేయడం జరిగింది. అందులో ప్రత్యేకించి విజువల్లీ హాండీక్యాప్డ్‌కి 510 పోస్ట్‌లు, హియరింగ్ హేండీక్యాప్డ్‌కి 399 పోస్ట్‌లు, ఆర్థోపెడికల్లీ హేండీక్యాప్డ్‌కి 306 పోస్ట్‌లు నోటిఫై చేయడం జరిగింది. విజువల్లీ హేండీక్యాప్డ్ మీద కోర్ట్‌లో కేసు ఉండటం వల్ల ట్రిబ్యునల్లో వారు ఇచ్చిన ఆర్డరుకి అనుగుణంగా రిక్రూట్‌మెంట్ ఆగింది. అలాగే 169 పోస్ట్‌లు

హియరింగ్ లాస్ వారికి, 162 పోస్టులు ఫిజికల్లీ హేండీక్యాప్డ్‌లో రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. దీనిలో అన్‌ట్రెయిన్డ్ వారికి అవకాశం ఇచ్చాము. శ్రీకాకుళం జిల్లాలో వారు చెప్పారు, 731 పోస్టులకు గాను 54 రిజర్వేషను కింద తీసుకోవడం జరిగింది. అందులో ట్రెయిన్డ్ 17, అన్‌ట్రెయిన్డ్ 11 నింపడం జరిగింది. ఇంకా 26 ఖాళీలు అక్కడ వున్నాయి. గౌరవ సభ్యులు అడిగినట్లు ప్రస్తుతం 3 శాతం రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతోంది. ఇందులో చూపులేని వారికి 1 శాతం, వినికిడి లేని వారికి 1 శాతం, ఆర్థోపెడిక్ వారికి 1 శాతం ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతోంది. అలాగే గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎవరైనా అధికారులు కావాలని ఈ నిబంధనను వయొలేట్ చేస్తే రూ. 200 నుంచి రూ. 25 వేలు వరకు ఫైన్ వేసే అవకాశం వుంది. ఈ రోజున దీనిని స్ట్రిక్ట్‌గా అమలు చేస్తున్నాము. ప్రతి జిల్లాలోనూ రోస్టర్ పాయింట్స్ తీసుకుని చెక్ చేయడం జరుగుతోంది. ఎక్కడా వయొలేట్ చేసిన సమాచారం లేదు. ఎక్కడైనా స్పెసిఫిక్‌గా ఉన్నట్లు తెలియజేస్తే పరిశీలన చేయడం జరుగుతుంది. ప్రత్యేకించి స్కూల్ ఎడ్యుకేషన్‌కు ఫిర్యాదు వచ్చిన సందర్భంలో లోకల్‌గా వున్న జిల్లా లెవెల్‌లో మెడికల్ బోర్డుకు రెఫర్ చేయడం జరుగుతుంది. ఆ విధంగా సెలక్ట్ అయిన వారి సర్టిఫికెట్లను వెరిఫై చేయడం జరుగుతోంది. అక్కడ కూడా డిఫెక్ట్స్ వస్తే స్టేట్ లెవెల్‌లో మెడికల్ బోర్డ్‌కు పంపించడం జరుగుతుంది. వారు అక్కడ ఎగ్జామిన్ చేస్తారు. ఈ సంవత్సరం రెండు ఫిర్యాదులు స్పష్టంగా అందాయి. వరంగల్, నల్గొండల నుంచి ఫిర్యాదులు అందాయి. వరంగల్‌లో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తి కంటి చూపు తక్కువగా వుందని సర్టిఫికెట్ తీసుకుని అప్పాయింట్‌మెంట్ తీసుకున్నట్లు తెలిసింది. దానిని ఎగ్జామిన్ చేసి క్రిమినల్‌గాను, డిపార్ట్‌మెంటల్‌గాను యాక్షన్ తీసుకుంటున్నాము. నల్గొండ జిల్లాలో 52కి గాను 37 మందిని ఎంపిక చేశారు. వారిని లోకల్ మెడికల్ బోర్డ్‌లో ఎగ్జామిన్ చేయడం జరిగింది. వాటిలో 29 సక్రమంగా వున్నట్లు, మిగిలిన 8 అనుమానంగా వుంటే స్టేట్ మెడికల్ బోర్డ్‌కి రెఫర్ చేయడం జరిగింది.

శ్రీ కె. హరిబాబు :- అధ్యక్షా, మంత్రి గారు అన్ని జిల్లాలలో రూల్ ఆఫ్ రిజర్వేషను సక్రమంగా అమలు జరిగిందని చెప్పారు. నేను సూటిగా 3 విషయాలు అడుగుతున్నాను. డిఎస్‌సి – 2002 పరీక్షలలో వికలాంగులకు అన్యాయం జరిగిన విషయాన్ని తెలుసుకుని ముఖ్యమంత్రి గారు విచారణకు ఆదేశించిన మాట వాస్తవమా? నకిలీ వికలాంగులు శ్రీకాకుళం జిల్లాలో 11 మంది ఉద్యోగాలు సంపాదించుకుంటే వారు నకిలీ వికలాంగులుగా తేలిన మీదట ఆ 11 మందిని తీసి వేసిన మాట వాస్తవమా? ఈ తీసి వేసిన ఉద్యోగుల స్థానంలో ఎంతో మంది అర్హులైన అభ్యర్థులు వున్నప్పటికీ వారిని నింపని మాట వాస్తవమా?

శ్రీ జె. రత్నాకరరావు (బుగ్గారం):- అధ్యక్షా, మా కరీంనగర్ జిల్లాలో ఒక వికలాంగుడు స్పోర్ట్స్‌లో ఫస్టు వచ్చేక, జర్మనీలో ఆడేందుకు స్టేట్ నుంచి అనుమతి వచ్చింది. ఆ వికలాంగుడు జర్మనీ పోయి రావడానికి ముఖ్యమంత్రి గారు సహాయం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో విషయం హరిబాబు గారు స్పెసిఫిక్‌గా చెప్పారు. అటువంటి సమాచారం ప్రస్తుతం నా వద్ద లేదు. వారు చెప్పిన దానిని వివరంగా వెరిఫై చేసుకుని, దాని మీద ప్రైమాఫేసీ ఏదైనా ఉంటే తప్పకుండా యాక్షను తీసుకోవడం జరుగుతుంది. వెరిఫై చేసి యాక్షను తీసుకోవడం జరుగుతుంది.

ఉ.9.30

అలాగే కమిషనర్, డిజేబుల్డ్ వెల్ఫేర్ వారి ద్వారా ఏ ఫిర్యాదు వచ్చినా ఎంక్వయిరీ చేసి, చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇంతకు ముందు చెప్పినట్లు స్పెసిఫిక్‌గా రెండు కేసులు వచ్చాయి. మిగతా కేసుల్లో అనుమానం వచ్చినవి మెడికల్ బోర్డుకి రిఫర్

చేయడం జరిగింది. అలాగే ఇటువంటి కేసుల ఏమి వచ్చినా వాటి మీద యాక్షను తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Now it is 9.30. Remaining questions are deemed to have been answered.

## ఎస్.సి. విద్యార్థులకు కాలేజ్ ఫీజులను తిరిగి చెల్లించుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .70–ఎ(7613 – హెచ్)

శ్రీ దాడి వీరభద్రరావు(అనకాపల్లి) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. విశాఖపట్టణం జిల్లాలో ఎస్.సి. విద్యార్థులకు కళాశాల ఫీజు రీయింబర్సుమెంటు బకాయి ఉన్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, వాటిని రీయింబర్సు చేయడానికి తీసుకున్న చర్య ఏమిటి ?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్) :**

అ. అవునండీ.ఆ. ఈ విద్యా సంవత్సరం చివర నాటికి మిగిలిన మొత్తాన్ని చెల్లించడమవుతుంది.
ఆ. ఈ విద్యా సంవత్సరం చివర నాటికి మిగిలిన మొత్తాన్ని చెల్లించడమవుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, ఎస్సి, ఎస్టి, బిసిలకు కూడా స్కాలరుషిప్పులు రెన్యువల్సు గాని, ఫ్రెష్ వి గాని మజూరు చేయలేదు. రాష్ట్రంలో ఎంతమంది ఎస్సి లకు స్కాలర్షిప్పులు మంజూరు చేయడం జరిగింది? అదే విధంగా ఫ్రెషర్సుకి ఎన్ని మంజూరు చేయడం జరిగింది? ఎంతమందికి రెన్యువల్సు ఇవ్వాలి? విశాఖపట్నం జిల్లాలో ఎంతమందికి ఇవ్వాలి? ఎప్పుడు రీయింబర్సు చేస్తారు?

( సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య నుంచి అంతరాయం)

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :– మేడమ్ స్పీకర్. విశాఖపట్నం జిల్లాకు సంబంధించి రెన్యువల్సు గాని, ఫ్రెష్వి గాని కలిపి రూ.6 కోట్ల, 15 లక్షల, 59 వేలు చెల్లించవలసి వుంది. అందులో ఇప్పటివరకూ రూ.2 కోట్ల, 91 లక్షల, 27 వేలు స్కాలరుషిప్పులు కింద చెల్లించడం జరిగింది. మిగతా ఎమౌంటు కూడా ఈ ఎకడమిక్ ఇయర్ అంతానికి చెల్లించడం జరుగుతుంది. పోతే, స్టేట్వైడ్ ఫిగర్సు వారడిగేరు. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 40 వేల 555 మందికి రీవేలిడేషన్ గాని, రెన్యువల్స్ గాని, ఫ్రెష్వి గాని ఇవ్వవలసివుంది. అందులో 1 లక్షా 24 వేల 773 మందికి చెల్లించడం జరిగింది. మిగతా ఎమౌంటు ఈ ఎకడమిక్ ఇయర్ అంతానికి రిలీజు చేయడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్ :- మిగిలిన క్వశ్చన్సును ఇంకోరోజు పోస్టు చేస్తాను.

## ముంబాయ్, బెంగుళూరుల నుండి హైదరాబాదుకు సరకుల అక్రమ రవాణా

ప్రశ్న నెం.70-బి(7610-P)

SARVASRI M.V.MYSURA REDDY, J.C.DIWAKAR REDDY(Thadipathri), SAMBANI CHANDRASEKHAR(Palair),T.JEEVANREDDY(Jagityala),KANNA KSHMINARAYANA(pedakurapadu), B.SARAIAH(Varangal) AND P.RAMACHANDRA REDDY(Pileru) - Will the Minister for Commercial Taxes be pleased to state:

a) Whether the Government is aware that goods worth crores of rupees are being illegally transpsorted to Hyderabad from Mumbai and Bangalore by businessmen without paying sales tax by using bogus "C" and "F" forms, and
b) If so, the action taken by the Government to curb such illelgal transportation?

**MINISTER FOR COMMERCIAL TAXES (SRI K.VIJAYA RAMA RAO):**

a) Yes Madam, some instances of use of bogus forms are noticed.
b) Effective measures are being taken to curb this menace.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- స్పీకర్ మేడమ్, ఈ విషయాన్ని మంత్రి గారు చాలా భిన్న విషయంగా తీసుకున్నారు. ఎందుకంటే 'స్పొరాడిక్ ఇన్సిడెంట్స్' అన్నారు. కోట్లాది రూపాయల కుంభకోం జరుగుతోంది. రాష్ట్ర ఖజానాకు గండి పడుతోంది. ప్రజల మీద మోత తప్పడం లేదు. నకిలీ 'సి' ఫారాలు, 'ఎఫ్' ఫారాలు విషయం ఏమిటంటే, ఎక్కడైనా ఇతర రాష్ట్రాలలో ఉత్పత్తులు ఈ రాష్ట్రానికి వచ్చినపుడు సెంట్రల్ టాక్సు 4 శాతం చెల్లించవలసినపుడు మాత్రం ఈ నకిలీ 'సి' ఫారాలు తీసుకుని అక్కడ ఇతర రాష్ట్రాల వారికి పంపిస్తారు. ఇక్కడ మాత్రం వ్యాపారం చేసుకున్నపుడు, రాష్ట్రానికి రావలసింది గండి పడుతోంది. దీనికి సంబంధించి మేము అడిగిన ప్రశ్న కు మంౖ గారు సరైన సమాధానం చెప్పలేదు. ఎందుకంటే తేదీ 25-1-03న బేగం బజారులో సుఖ్‌రాం సంగ్లానిని అరెస్టు చేశారు. అతని వద్ద బోగస్ 'సి' ఫారాలు, 'ఎఫ్' ఫారాలు, తమిళనాడు, కర్ణాటక, మహరాష్ట్ర లకు చెందినవి దొరికాయి. రెడ్ హేండెడ్‌గా దొరికాడు. ఆయన వద్ద ఒక నోట్‌బుక్ కూడా దొరికింది. ఆ నోట్ బుక్ గురించి చెప్పమంటే చెబుతాను. అది ఎక్కడ ప్రింట్ అయిందో చెబుతాను. ఆయన కన్‌ఫెషన్ కూడా చేశారు. జీరో బిజినెస్ చేశామని, ఆనంద్‌దేవ్, బీరూలాల్‌జైన్, చరణ్‌లాల్ ఆశ్వాల్‌ల గురించి కన్‌ఫెస్ చేశారు. బీరూలాల్ జైన్ ఇంటి మీద రైడ్ చేసినపుడు జీరో బిజినెస్ చేశామని చెప్పేక, ఎవరెవరో 80 మంది పేర్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు వారికి దొరికాయి. రూ.30 లక్షలు చిన్న ఎమౌంటు కాదు. అప్పటికప్పుడు వారు ఈ మొత్తాన్ని పే చేశారు విజిలెన్సు వారికి. వాళ్లు కేస్ బుక్ చేశారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఎస్‌హెచ్‌ఒ వద్ద కేసు బుక్ చేయాలంటే .. మరి మంత్రి గారు గతంలో హోం మినిష్టరుగా పనిచేశారు కాబట్టి వారికి చెప్పాల్సిన అవసరం లేదు. వారికి అర్థం అవుతుంది. ఈ కంప్లయింటు 420, 468, 467, 471 కింద రిజిష్టరు చేశారు. కాని ఇంతవరకూ పోలీసు శాఖ ఏ విధమైన చర్య తీసుకోలేదు. ఇతర రాష్ట్రాలకు పోయి ఇన్‌వెస్టిగేషన్ చేయాల్సిఉండగా, కేవలం కేసు రిజిష్టరు చేసి ఊరుకున్నారు, ఇది చాలా చిన్న విషయమని. అప్పుడే విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటు వారికి ఒక డైరీ కూడా వారి వద్ద దొరికింది. దానిలో కొందరు సిటిఓల పేర్లు, ఎసిటీవోల పేర్లు, ప్రత్యేకంగా రంగారెడ్డి జిల్లాలో సిటీకి సంబంధించిన వాళ్ల పేర్లు అందులో ఉన్నాయి. వారి పేర్లు, టెలిఫోన్ నంబర్లతో సహా సుఖ్‌రాం సంగ్లానిని అరెస్టు చేసినపుడు దొరికాయి. మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. సేల్సు టాక్సు డిపార్టుమెంటులో డిపార్టుమెంట్ ఆఫ్ ఎన్‌ఫోర్సుమెంటు అని ఒక విభాగం ఉంది. ఈ కేసు ఆధారంగా చేసుకుని, సిస్టమేటిక్‌గా మిగతా నకిలీ 'సి', 'ఎఫ్' ఫారాల మీద ఇన్వెస్టిగేషను చేయించారా? చేయించివుంటే దాని వివరాలేమిటి? భకు వివరిస్తారా? ఎవరికి అమ్మారో వారి పేర్లతో సహా వారి వద్ద ఉన్నాయి. మరి ఏం చర్యలు తీసుకున్నారు? డైరీలో లభ్యమైన ఎసిటిఓ, సిటిఓ, డిసిటిఓ, ఇతర పోలీసు ఉన్నతాధికారులు ఈ కుంభకోణంలో ఇన్‌వాల్వు అయ్యారా? ఎవరెవరికి సంబంధం ఉంది? ప్రైవేటుగా ఎంక్వయిరీ చేయించారా? చేయించివుంటే, తప్పు చేసిన వాళ్ల పేర్లు సభ ముందు ఉంచుతారా?

పదవులలో ఉన్న ఉన్నతాధికారుల వల్ల రాష్ట్ర ఖజానాకు గండి పడుతూవుంటే, ఈ కుంభకోణాలలో వ్యక్తులకు సంబంధం వుంటే ఇది చాలా సీరియస్ మేటర్. వారి పేర్లు సభ ముందు ఉంచుతారా? ఎసిటిఓ, డిసిటిఓలు ఇతర ఉన్నతాధికారులు దీనిలో ఉన్నారు. రాజేంద్రనగర్ పోలీసు స్టేషనులో కంప్లయింటు రిజిస్టరు చేశారు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు వారు. కేసు ఏ దశలో ఉంది? ఎందుకంటే రూ.30 లక్షలు ఒకేసారి కట్టేరంటే ఎన్ని రూపాయల కుంభకోణమో ఆలోచించాలి. దీని వల్ల రాష్ట్ర ఖజానాకు రావలసింది రావడం లేదు. సేల్సు టాక్సు అధికంగా ఉండటం వల్ల ఎగవేతలు ఎక్కువయ్యాయి.

ఉ 9 . 40

ఈ రకమైన నకిలీ భాగవతం రాష్ట్రం మొత్తం మీద జరుగుతున్నది. దీనివలన రాష్ట్ర ఆదాయానికి గండిపడడమే కాకుండా ప్రజలమీద అనవసరంగా పన్నులమోత పడుతుంది కాబట్టి ఈ నాలుగు ప్రశ్నలకు మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ కె విజయ రామారావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు మైసూరా రెడ్డిగారు చెప్పిన విషయం గురించి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారి రైడ్స్‌లో ఫేక్ సి ఫామ్స్, ఎఫ్ ఫామ్స్ అమ్మే సుఖరాం సంగ్లా గురించి చెప్పిన విషయం నిజం . ఆయన దగ్గర ఉండే ముగ్గురు బ్రోకర్స్, వారి పేర్లు కూడా వచ్చాయి . అదేవిధంగా నోట్‌బుక్ కూడా పేరులాల్ అనే వ్యక్తి దగ్గర దొరికింది . ఈ సీజ్ చేసిన డాక్యుమెంట్ల ద్వారా చాలా సమాచారం మనకు లభ్యం అయింది . అయితే, ఈ విషయంలో అందులో వున్న సమాచారం అంతటినీ, సమగ్రంగా విచారించి తగిన చర్య తీసుకోడానికి కమర్షియల్ ట్యాక్సెస్ తరఫున కూడా అధికారులను ఇతర రాష్ట్రాలకు , నేపాల్‌కు కూడా డెప్యూట్ చేయడం జరిగింది . ఇందులో కొన్ని వివరాలు వచ్చాయి . తరువాత ఈ మిస్‌యూజ్ ఆఫ్ సి ఫామ్స్, ఎఫ్ ఫామ్స్ వలన మాకు రావలసినదానికంటే ట్యాక్స్ తగ్గే అవకాశం ఉంది . వీటి గురించి పటిష్టమైన చర్యలు తీసుకునేందుకు ఈ మధ్య మన దృష్టికి వచ్చిన ఈ కేసును అన్ని కోణాలలోనూ విచారించి , అందరిమీద చర్య తీసుకోవడమే కాకుండా ప్లగ్ చేయడానికి ఇంటర్‌స్టేట్ చెక్‌పోస్టులలో కొన్నిచర్యలు తీసుకున్నాము . దీనివలన కొన్ని జిల్లాల్లో రెవిన్యూ పెరిగింది . ఫేక్ సి ఫామ్స్, ఎఫ్ ఫామ్స్‌కు సంబంధించి సమగ్రమైన దర్యాప్తు కొనసాగుతున్నది . కొన్ని వెరిఫికేషన్స్‌కు ఇంకా క్లూస్ రాలేదు . కొనిచోట్ల స్పెసిఫిక్‌గా క్లూస్ వచ్చాయి . దీనిని పూర్తి వివరాలతో సభముందు ఉంచడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు . మనకు ఇంకా వివరాలు వస్తాయి కాబట్టి వచ్చిన తరువాత వీటన్నింటినీ సభముందు ఉంచడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు . We will take effective action.

డా ఎం వి మైసూరా రెడ్డి ః అధ్యక్షా, ఇంటర్‌స్టేట్ చెక్‌పోస్టులు వున్నాయి . ఇందులో అసలు, నకిలీలు ఎందుకు చెక్ చేయడంలేదు . ఇది చాలా రోజులుగా జరుగుతున్న భాగవతం . ఆ భాగవతం ఇప్పుడు బయటకు వచ్చింది కాబట్టి మంత్రిగారు చర్యలు తీసుకుంటామని అంటున్నారు . సంతోషం . అన్నిచోట్ల జరుగుతున్నాయి . ఇవి సెక్యూరిటీ ప్రెస్‌లో ప్రింట్ అవుతాయి . దీనికి ఒక ప్రత్యేకమైన కోడ్ ఉంటుంది . వీటిని ఇంటర్ స్టేట్ చెక్‌పోస్టులు ఎందుకు చెక్ చేయలేకపోతున్నాయి ? అరికట్టలేకపోతున్నాయి? డైరీలో ఎసిటివో, డిసిటివో, పోలీసు ఉన్నతాధికారుల పేర్లు దొరికాయి . వీరిపై విచారణ జరిపారా ? ఈ రెండు విషయాల గురించి చెప్పమని అడుగుతున్నాను .

శ్రీ కె విజయ రామారావు ః గౌరవసభ్యులు తెలియజేసిన ప్రతిపేరుపైన విచారణ జరుపుతున్నాము . దానిపై విచారణ పూర్తి కాగానే తెలియజేస్తాను . It is true that some names are found there and we are enquiring into it. ఇంటర్‌స్టేట్ చెక్‌పోస్టులలో చాలాచోట్ల ఉదాహరణకు ఒక అధికారుల బృందం ఇతర రాష్ట్రాలకు పంపినపుడు, చిల్లీస్, టింబర్, పసుపు లకు సంబంధించి రు 52 లక్షల సరుకు ట్రాన్స్‌పోర్ట్ చేస్తుంటే ఆ ఒక్కకేసులో రు 7 లక్షల 16 వేలు మాకు దొరికింది . కన్‌సైన్‌మెంట్‌కు మన రాష్ట్రంలో అమ్మకుండా ఇతర రాష్ట్రాలలో అమ్ముతాము అని చెప్పి మన రాష్ట్రంలోనే దింపి మాల్‌ప్రాక్టీసు

చేసిన కేసులు 11 పట్టుకోవడం జరిగింది . రు 269 కోట్ల విలువ గల టర్నోవర్‌లో రు 21 కోట్లు రియలైజ్ చేయడం జరిగింది . ప్రస్తుతం ఇంటర్‌స్టేట్ చెక్ పోస్టులలో కంప్యూటర్స్ ఇన్‌స్టాల్ చేస్తున్నాము . దీనివలన ఆన్‌లైన్ సమాచారం సెంట్రల్ కంప్యూటర్ ఆఫీసుకు ట్రాన్స్‌ఫర్ చేయడం, వచ్చిన సమాచారంపై నిజానిజాలు విచారణ చేసి దీనిపై సమర్థవంతమైన చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము . ఇంకా మునుముందు భవిష్యత్తులో వీడియోగ్రాఫ్ తీసి అందులో ఉన్న సరుకు తప్పిపోకుండా ఆన్ లైన్ ఇక్కడకు వచ్చే ఏర్పాటు చేస్తున్నాము . మొట్టమొదట తడ తరువాత ఇచ్ఛాపురం లో ఈ విధంగా చేయాలని అనుకున్నాము . త్వరలో అమలుచేయడం ద్వారా అక్కడ జరిగే దొంగ రవాణా అరికట్టడానికి అవకాశం ఉంటుంది . అన్నింటికంటే ముఖ్యంగా అక్కడ వున్న అధికారుల స్థాయి పెంచడం, సర్‌ప్రైజ్ చెకింగ్స్ చేయడం I do admit- ఇప్పుడు లీకేజి జరుగుతున్న మాట వాస్తవం . దీనిని తెలుసుకుని సమర్థవంతంగా అరికట్టడానికి ఇంటర్‌స్టేట్ చెక్‌పోస్టు అధికారుల స్థాయి పెంచి, సర్‌ప్రైజ్ చెక్స్ చేయడం, వీడియోగ్రాఫ్ పెట్టాలని నిర్ణయించాము . ఈ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా కఠినమైన చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియజేస్తూ, ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలు సభముందు ఉంచడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేస్తున్నాను .

డా ఎం వి మైసూరా రెడ్డి : మంత్రిగారు ఇవన్నీ జరగకుండా ఉండడానికి చెక్స్, మెజర్స్ తీసుకుంటామని అన్నారు . సమస్య ఇక్కడ కంచే చేను మేసినట్లు, వాళ్ల ఇంటి దొంగలు ఈశ్వరుడు కూడా పట్టలేడు. ఎసిటివో, డిసిటివో, పోలీసు అధికార్ల పేర్లు బయటపెట్టండి ప్రజలకు తెలిస్తే సమగ్రమైన సమాచారం ఇస్తారు . వాళ్ల సంబంధాలు ఏమిటి ? ఒక స్మగ్లర్ డైరీలో వారి పేర్లు, టెలిఫోన్ నంబర్లు ఉండాల్సిన అవసరం ఏమిటి ? ఈ ఇంటిదొంగలు వారితో మిలాఖత్ అయినందున ఇన్ని చేసినా ప్రయోజనం ఏమిటి ? వారిపేర్లు సభ ముందు ఉంచుతారా ? రాజేంద్రనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో వున్న కేసు ఏ పరిస్థితిలో ఉంది ? అధికారుల పేర్లు సభముందు ఉంచుతారా ?

శ్రీ కె విజయ రామారావు : అధికారుల పేర్లు సభముందు సమర్పించడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు . ఈ రోజు కావాలంటే మీ ముందు ఉంచుతాను . ఇంటర్నల్ లీకేజి చెక్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము . ఇంతవరకు ఎంతమందిని సస్పెండ్ చేసింది, ఎంతమందిపైన చర్య తీసుకున్నది గత రెండు మూడు సంవత్సరాల సమాచారం కావాలంటే సభకు సమర్పించడానికి సిద్ధంగా వున్నాను .

## జీరో అవర్

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్): మేడమ్ స్పీకర్, ఇది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించిన విషయం . నెల్లూరు జిల్లా లో గతంలో ఎన్నడూ లేనివిధంగా రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి . నెల్లూరు జిల్లా కల్లువాయి మండలం, కె . సి గోపవరం గ్రామంలో గంగవరపు కృష్ణారెడ్డి అనే రైతు 4 ఎకరాల నిమ్మతోట ఎండిపోయింది . 4 ఎకరాల వరిపొలం ఎండిపోయింది . తనకున్న ఇద్దరు మొగబిడ్డల చదువు గత సంవత్సరం మానిపించాడు . ఒక ఆడబిడ్డ చదువుకుంటుంటే ఫీజు కట్టలేని దుస్థితిలో చదువు మానిపించి ఇంటికి తెచ్చి , పవర్ సప్లయి సరిగా లేక, అక్కడ వున్న సోమశిల దక్షిణ కాలువ నుండి రావలసిన నీరు రాక దయనీయమైన పరిస్థితిలో తన కండ్లముందే తాను పెట్టుకున్న నిమ్మతోట, వరిపైరు ఎండిపోయిన పరిస్థితి చూచి, నిమ్మతోటకు వాడిన పురుగుల మందు తీసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది . అనంతపూర్ జిల్లాలో దాదాపు గత రెండు మాసాల నుండి 21 మంది రైతులు ఆత్మహత్య లు చేసుకున్న విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను . 21 మంది రైతులు రెండు మాసాలలో చనిపోయారు . 18వ తేదీ ఈ సంఘటన జరిగితే, జిల్లా అధికారులు ఒక్కరు కూడా ఆ గ్రామానికి రాలేదు . ఆ కుటుంబాన్ని ఆదుకోలేదు .

**ఉ.9.50**

అందువల్ల నేను తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను, నెల్లూరు జిల్లాలో గతంలో ఎప్పుడూ ఇటువంటి సంఘటన జరగలేదు. మొట్టమొదటిసారిగా జరిగింది. జిల్లా యంత్రాంగం ఆ గ్రామానికి వెళ్లి ఆ రైతాంగాన్ని ఓదార్చి, వారికి ఆత్మస్థయిర్యాన్ని, మనో నిబ్బరాన్ని కలిగించవలసిన అవసరం వుంది. ఇప్పటికైనా మంత్రిగారు ఆదేశాలు ఇచ్చి, జిల్లా యంత్రాంగాన్ని అక్కడకు పంపించి రైతాంగానికి ఆత్మస్థయిర్యాన్ని, మనో నిబ్బరాన్ని కలిగించే ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం ఇప్పించాలని కూడా కోరుతున్నాను. అదే విధంగా ఆడబిడ్డకు స్కూలు ఫీజు కట్టలేక ఆమెను చదువు మానిపించాడు కాబట్టి, ఆమెకు ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో సీటు ఇప్పించి విద్యను కంటిన్యూ చేయడానికి ఆలోచన చేయాలని, రైతాంగానికి ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

SRI T. DEVENDER GOUD : Madam Speaker, I have made note of the things mentioned by the Hon'ble Member.

శ్రీ కె.సత్యనారాయణ (సంగారెడ్డి): అధ్యక్షా, సంగారెడ్డి పట్టణం నా నియోజక వర్గ హెడ్‌క్వార్టర్. గతంలో ముఖ్యమంత్రిగారు మంచినీటి కోసం మా నియోజక వర్గానికి నిధులను మంజూరు చేసినా, ఆ పట్టణంలో మంచినీటి పనులు ఎక్కడా జరగడం లేదు. మొన్న నేను గెలిచిన తరువాత ఎస్టిమేట్లను రు.9 కోట్లకు రివైజ్ చేయించి ఆ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయితే ఆ ఫైలు గత 2 సంవత్సరాల నుంచీ సెక్రటేరియట్‌లోనే పెండింగ్‌లో వుంది. ప్రజలకు నీరు లేదు. మంజీరా నది మా గ్రామాలలోనే వున్నప్పటికీ, మాకు మంచినీరు దొరికే పరిస్థితి లేదు.

అక్కడ ప్రజలందరూ ఆవేదన చెందుతున్నారు. కాబట్టి మునిసిపల్ మినిస్టర్ గారు దానిమీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, సంగారెడ్డి పట్టణానికీ, నియోజక వర్గానికి మంచినీరు ఇప్పించే ప్రయత్నం వెంటనే చే యాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, దాని మీద వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, the subject I am going to mention is pertaining to Hon'ble Minister for Home. This is with regard to one Mr. A. Khayyum, Jailer, who was assassinated by naxalites on 27-6-1996. At that time, the Government had promised his family a house site patta, rent free quarters and free education for their children in Government Junior College. The Government have also promised his wife a Government job. It is unfortunate, so far, the Government had not fulfilled any of its promises. Madam, moreover, according to G.O. Ms. No.30, dt. 1-2-96, an in-service Government employee, if killed by either extremists or naxalites, his family is eligible to get a house patta and such eligibility will only be decided by the District Collector. The case is still pending. Late Mr. Khayyum got two daughters and two sons and they need to be supported by the Government. Therefore, through you, I would request the Hon'ble Minister to kindly look into the matter, because this is the first time wherein a jailer has been assassinated by naxalites.

SRI T. DEVENDER GOUD : Madam Speaker, I would definitely look into the matter. I would request the Hon'ble Member to kindly pass on that information to me.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ఇది హోం మినిస్టర్ గారికి సంబంధించిన అంశం. 2-3-2000 నాడు చర్లపల్లి జైలు ఇనాగ్యురేషన్ నాడు ముఖ్యమంత్రి గారూ, హోం మినిస్టర్ గారూ వెళ్లి 7 సంవత్సరాల శిక్ష పూర్తి చేసుకున్న వారికి 3 సంవత్సరాల రెమిషన్ ఇచ్చి విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు. ముఖ్యమంత్రి గారైతే మీరు ఇంత కఠిన కారాగార శిక్ష అనుభవించారు, తప్పకుండా విడుదల చేస్తామని అన్నారు. అది ఈరోజు వరకూ అమలు చేయకపోగా, నిబంధనలకు కొన్ని సవరణలు చేయడంవల్ల సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను కూడా విడుదల చేయలేదు.

మీరు ముందుగా ప్రకటించినట్లుగా ఆగష్టు 15 వ తేదీన తాము విడుదల కాకపోవడం వల్ల మూర్తి అనే ఖైదీ (నెం.1068) యాసిడ్ త్రాగి జైల్‌లోనే ఆత్మహత్య చేసుకున్నాడు. అదే విధంగా కోటయ్య అనే ఖైదీ (నెం.సి.టి.214) బయట ఆత్మహత్య చేసుకున్నాడు. మీరు వారిని 2002 లో రిలీజ్ చేస్తామని చెప్పినా, ఇప్పుడు మనం 2003లోకి వచ్చినా వారిని రిలీజ్ చేయడం లేదు.

మీరు వారికి యోగా నేర్పుతున్నారు. అసలు జైలు శిక్ష విధించడమనేది వారిలో కొంత మానసిక పరివర్తన కల్పించడం కోసం. మరి మనం చెప్పిన విధంగా సత్‌ప్రవర్తన కలిగిన వారిని రిలీజ్ చేయకపోతే అది మానవీయత ఎట్లా అవుతుంది ? ఈ విషయంలో అపోజిషన్ పార్టీల నాయకులకు కోకొల్లలుగా ఉత్తరాలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి గారికీ, హోం మినిస్టర్ గారికీ ఇంటినిండా అవే వుండవచ్చు. మాకు వ్రాసిన వారు మీకు ఎందుకు వ్రాయరు ? అందువల్ల ఆ విషయాన్ని గురించి ఆలోచించి సత్‌ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, నర్సింహయ్య గారు జీరో అవర్‌లో ఇంపార్టెంట్ సబ్జక్ట్ రెయిజ్ చేసారు. 2, 3 రోజులలోనే అపోజిషన్ లీడర్స్‌తో మాట్లాడతాము. అయితే దీనికి కొన్ని గైడ్‌లైన్స్ వున్నాయి, వాటి ప్రకారం ఒక డెసిషన్ తీసుకుంటాము. అఫీషియల్ సైడ్ ఒక వెర్షన్ వుంది, ఒకసారి దానిని కూడా పరిశీలించి, Then we will definitely take action on that.

శ్రీమతి పి.సాయి కల్పనాదేవి(గిద్దలూరు) ః అధ్యక్షా, నేను అడిగేది ఆర్ అండ్ బి శాఖా మంత్రిగారికి సంబంధించింది. రాచర్ల, ఆకివీడు గ్రామాల నుంచి బాపనేనిపల్లి, అర్ధవీడు మండలాలను కలుపుతూ ఖమ్మం నియోజక వర్గానికి ఒక రోడ్డును వేసేందుకు 1962లో ఒక ఫౌండేషన్ వేసినా కూడా తరువాత ఫారెస్ట్ క్లియరెన్స్ లేకపోవడంవల్ల రోడ్ వేయడం లేదని చెప్పారు. ఈ మధ్య కాలంలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారిని అడిగితే మా దగ్గర ప్రపోజల్స్ లేవని చెబుతున్నారు. ఈ రోడ్డు, రెండు మండలాలకూ, రెండు నియోజకవర్గాలకూ మధ్య దూరాన్ని బాగా తగ్గిస్తుంది.

కాబట్టి మంత్రిగారు ఈ విషయంలో చొరవ తీసుకుని, ఫారెస్ట్ క్లియరెన్స్ తెప్పించగలిగితే చాలా బాగుంటుందని మనవి చేస్తున్నాను. అక్కడ గ్రామస్థులు ల్యాండ్ ఇవ్వడానికి రెడీగా వున్నారు. కాబట్టి మంత్రిగారు ఆ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి.గోపాలకృష్ణా రెడ్డి ః అధ్యక్షా, నేను నోట్ చేసుకున్నాను, తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఆర్.సాయినాధ గౌడ్(గూటి) ః అధ్యక్షా, గుంతకల్ రైల్వే డివిజన్‌లో కొంత భాగాన్ని హుబ్లీ డివిజన్‌లో కలుపుతున్నారు. దానివల్ల రాయలసీమ ప్రజలు నష్టపోవడానికి అవకాశాలు వున్నాయి. దగ్గర దగ్గర రు.600 కోట్లు ఆ విధంగా కలుపుతున్న భాగం లోంచి ఆదాయం వస్తోంది. మాంగనీసు అక్కడ నుంచి తీసుకొచ్చి రాయలసీమలోని కడప, రేణిగుంట ద్వారా మద్రాసు చేర్చడం

జరుగుతోంది. తద్వారా మనకు రు.600 కోట్ల ఆదాయం వస్తుండగా, ఇప్పుడు ఆ ఆదాయమంతా హుబ్లీ డివిజన్‌లోకి వెళ్లే అవకాశం వుంది. గుంతకల్ డివిజన్‌కు 70 కి.మీ. దూరంలో బళ్లారి సెక్షన్ వుంది. అదే సెక్షన్ హుబ్లీకి 200 కి.మీ. దూరంలో వుంది.

దీనిని ఆపరేట్ చేయడానికి కాని, అడ్మినిస్టర్ చేయడానికి గాని, గుంతకల్ డివిజన్‌లోనే వుంటే బాగుంటుంది. ఈ భాగాన్ని తీసుకువెళ్లి అవతల కలపడం సరియైంది కాదు. దీనిపై శ్రద్ధ వహించి మంత్రిగారు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చి, ఈ నోటిఫికేషన్‌ను క్యాన్సిల్ చేయించే ప్రయత్నం చేయాలని, లేకపోతే, గుత్తి, గుంతకల్‌లో వున్న 2 డీజిల్ షెడ్స్‌లో వున్న 1300 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయే అవకాశం వుందని, అదే విధంగా రాబోయే కాలంలో వారికి ఉద్యోగాలు లేకుండా పోయే అవకాశాలు కూడా వున్నాయని, కాబట్టి దానిపై తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ.10.00

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సాయినాథ్‌గౌడ్ గారు చెప్పిన అంశాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తాము.

MADAM SPEAKER: Now petitions.

## అర్జీల సమర్పణ

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) :- అధ్యక్షా, హైదరాబాద్ జిల్లాలో డి.ఎస్.సి. 2001-02కి సంబంధించిన ట్రెయినింగ్‌కి సంబంధించిన పిటీషన్.

(పిటీషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, పాలమూరు డిస్ట్రిక్‌లో కృష్ణ అనే వ్యక్తి వాటర్‌షెడ్ గురించి అప్లయి చేసుకొన్నాడు. వాటర్‌షెడ్ స్కీమ్‌ని అక్కడ మంజూరు చేస్తే ఎంప్లాయిమెంట్ జనరేట్ చేయడానికి బాగుంటుంది.

(పిటీషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

SRI P.LAKSHMAIAH : Madam Speaker, this petition is with regard discrimination being shown under Rule of Reservation.

(పిటీషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎన్. దివాకర రావు(లక్సెట్టిపేట్) :- అధ్యక్షా, హార్టీ కల్చర్ పరిశోధనా స్థానం అదిలాబాద్ జిల్లాలో ఉంది. బెల్లంపల్లి, జయపూర్ ప్రాంతాల్లో పెద్దఎత్తున పండ్ల తోటలు ఉన్నాయి.
(పిటీషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి (ప్రొద్దుటూరు):- అధ్యక్షా, నిజామాబాద్ బిలాల్ చెరువు ని 'సర్వే' చేయించాలని పిటీషన్ పంపించారు. దాన్ని పంపిస్తున్నాను.

(పిటీషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీమతి కె..సురేఖ (శ్యాంపేట్) :- తిమ్మాపూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని పిటీషన్..

(పిటీషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

MADAM SPEAKER : Now, I would request the Minister for Municipal Administration to move the Bill.

## ప్రభుత్వ బిల్లు

## 2003, ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలు, పట్టణాభివృద్ధి సంస్థలలో అనధీకృత నిర్మాణాల క్రమబద్ధీకరణ బిల్లు

SRI B.V. MOHAN REDDY : Madam Speaker, with your permission, I beg to move :

" That leave be granted to Introduce The Andhra Pradesh Regularization of the unauthorised Construction in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Bill, 2003."

MADAM SPEAKER : Motion moved. The question is "

" That leave be granted to Introduce The Andhra Pradesh Regularization of the unauthorised construction in Municipal Corporations, Municipalities and Urban Development Authorities Bill, 2003."

The Motion was adopted and the Bill was Introduced.

MADAM SPEAKER : All papers deemed to have been Laid and Placed on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy in each of the 22nd Annual Report and 23rd annual Report of Andhra Pradesh Dairy Development Corporation Limited for the years 1996-97 and 1997-98 respectively, as required under Section 19 (4) of the Companies Act, 1956, together with reasons for delay.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 24th February, 2003.

MADAM SPEAKER : Now, the House is adjourned for Tea-Break for 10 minutes.

**( The House then adjourned at 10-04 AM for Tea-Break )**

( టీ విరామానంతరం తిరిగి ఉ. గం. 10.15 ని.లకు సమావేశమైనది. )
(గౌ. డెప్యూటీ స్పీకరు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట):- అధ్యక్షా, ఇంతకు ముందు పేపర్స్ టు బి లేడ్ ఆన్ ది టేబుల్ లో ఎ.పి. డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు సంబంధించి రీజన్స్ ఫర్ డిలే ఇన్ సబ్మిషన్ ఆఫ్ యాన్యువల్ అకౌంట్స్ గురించి పేపర్ పెట్టడం జరిగింది. అందులో లిక్విడేషన్ చేస్తున్నామన్న పదం రాయడం జరిగింది. మరి బయట వారంతా అలాంటిది ఏమీ లేదని అంటున్నారు. కాబట్టి ప్రభుత్వం ఆ విషయమై దానిని వైండప్ చేస్తున్నదీ లేనిదీ కొంత వివరణ యిస్తే బాగుంటుందని

తమరి ద్వారా కోరుతున్నాను. అసలు లిక్విడేట్ చేయడం జరుగుతున్నదా లేదా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఒక వేళ చేస్తున్నట్లైతే ఏ కారణాల వల్ల చేస్తున్నదీ తెలియజేయాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, సంబంధిత మంత్రి గారు లేరు. వారు ఉన్నప్పుడు తప్పకుండా ఆ విషయమై క్లారిఫికేషన్ ఇప్పిస్తాము .

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- పేపర్లో ఇచ్చారు. కాబట్టి దానిని గురించి , ఏ విధంగా చేస్తున్నారో చెప్పండి.

శ్రీ పి.అశోక గజపతి రాజు :- అధ్యక్షా, ప్రభుత్వం నిజమైన విషయాలనే ఇక్కడ పెడుతుంది కదా? దానిని మీరు చదువు కున్నారు కదా?

శ్రీ ఎన్. ఇంద్ర సేనా రెడ్డి :- అధ్యక్షా, చదువు కోవడం కాదండీ. బైట అందరూ మీరు ఇక్కడ పెట్టిన విషయమై లిక్విడేట్ చేయడం లేదని అంటున్నారు. మరి మీరు లిక్విడేట్ చేయడం ఉందనీ దాని మూలంగా డిలే జరిగిందని పేపర్లో రాశారు. కనుక దానికి సంబంధించిన వివరాలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఇక్కడ మీరు బ్యాలెన్స్ షీట్స్ ఇచ్చారు. అందులో " the reasons for the delay in submission of annual accounts for the year 1997-98 of Andhra Pradesh Dairy Development Corporation Limited, wherein it is submitted that the A.P. Dairy Development Corporation is under liquidation. " అని రాశారు. కాబట్టి ఇది లిక్విడేట్ చేయడానికి కారణాలు ఏమిటో, ఎందుకు చేస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: As per the rules the Minister has placed the document on the Table of the House. Now, they wanted to know whether it is a fact or not? It is a fact. If they wanted to know the reasons then that becomes a separate question. Let them give notice, if the Chair admits it then the Government is willing to answer it. ఇలా ఇష్యూ డైవర్ట్ చేయడం మంచిది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇంద్రసేనా రెడ్డి గారూ ఈ విషయమై మీరు వేరే విధంగా అడగండి. ప్రస్తుతం 304 గురించి మాట్లాడండి.
ఉ.10.20

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన విషయము
## ఐ.ఎస్.ఐ. క్రియాశీలక మద్దతుతో రాష్ట్రంలో అమాయక ప్రజలను హత్య చేయడంలో డి.జె.ఎస్. మరియు ఎస్.ఐ.ఎం.ఐ.ల చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి

డా.కె.లక్ష్మణ్(ముషీరాబాద్): అధ్యక్షా, 304 మీద వారు సమాధానం ఇస్తూ ఇటీవల జరిగిన సంఘటనలు మీద దాదాపు 10మందిని అరెస్టు చేసి కేసులు నమోదు చేసినట్లుగా వారు సమధానంలో ఇవ్వడం జరిగింది. వాస్తవంగా మానవజాతి మనుగడకు ప్రమాదంగా పరిణమించినటువంటి ఉగ్రవాద సంస్థలు కార్యకలాపాలు రోజు, రోజుకు పెరుగుతున్నాయి. యావత్తు దేశ ప్రజలను కలవరపరుస్తున్నటువంటి ఈ పాకిస్థాన్ పేరేపిత ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలు గత రెండు దశాబ్దాలుగా మన దేశంలో కొనసాగుతున్నాయి. పాకిస్థాన్ ఏనాడు భారతదేశాన్ని ప్రత్యక్ష యుద్ధంలో పాల్గొని విజయాన్ని సాధించలేక పరోక్షంగా దొంగ దెబ్బ తీయడానికి దొడ్డిదారిన ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలను ప్రేరేపిస్తూ ఈ దేశానికి రాష్ట్రానికి సంబంధించిన అనేక

మంది పేదరికంలో ఉన్న ముస్లిమ్ యువకులను ఆసరాగా తీసుకొని పాకిస్థాన్ శిక్షణ ఇప్పించి ఉసిగొల్పుతున్నటువంటి సంఘటనలు మనం చూస్తున్నాము. దేశ వ్యాప్తంగా కొన్ని వేలమంది తమ ప్రాణాలను కోల్పోవడమో ఈ దేశంలో ఉన్నటువంటి అత్యంత హృదయవిచారకర సంఘటనలు చోటు చేసుకోవడం అటువంటి ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలు దేశ నలుమూలలే కాకుండా మన రాష్ట్రంలో కూడా కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా స్థావరాలను ఏర్పాటు చేసుకొని ప్రధానంగా ఐఎస్ఐ హైద్రాబాదును కేంద్రంగా చేసుకొని దక్షిణ రాష్ట్రాలకు అనువైనటువంటి ప్రాంతంగా చేసుకొని ఈయొక్క కార్యకలాపాలను యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇవి అన్నీ మనం గమనిస్తున్నాము. లష్కర్-ఎ-తోయిబా, దీన్‌దార్ అంజుమన్ సంస్థ ఇటీవల కాలంలో అందరిని కూడా ఆశ్చర్యచకితులను చేసింది. వరుస క్రమంలో కొనసాగుతున్న హత్యలు ఉదంతాలు చూసినట్లయితే డి.జె.ఎస్.యొక్క కార్యకలాపాలను కూడా హైద్రాబాదు పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి జిల్లాలో ఏ విధంగా కొనసాగుతున్నాయో మనం గమనిస్తున్నాము. 1992 నుంచి ఈ కార్యకలాపాలు వెలుగులోకి రావడం మొట్టమొదటగా 1992లో హిజబుల్ ముజాహిద్దీన్ సంస్థకు సంబంధించిన ముజీబ్‌అహమ్మద్ అనే వ్యక్తి అదనపు పోలీస్ సూపరింటెండెంటు కృష్ణప్రసాద్, అతనియొక్క గన్‌మెన్‌లను అతికిరాతంగా కాల్చివేసిన సంఘటనలు హైద్రాబాద్‌లో అందరికి తెలిసిన విషయమే. దానితోబాటు భారతీయ జనతాపార్టీ నాయకులు జాతీయ వాదులైన నందరాజ్‌గౌడ్, బాలరాజ్‌యాదవ్, పాపయ్యగౌడ్, దేవేందర్ లాంటి వాళ్లని నగరం నడిబొడ్డులో అతికిరాతంగా హతమార్చి వారియొక్క నగ్నస్వరూపాన్ని కూడా బహిర్గతం చేసినటువంటి విషయం మనం గమనించడం జరిగింది. ఆ తరువాత 1993-94లో హైద్రాబాద్‌తో సహా దేశంలో వరుసగా జరిగిన బాంబు పేలుళ్లకు బాధ్యులైనటువంటి తంజీమ్ ఇస్లామత్ ముస్లీమ్‌లకు చెందినటువంటి 9 మంది వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. 1993లో మిలిటెంటు శిక్షణ కోసం హైద్రాబాదు యువకులను రిక్రూట్ చేయడానికి వచ్చినటువంటి అల్‌జిహ కార్యకర్తలు కూడా ఇక్కడ పట్టుబడడం జరిగింది. శిక్షణ కోసం కొందరు ముస్లీమ్ యువకులను పాకిస్థాన్ పంపి ఇక్వాన్‌బల్ ముస్లీమ్‌కు చెందిన ఇద్దరు రిక్రూటింగ్ ఏజెంట్సు ఇక్కడ పట్టుపడడం జరిగింది. ఐఎస్ఐ మద్దతు పొందిన వివిధ మిల్టెంటు గ్రూపులకు చెందిన పాకిస్థాన్ దేశస్థులతో సహా దాదాపు 300 మందికి పైగా ఇప్పటికి అరెస్టు చేయడం జరిగింది. కొంతమంది ఎన్‌కౌంటర్లో మరణించడం జరిగింది. ఈ విధంగా ఎన్నో ముఠాలు పనిచేస్తున్నాయి ఎన్నో వేలమంది రోజు పాకిస్థాన్ వెళ్లి శిక్షణ పొందివచ్చారు. ఈ రోజు లెక్కకట్ట లేకపోతున్నారు. ప్రభుత్వం ఈ కార్యకలాపాలను అరికట్టలేకపోతున్నది. 1999లోకూడా హైద్రాబాదులో ఏడు బాంబ్ పేలుళ్ల సంఘటనలు మనం మర్చిలేకపోతున్నాము. 2000 సంవత్సరంలో దీన్‌దార్ అంజుమన్ సంస్థ ఆధ్యాత్మికమైన చింతను పెంపొందిస్తామని నమ్మజూపి రాష్ట్రం మొత్తం మీద కూడా పలు ప్రార్దనా మందిరాల్లో , మసీద్‌ల్లో, చర్చిల్లో బాంబ్ పేలుళ్లు సృష్టించి రాష్ట్రంలో మతద్వేషాలుపెంపొందించి మత కలహాలు సృష్టించి ఈరాష్ట్రాన్ని, దేశాన్ని విచ్చినం చేయాలని కుతంత్రాలు, కుట్రలు పాకిస్థాన్ పన్నుతోంది. దానిలో భాగంగానే దీన్‌దార్ అంజుమన్ సంస్థ ఆ నాడు కూడా పెట్రేగిపోయి యావత్తు రాష్ట్రం అల్లర్లు సృష్టించి బాంబ్ పేలుళ్ల సంఘటనలకు పాల్పడితే ఆ నాడు రాజకీయ పార్టీలు ఏ విధంగా మాట్లాడినాయో మాకు తెలుసు. కాంగ్రెస్ లాంటి పార్టీలు కూడా ఆ రోజు దీన్‌దార్ అంజుమన్ సంస్థ చేసిన ఉదంతాలు వెనుక ఏ మాత్రం గమనించకుండా భారతీయ జనతాపార్టీ హస్తం వుంది, పార్టీలు చివరికి జాతివ్యతిరేక సంస్థ పాకిస్థాన్ ప్రేరిపిత సంస్థ దీన్‌దార్ అంజుమన్ సంస్థ పాత్ర వుంది చెప్పిన తరువాత ఏ విధంగా కిమ్మనుకుండా ఉన్నారో రాష్ట్ర ప్రజలందరు కూడా వాస్తవ విషాయన్ని గమనించడం జరిగింది. ఇటీవల కాలంలో వరుసక్రమంగా మన రాష్ట్రంలో జరుగుతున్నటువంటి సంఘటనలు చూసినట్లయితే తీవ్ర రూపం ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలు కొనసాగుతున్నాయో మనందరం కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. ఈ సభ దీనిని తీవ్రంగా పరిగణించి ప్రభుత్వం దీని మీద దృష్టి సారించలేకపోవడం పోలీస్ యంత్రాంగం వైఫల్యం చెందిందో ఒకసారి సంఘటనలు కనుక చూసినట్లయితే మనందరికి ఆశ్చర్య కల్గుతుంది. ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన నల్గురు జిహాద్ ఉగ్రవాదులు మహబూబ్‌నగర్ దగ్గర ఆర్‌టిసి బస్సుపై పెట్రోల్ పోసి దగ్దం చేసి దాదాపు 14 మంది మంటలకు ఆహుతి అయితే ఆ యొక్క సంఘటను కూడా ప్రభుత్వం తేలికగా తీసుకొంది. డిసెంబరు 20వ తేదీన కర్నూలు జిల్లాలో రామలింగాపల్లి వద్ద బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌యొక్క ఉదంతం వెనుకాల విద్రోహచర్య వుందని ఆ నాడు అధికారులుకూడా తెలియచేశారు. ప్రభుత్వం ఆ విషయాన్ని తేలికగా తీసివేసింది. 19 మంది ఇన్సిడెంటులో చనిపోవడం వందలాదిమంది తీవ్రంగా

గాయాలు అయినటువంటి విషయం మనందరికి తెలిసిందే. ఈ ఉదంతం అంతా కనుమరుగవుతావుంది, వాస్తవాలు వెలుగులోకి రాలేకపోతున్నాయి. ఏ కారణాలచేత ఉదంతాల పట్ల ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తుందో అర్థం కాకుండా ఉన్నది. నవంబరులో నగరం నడిబొడ్డును వున్న దిల్‌షుక్‌నగర్‌లో సాయిబాబా మందిరం దగ్గర బాంబ్ పేలుళ్ల సంఘటన జరిగితే అమాయుకుడైన 11 సంవత్సరాల బాలుడు బలికావడం ఇవి అన్నీ అసెంబ్లీలో చర్చించడం జరిగింది. దాదాపు 20 మంది వరకు తీవ్రంగా గాయలైతే భారతీ జనతా పార్టీ ప్రస్తావిస్తే కొంతమంది రాజకీయపార్టీ నాయకులు ఆ యొక్క బాధితులను పరామర్శించాల్సింది పోయి బాధితులకు సానుభూతి వ్యక్తం చేయాల్సింది పోయి దానికి కారకులైన వాళ్లను కఠినంగా శిక్షించవలసిందిగా డిమాండ్ చేయవలసింది పోయి హతుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి పరామర్శించి సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించడం పట్ల కాంగ్రేస్, మజ్లీస్ పార్టీలయొక్క ఉదంతం, ఈ రోజు రాష్ట్ర ప్రజలందరు గమనిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం అనేక ఒత్తుడులకు లొంగిపోతున్నది అనేటటువంటి భావన గురి అవుతున్నది. కేవలం సాయిబాబా మందిరంతో ఉదంతాలు ఆగిపోలేదు తరువాత నగరం నడిబొడ్డున ఉన్న బిర్లామందిర్ వెంకటేశ్వర దేవాలయంలో పూజారి మీద, భక్తుల మీద దాడులకు, దోపిడి యత్నానికి ప్రయత్నం చేస్తే దాని వెనుకాల ఉన్నటువంటి అంగతులు ఎవ్వరు అనే విషయం ఈ ప్రభుత్వం ఇప్పటికి కూడా పసిగట్ట లేకపోయింది. ఈ విధమైన సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి.

ఉ.10.30

ఈ విధంగా సంఘటనలు జరుగుతుంటే, అటు ప్రభుత్వం కానివ్వండి, ఇటు రాజకీయ పక్షాలు కానివ్వండి ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయి. రాజకీయ పక్షాలు తమ ఓటు బ్యాంకు కొరకు కుహనా లౌకిక వాదాన్ని ప్రేరేపిస్తున్నాయి. ఇటువంటి సంఘటనల పట్ల వారు ఎంత చులకనగా వ్యవహరిస్తున్నారో ఈ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.

అధ్యక్షా, ఎంత విచిత్రమో చూడండి. దేశభక్తిని ప్రభోదిస్తూ ఒక సినీ నిర్మాత "ఖడ్గం" సినిమా తీసి, అన్ని అనుమతులు పొంది, సెన్సార్ బోర్డు అనుమతితో ఈ రాష్ట్రంలో ఆ సినిమా ప్రదర్శిస్తూ ఉంటే, దానికి వ్యతిరేకంగా హిందూపూర్‌లో ఒక రాజకీయ పక్షానికి చెందిన మున్సిపల్ ఛైర్మన్ కొడుకు స్వయంగా థియేటర్ మీద దాడి చేసి, బహిరంగంగా పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తే, వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బిజెపి డిమాండ్ చేస్తే, పాకిస్థాన్‌కు అనుకూలంగా నినాదాలు ఇచ్చిన శక్తులను, వ్యక్తులను పోటా చట్టం క్రింద వారిని అరెస్టు చేసి, నిర్బంధించవలసింది పోయి, మైనార్టీ వర్గాలకు చెందిన 18 మందితోపాటు, బిజెపి నాయకుల్ని, కార్యకర్తలను కూడ అరెస్టు చేసి సమతుల్యాన్ని పాటించామని ప్రభుత్వం గొప్పగా చాటి చెప్పుకున్నది. జిల్లా పోలీసు యంత్రాంగం పక్షపాత వైఖరితో, ఏకపక్షంగా వ్యవహరిస్తే, దానిని తాము నిలదీస్తే, కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు దానిని ఏ విధంగా రాజకీయం చేశారో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఈ తీవ్రవాదానికి, ఈ ఉగ్రవాదానికి, ఈ మతతత్వాన్నికి రాజకీయ రంగు పులిమి ఏ విధంగా అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారో ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి స్పష్టం చేస్తున్నది.

అంతేకాదు అధ్యక్షా, ఇటీవల కాలంలో హిందూపూర్ సంఘటనలు తరువాత వరుసు క్రమంగా హైదరాబాద్ నగరంలో గత రెండు సంవత్సరాల నుండి యదేచ్ఛగా డి.జె.ఎస్. సంస్థ తమ కార్యకలాపాలను కొనసాగిస్తూ ప్రతి డిసెంబరు 6వ తేదీ ముందు ఉద్రిక్తతలు సృష్టించి, మత విద్వేషాలు పెంపొందించి, మత కలహాలు సృష్టించి, లబ్ది పొందాలని ప్రయత్నం చేస్తుంటే, ఆ డిజెఎస్ కు ఊతం ఇచ్చే రీతిలో కొన్ని రాజకీయ పక్షాలు వ్యవహరించడం, ప్రభుత్వం కూడ ఆ సంస్థ పట్ల ఉదాసీన వైఖరితో వ్యవహరించడం, వారు ఊరేగింపులు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వడం, దానితో ఆ సంస్థ వారు ఉద్రిక్తతలు సృష్టించి ప్రతి

సంవత్సరం డిసెంబరు 6 న అల్లర్లు సృష్టించడం పరిపాటిగా మారింది. అయినప్పటికీ కూడ ప్రభుత్వం దాని మీద కఠినంగా వ్యవహరించలేకపోతున్నది. గత ఒకటిన్నర సంవత్సరాలుగా ఈ డిజెఎస్ సంస్థ ఒకే వర్గానికి చెందిన అమాయకులు ఎవరైతే బస్సు స్టాండ్‌లు దగ్గర నిలబడి ఉంటారో, వారిని లిఫ్ట్ పేరు మీద కార్లో తీసుకొని వెళ్లి, గొంతులు కోసి చంపుతున్నారు. ఇబ్రహీంపట్నం, షంషాబాద్, ఎలిమినేడు, కర్మన్‌ఘాట్, ఉప్పల్, కొర్రెముల, బోడుప్పల్, వనస్థలిపురం, హయత్‌నగర్, మలక్‌పేట, ఆస్మాన్‌ఘఢ్ వద్ద ఈ విధంగా ఎంతో మందిని చంపిన ఉదంతాలు ఉన్నాయి. పోలీసుల సమాచారం ప్రకారం 10 మందే చనిపోయారని ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పటికీ, గత దశాబ్ద కాలంగా వందలాది మంది ఒకే వర్గానికి చెందిన అమాయకుల్ని ఈ సంస్థ కార్యకర్తలు హత్య చేయడం జరిగింది. ఆ విధంగా హత్య చేయబడిన వారి ఫోటోలు తీసి, వీడియోలు తీసి బయటి దేశాలకు పంపించి, సొమ్ము చేసుకున్న సంఘటనలు చూస్తే వారు ఎంత అమానుషంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తుంది. అయినప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం దానిని పసిగట్టలేకపోయింది. పోలీసు నిఘా విభాగం ఏ విధంగా పనిచేస్తున్నదో, ప్రభుత్వం ఎంత ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదో తేటతెల్లమవుతున్నది. వేలాది మంది పాకిస్థాన్‌లో శిక్షణ పొంది, ఇక్కడ స్థావరాలు ఏర్పాటు చేసుకొని హైదరాబాద్‌లోనే కాకుండా, ఇటు తెలంగాణా, అటు రాయలసీమ, కోస్తా ప్రాంతాల్లో కూడ ఇటువంటి హత్యలకు పాల్పడుతున్న సంఘటనలు మనం చూస్తున్నాం . అయితే ఇటువంటి సంఘటనలు జరిగినపుడు, ఏదో స్పందించడం, సానుభూతి వ్యక్తం చేయడం, సంతాపం తెలపడం, ఆ తరువాత దాని గురించి మరచిపోవడం పరిపాటి అయిపోయింది పోలీసు యంత్రాంగానికి, ప్రభుత్వానికి. హోమ్ మినిస్టర్‌గారు ఇటువంటి సమయంలో చెపుతుంటారు --ఉక్కు పాదంతో అణచివేస్తామని. వారు చెపుతున్నట్లుగా ఉక్కు పాదంతో ఇటువంటి ఉగ్రవాదాన్ని కనుక అణచివేసినట్లయితే, ఈ రోజున హైదరాబాద్‌లో ఇటువంటి సంఘటనలు జరిగి ఉండేవి కాదు. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు ప్రభుత్వం కాని, మిగతా రాజకీయ పక్షాలు కాని కనీసం వాటిని ఖండించి, హంతుకులను, ఉగ్రవాదులను పోటా కింద అరెస్టు చేయమని చెప్పకపోగా, దానికి మతపరమైన రంగు పులిమి కప్పి పుచ్చుకుని, తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు . ఇటువంటి ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలను అంతమొందించాలని , అణచివేయాలని చెప్పి ప్రభుత్వాన్ని బిజెపి డిమాండ్ చేస్తూ ఉంటే, దానికి కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు మతపరమైన రాజకీయ రంగు పులిమి, బిజెపి మైనార్టీలకు వ్యతిరేకం అని దుష్ప్రచారం చేస్తున్నారు. ఇటువంటి ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్న కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. బిజెపి మైనార్టీలకు వ్యతిరేకం కాదు. ముస్లింలకు వ్యతిరేకం కాదు. ఎవరికీ వ్యతిరేకం కాదు. కాని ఉగ్రవాదులను ఉక్కు పాదంతో అణచివేయాలని మాత్రమే బిజెపి డిమాండ్ చేస్తున్నది. హిందువులు అయినా, ముస్లింలు అయినా, ఉగ్రవాదులను ఉగ్రవాదులుగానే పరిగణించండి, వారిని పోటా చట్టం కింద అరెస్టు చేయండి, అటువంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించండి, అటువంటి కార్యక్రమాలకు స్వస్తి పలకమని డిమాండ్ చేస్తున్నది తప్ప మైనార్టీలకు వ్యతిరేకం కాదని స్పష్టంగా తెలియచేస్తున్నాను. దీని నుండి రాజకీయ లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీ చూస్తున్నది. దానిని మనం హిందుపూర్ సంఘటనలో చూశాం, దీనదార్ అంజుమన్ సంఘటనల సందర్భంగా చూశాం .........

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

హైదరాబాద్‌లో సాయిబాబా గుడి సంఘటన సందర్భంగా అరెస్టు అయి, హతులైన నిందితుల కుటుంబాలను పరామర్శించి, బాధితుల కుటుంబాలను కాంగ్రెస్ పరామర్శించకపోవడమే వారి యొక్క ద్వంద్వ వైఖరి తేట తెల్లమవుతున్నది. ఈ దేశంలోని ప్రతి పౌరుడు ఈ దేశాన్ని ప్రేమించమనే బిజెపి కోరుతుంది. కాని ఈ దేశపు తిండి తింటూ, ఈ దేశపు గాలి పీలిస్తూ, ఈ దేశపు నీటిని సేవిస్తూ, స్వేచ్ఛాయుత వాతావరణంలో తిరుగుతూ, పాకిస్థాన్‌కు వంత పాడుతున్న దేశ ద్రోహులకు మాత్రమే బిజెపి వ్యతిరేకం అని, మైనార్టీలకు, ముస్లింలకు కాదని మరొక్కసారి బిజెపి స్పష్టం చేస్తున్నది. పాకిస్థాన్, భారత్‌ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగితే, పాకిస్థాన్ గెలవాలంటూ ప్రచారం చేసే వ్యక్తులకు, శక్తులకు, పాకిస్థాన్-భారత్‌ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగి, పాకిస్థాన్ గెలవగానే పటాకులు కాల్చే వ్యక్తులకు, శక్తులకు మాత్రమే బిజెపి వ్యతిరేకం తప్ప ముస్లింలకు వ్యతిరేకం కాదు. అదే విధంగా

అటువంటి వ్యక్తులకు, శక్తులకు ఎవరైతే సానుభూతి చూపిస్తారో, ఎవరయితే అటువంటి వ్యక్తులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారో అటువంటి వారిని బట్టబయలు చేయమని బిజెపి డిమాండ్ చేస్తున్నది. ఉదాసీన వైఖరితో వ్యవహరిస్తూ రాజకీయ కారణాలతో ఉగ్రవాద శక్తులను, మతతత్త్వ శక్తులను ఏ మాత్రం వదలిపెట్టకుండా, ప్రభుత్వం కఠినంగా శిక్షించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నా. ఈ రోజు తల్లిపాలు తాగి, తల్లి రొమ్మునే గుద్దే ఉగ్రవాదులను, శక్తులను ఈ దేశం నుండి పారదోలాలని బిజెపి డిమాండ్ చేస్తున్నది. పాకిస్థాన్ వీసాల గడువు తీరిన తరువాత కూడ హైదరాబాద్‌లోనూ, రాష్ట్రంలోనూ వేలాది మంది స్థావరాలు ఏర్పాటు చేసుకొని ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. విదేశీ సొమ్ముతో ఈ కార్యకలాపాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దానిని అంతమొందించడానికి ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నాను. గతంలో సుకుమార్‌గారు పోలీసు కమీషనర్‌గా ఉన్నప్పుడు ఈ ముఠాలన్నింటికి స్వస్తి పలకడానికి గాను ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాని ఆ ప్రతిపాదన ఇంతవరకు అమలుకు నోచుకోలేదు, కేవలం కాగితాలకే పరిమితమైంది. హోమ్ మినిస్టర్‌గారు కూడ అనేక పర్యాయలు చెప్పారు ఈ యొక్క ఐఎస్ఐ, లష్కర్ –ఏ–తోయిబా, సిమి, దీనాదార్ అంజుమన్ సంస్థల కార్యకలాపాలకు స్వస్తి పలుకుతామని. కాని ఈ రోజుకూ ఈ సంస్థల కార్యకర్తలు తమ కార్యకలాపాలను హైదరాబాద్‌లో కొనసాగిస్తున్నారు. అందుకే బిజెపి చెపుతున్నది, ఉగ్రవాదానికి మతపరమైన రాజకీయ రంగు పులమవద్దని, ఇటువంటి కార్యకలాపాలను అణచివేయవలసిన అవసరం ఉందని. ఈనాడు హైదరాబాద్‌ను కాపాడుకోవడంతోపాటు, ఈ రాష్ట్రాన్ని కూడ కాపాడుకోవాలి, ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రోజున శాంతి భద్రతలకు విఘాతం కల్గించే ఇటువంటి శక్తులకు, వ్యక్తులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరించాలని డిమాండ్ చేస్తే,

ఉ.10.40

బీజేపీని ఈ రోజున మత తత్వ పార్టీగా ముద్ర వేస్తున్నారు. ఈ జీహాద్, డీజేఎస్ లాంటి ఉగ్రవాద సంస్థల హింసాత్మక కార్యకలాపాలకు వ్యతిరేకంగా మా పార్టీ బందుకు పిలుపునిచ్చి శాంతియుతంగా ఊరేగింపు జరుపుతామంటే మ శాసనసభ్యులను, నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. అదే డీజేఎస్ కూడా కూడా బందుకు పిలుపునిచ్చి ఊరేగింపు జరపడానికి వారికి అనుమతినివ్వడం ఈ ప్రభుత్వం యొక్క, పోలీసుల యొక్క ద్వంద్వ వైఖరికి నిదర్శనం.అదే విధంగా జాతీయ భావాలుగల వ్యక్తులను హతమారుస్తున్న డీజేఎస్, దీన్‌దార్ అంజుమన్, ఐఎస్ఐఈలాంటి సంస్థలను, వాటి కార్యకలాపాలను అణచివేయాలని, వారిని కఠినంగా శిక్షంచాలని మేము పదే పదే ప్రభుత్వాన్ని కోరుతుంటే మమ్మల్ని మైనారిటీలకు వ్యతిరేకులన్న విధంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రేరేపించడం జరుగుతున్నది. అమాయక ప్రజలను నిర్దాక్షిణ్యంగా ఊచకోత కోసి హతమార్చడం చేస్తున్న అలాంటి ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలను అణచివేయాలని మా పార్టీ ముందు నుంచీ చెబుతున్నా మా పార్టీ ఆరెస్సెస్ లాంటి మతవాద పార్టీలకు సపోర్ట్ చేస్తున్నదనిమాపై దుష్ప్రచారం చేయడం జరుగుతున్నది. ఈ ఉగ్రవాద సంస్థలు పది మందిని మాత్రమే కాదు హిందువులుగా పుట్టిన పాపానికి కొన్ని వందలు, వేల మందిని పొట్టన పెట్టుకోవడం జరిగింది. హిందువులుగా పుట్టడమే వారు చేసిన నేరమా? అమాయకులను యథేచ్ఛగా హతమారుస్తున్న ఇలాంటి సంస్థలను, అందులో పనిచేస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి పోటా చట్టం క్రింద వెంటనే నిషేధించాలి. అలాంటి సంస్థలకు సానుభూతి చూపించే వారిని, సానుకూలత చూపించే వారి పట్ల కూడా పోలీసులుల అప్రమత్తతో వ్యవహరించాలి. వారిని కేవలం 302 కింద అరెస్ట్ చేశామని చెప్పడం ఎంతమాత్రం సరిపోదు. దశాబ్దకాలంగా వారు సాగిస్తున్న దారుణ మారణకాండకుగాను వారిని పోటా చట్టం కింద నిషేధించాలని కోరుతున్నాను. నగరంలో ఇలాంటి దారుణ సంఘటనలు జరిగిన తరువాత పాత పట్టణంలో బాంబులు తయారుచేస్తున్న సందర్భంలో ఒక బాలుడు బాంబు పేలి మరణించడం జరిగింది. అంటే వాళ్లు పాతపట్టణంలో బాంబుల కర్మాగారాలు నెలకొల్పుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. వెంటనే ఇలాంటి కార్యకలాపాలాకువారి చేత స్వస్తి పలికించడానికి పోలీసులుకఠినచర్యలు తీసుకోవాలి.ఇలాంటి ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడానికి గతంలో చెప్పినట్లు ఒక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో శాంతభద్రతలను మెరుగుపరచాలి. కర్నూలులో మాఫియా డాన్‌కు పాస్‌పోర్టు

లభించినప్పటికీ పోలీసులకు అది తెలియలేదంటే నేరస్తులు రాష్ట్రంలో విరివిగా సంచరిస్తూ పాస్‌పోర్టులు సంపాదించుకొని సునాయాసంగా తప్పించుకొని తిరుగుతుంటే పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ రోజు వరకు సురక్షితంగా వుందనుకుంటున్న హైదరాబాదులో ఈ ఉగ్రవాద సంస్థలు అమాయక ప్రజలను ఊచకోత కోసిన ఉదంతాలకు నిరసనగా మాపార్టీ ఆందోళనలు, బందులు చేస్తే మా శాసనసభ్యులను అరెస్ట్ చేసి ఆ సంస్థలు చేస్తున్న దుశ్చర్యలను తీవ్రంగా పరిగణించకుండా చూసీచూడని ధోరణిలో వ్యవహరిస్తున్న పోలీసుల యొక్క, ఈ ప్రభుత్వం యొక్క ద్వంద్వ వైఖరిని ప్రజలు ఎన్నడూ క్షమించబోరు. గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడిన సందర్భంగా సోదర మజ్లిస్ సభ్యులు సుప్రీమ్ కోర్టు నిర్ణయానికి అందరూ కట్టుబడి వుండాలని అన్నారు. ఈ రోజున కోర్టు తీర్పులను ఎవరు ఖాతరు చేస్తున్నారు? విద్యను కాషాయీకరణ చేస్తున్నారని మాపై ఒక విష ప్రచారం చేసినప్పుడు పాఠ్యాంశాలలో చరిత్రను వక్రీకరించడం తగదని సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వాటిని మేము సరిదిద్దడం జరిగింది. క్రిష్ణా జలాల పంపిణీ విషయంలో కర్నాటక ప్రభుత్వం సుప్రీమ్ కోర్టు ఉత్తర్వులనుఖాతరు చేయని సందర్భంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వాలు, కాంగ్రెస్ నాయకులు ఈ విషయంలో ఏమీ మాట్లాడకుండా బీజేపీని ఒక మత తత్వ పార్టీగా ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు ఈ డీజేఎస్ తదితర ఉగ్రవాద సంస్థలు చేసిన అకృత్యాలకు సంబంధించిన ఫోటోలు చూసినట్లయితే ఎంత హృదయవిదారకంగా, అతి దారుణంగా ఊచకోత కోశారో తెలుస్తుంది. అలాంటి ఉగ్రవాదులను కేవలం అరెస్ట్ చేశాము, అంతటితో మా పని అయిపోయిందని చెప్పడం భావ్యం కాదు. వారిని పోటా చట్టం క్రింద వెంటనే నిషేధించాలని మా పార్టీ డిమాండ్ చేస్తున్నాను. దీనిని అన్ని పార్టీల వారు ముక్త కంఠంతో కోరాలని డిమండ్ చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: అసదుద్దీన్ ఒవైసీ గారూ.... మీరు మట్లాడండి...

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, 304 మీద చర్చ జరిగిన తరువాత మినిస్టరు గారు రిప్లై ఇవ్వాలి కదా. 304 క్రింద ఒక్కొక్క రోజు ఒక్కొక్క పార్టీకే అవకాశం వస్తుంది. ఈ రోజు మా పార్టీకి అవకాశం వచ్చింది. చర్చ జరిగిన తరువాత మినిస్టరు గారు రిప్లై ఇవ్వవలసి వుంటుంది కదా.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ః సిమిలర్ ఇష్యూ మీదనే మజ్లిస్ పార్టీ వారు కూడా 304 క్రింద నోటీసు ఇచ్చారు. స్పీకరు గారు రెండు ఒకే అంశానికి సంబంధించినవి కాబట్టి రెండింటిని క్లబ్ చేశారు. సిగ్నేటరీస్ అందరు మాట్లాడిన తరువాత మినిస్టరు గారు రిప్లై ఇస్తారు. దాని పై అందరికి క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వడం జరుగుతుంది

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: మామూలుగా ప్రతి రోజు అనుసరిస్తున్న విధానం ప్రకారం ఏ పార్టీ వారైతే 304 ఇచ్చారో ఆ పార్టీ వారు మట్లాడిన తరువాత సంబంధిత మంత్రి గారు రిప్లై ఇస్తారు. ఈ విధంగా ప్రతి రోజూ ప్రొసీజర్ మార్చడం సమంజసం కాదు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మీ రెండు పార్టీలు సేమ్ ఇష్యూ మీద 304 నోటీసు ఇవ్వడం వల్ల స్పీకరు గారు విడివిడిగా కాకుండా రెండింటినిక్లబ్ చేసి ఒకేసారి అనుమతించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందువల్ల సిగ్నేటరీస్ అందరూ మాట్లాడిన తరువాత మినిస్టర్ గారు రిప్లయ్ ఇస్తారు. అప్పుడు అందరికీ క్లారిఫికేషన్స్‌కు కూడా అవకాశమివ్వడం జరుగుతుంది.

(అంతరాయం)

ఉ.10.50

SRI ASADUDDIN OWAISI: Mr. Deputy Speaker, Sir, when I called on the Hon'ble Speaker, she was very kind enough to club both the notices given under Rule 304 by the BJP and my party. Therefore, I request you to kindly give me an opportunity to speak on the notice given by me.

(బిజెపి సభ్యుల నుండి అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: ఇంద్రసేనారెడ్డిగారూ, మీ 304, ఓవైసీగారు ఇచ్చిన 304 రెండూ కూడా సిమిలర్‌గా వున్నాయి కాబట్టి రెండింటికీ కలిపి హోం మినిష్టర్‌గారు రిప్లై ఇస్తారు. రోజూ ఇదే విధంగా ప్రొలాంగ్ అవుతోంది, టైము లేక రోజూ చాలా క్వశ్చన్స్ పోస్ట్‌పోన్ అవుతున్నాయి. ఎంఐఎం వారు తాము ఇచ్చిన 304 మీద మాట్లాడిన తర్వాత రెండింటికీ కలిపి హోం మినిష్టర్‌గారు రిప్లై ఇవ్వడం జరుగుతుందని స్పీకర్‌గారు ఆల్‌రెడీ డెసిషన్ తీసుకున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఇచ్చిన 304 మీద మేము మాట్లాడాము గనుక మా 304 కు ముందు మినిష్టర్‌గారు రిప్లై ఇచ్చిన తర్వాత మిగతా వాళ్లు మాట్లాడతారు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: స్పీకర్‌గారు తీసుకున్న నిర్ణయాన్ని మీరు ఒప్పుకుంటారా? లేదా? మీరు ఇచ్చిన 304, వాళ్లు ఇచ్చిన 304 రెండూ కూడా సిమిలర్‌గా వున్నాయి. దయచేసి ఛైర్‌తో కోఆపరేట్ చేయండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మేము ఎప్పుడూ ఛైర్‌తో సహకరిస్తూనే వున్నాం, కోఆపరేట్ చేయకపోతే మేము ఏం చేస్తున్నాం . మా 304 కు ముందు హోం మినిష్టర్‌గారి నుంచి ఆన్సర్ రావాలి. ఆ తర్వాతే మిగతా వారు తమతమ 304 ల మీద మాట్లాడాలి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రూల్ 304కు గాని, 74 కు గాని ఈ రెండింటికీ సంబంధించి మనం బిఏసిలో ఒక సిస్టం అనుకున్నాం . లాస్ట్ సెషన్‌లో మార్చాం , నిన్నటి వరకు కూడా ఆ పద్ధతినే అనుసరిస్తూ వస్తున్నాం . 304 కు సంబంధించి ముందు ఎవరైతే ఇచ్చారో, వాళ్లు మాట్లాడిన తర్వాత , దానికి సంబంధిత మినిష్టర్‌గారు రిప్లై ఇస్తారు, ఆ తర్వాత క్లారిఫికేషన్స్ అడిగే సాంప్రదాయం వుంది. కాబట్టి ఈరోజే కాదు రోజూ కూడా అదే చేయాలి. బిఏసి అగ్రిమెంటు ప్రకారం పోవాలి. రాజశేఖర్‌రెడ్డిగారు కూడా he is a party to that agreement.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, మామూలుగా ఫాలో అవుతున్న పద్ధతి ప్రకారం యనమల రామకృష్ణుడు గారు చెప్పింది కరెక్టే . దాన్ని కాదనడం లేదు. But, the Chair has taken a decision to club both the notices which are of similar nature. ఇద్దరూ మాట్లాడిన తర్వాత మినిష్టర్‌గారు రిప్లై ఇస్తారని స్పీకర్‌గారు నిర్ణయం తీసుకున్నారు. ఈ 304 కేవలం బిజెపి ఇచ్చిన 304 కాదు. బిజెపి వాళ్లు ఇచ్చిన 304తోబాటు ఎంఐఎం వాళ్లు ఇచ్చిన 304 ను కూడా క్లబ్ చేసి, ఆ ఇరువురు మాట్లాడిన తర్వాత మినిష్టర్‌గారు రిప్లై ఇస్తారని స్పీకర్‌గారు నిర్ణయం తీసుకున్న తర్వాత, అటువంటి నిర్ణయాన్ని క్వశ్చన్ చేయడానికి వారికి గాని, మాకు గాని, ఇంకొకరికి గాని ఎవ్వరికీ కూడా అవకాశం లేదు. As the Chair has already taken a decision, I request the Deputy Speaker to please allow Sri Asaduddin Owaisi to speak on the notice given by him.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, స్పీకర్‌గారు తీసుకున్న డెసిషన్‌ను క్వశ్చన్ చేయాలన్నది మా ఉద్దేశ్యం కాదు. స్పీకర్‌గారు ఏదైతే డెసిషన్ తీసుకున్నారో దానికి హౌస్ అంతా కూడా abide అయి వుండాలి. ఎందుకుంటే బిఏసి లో రూల్స్ ఎస్టాబ్లిష్ చేశాం . అధ్యక్షా, బిఏసిలో రూల్స్‌కు సంబంధించి ఏమైనా అనుకున్నప్పటికీ, అల్టిమేట్‌గా స్పీకర్‌గారి నిర్ణయమే prevail అవుతుంది. ఎందుకంటే Hon'ble Speaker is the custodian of the House and its business. స్పీకర్‌గారు తీసుకున్న నిర్ణయం ప్రకారం వీరిద్దరూ మాట్లాడితే మాట్లాడనీయండి, We have no objection.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కొన్ని 304 లు మూడు రోజుల నుంచి పోస్ట్‌పోన్ అవుతూనే వున్నాయి. ఇద్దరు ఇచ్చిన 304 లు ఒకే రకమైన సబ్జెక్ట్ మీద కాబట్టి, స్పీకర్‌గారు తీసుకున్న నిర్ణయం ప్రకారం మీరిద్దరు మాట్లాడిన తర్వాత మినిష్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇస్తారు, ఆ తర్వాత మీకందరికీ క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇస్తాం .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, రూల్స్ అన్నవి అందరికీ ఒకే రకంగా వుంటాయి. ఒకసారి ఒక రూల్, మరొకసారి మరొక రూల్ వుండదు. 304 ఎవరైనా ముందు ఒక్కరే ఇస్తారు, ఆ తర్వాత మిగతా వాళ్లు అదే సబ్జెక్ట్ మీద మాట్లాడతామని ఇస్తారు. ఒకేసారి, ఒకే క్షణంలో ఇచ్చారన్నది కాదు ఇక్కడ క్రైటేరియా. ముందు మేము ఇచ్చిన తర్వాత అదే సబ్జెక్ట్ మీద కాంగ్రెస్ వాళ్లు గాని , వేరే వాళ్లు ఇచ్చినా మేము మాట్లాడిన తర్వాత, మినిష్టర్‌గారు రిప్లై ఇస్తారు . ఆ తర్వాత సెకండ్ ఛాయిస్ వాళ్లకు వస్తుంది. అప్పుడు మాట్లాడమనండి. గత సమావేశాల నుంచి కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నాం . ఎంఐఎం, కాంగ్రెస్ వాళ్ల ఆప్షన్‌లో కూడా 304 వుంది కాబట్టి మేము మాట్లాడిన దానికి మినిష్టర్‌గారు రిప్లై ఇచ్చిన తర్వాత వాళ్లు మాట్లాడవచ్చు. రాజశేఖర్‌రెడ్డిగారికి కూడా ఆ విషయం తెలుసు . సేమ్ 304 అనే క్వశ్చన్ కాదు ఇక్కడ. ఈరోజు ఒకే 304 మీద కాంగ్రెస్, ఎంఐఎం, సిపిఎం వాళ్లు ఇచ్చి వుండవచ్చు. ఇక్కడ ఇష్యూ సబ్జెక్ట్ కాదు, ఎవరి కోటాలో ఇచ్చారనేదే ఇష్యూ . ఈ 304 ను బిజెపి కోటాలో ఇచ్చారు. సమయం వృధా అవుతోందని వాళ్లు అంటున్నారు . ఉదయం క్వశ్చన్ అవర్‌లో వెల్‌లోకి వచ్చి విలువైన సభా సమయాన్ని వృధా చేసిందెవరు? అదే విధంగా నిన్న మొన్న సమయాన్ని వృధా చేసిందెవరు? స్పీకర్ రూలింగ్స్‌ను ఫాలో అయితే ఈ విధంగా గంటల తరబడి హౌస్ సమయాన్ని వృధా చేయరు. రోజూ 304 ను ఏవిధంగా తీసుకుంటారో అదే విధంగా ఈరోజు కూడా తీసుకోవాలి. మాకు మినిష్టర్‌గారు రిప్లై ఇచ్చిన తర్వాతే క్లారిఫికేషన్స్ అడగడానికి అందరికీ అవకాశం ఇవ్వండి, మాకు అభ్యంతరం లేదు.

SRI ASADUDDIN OWAISI: Mr. Deputy Speaker, Sir, my notice under Rule 304 is against the killing of persons near Saifabad Police Station which is a fake encounter and the notice given by the BJP is about illegal activities of DJS and SIMI with the active support of ISI in killing innocent people in the State. When I met the Hon'ble Speaker, she told that she would club both the notices given by my party and by BJP. Therefore, I request you to give me an opportunity to speak now only. I don't like to speak during the course of clarifications. I have no objection if the Hon'ble Minister for Home gives a statement on the murders took place in Ranga Reddy District, provided the Deputy Speaker expunges the remarks made by Dr. K. Laxman, before they are appeared in the Press tomorrow. If the Deputy Speaker is agreable for it, I have no objection to take-up my notice tomorrow. I request the Deputy Speaker to kindly give me an opportunity to express my views on this particular notice under Rule 304.

(INTERRUPTIONS)

Nobody should question the decision of the Hon'ble Speaker.

ఉ. 11.00

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు రామకృష్ణుడు గారు చెప్పినటువంటిదానిపై మేమందరం బైండ్ అయి వున్నాము. మీకు తెలుసు ఆ నిర్ణయాలకు సంబంధించి బిజినెస్‌రు సంబంధించినంతవరకు స్పీకరు గారు she is the soul custodian of the business. అందుకోసం వారు అడిగింది ఏమో ఒక వైపు నుండి అడిగారు. MIM వారు మరొక వైపు నుండి అడిగారు. ఈ రెండింటి విషయంలో Dr. Laxman గారు మాట్లాడారు. వారు ఒక క్వశ్చన్ విషయంలో మాట్లాడితే ఏమి అభ్యంతరం లేదు. ఇది, అది రెండు కలిపి మాట్లాడారు. ఈ రెండు కలిపి మాట్లాడినప్పుడు దానిని నడసన నుంచి మనము discard చేయలేము. కాబట్టి, నేను అనేది ఏమిటంటే అందుకోసం సీకరు గారు తీసుకున్న నిర్ణయం సబబు. మీరు ఒకసారి

అవకాశం ఇచ్చారు. మీరు సమయాన్ని వృధా చేస్తున్నారు. ఇప్పటికే 15 నిమిషాల సమయాన్ని వృధా చేశారు. ఇది ఎవరి వల్ల అయినది? మీకునోరు లేనట్టు అరవడం లేదని మేము అరుస్తున్నట్టు చెబుతున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మనము ఎంత తగ్గించుకున్నా తర్జన బర్జనలు పెడుతున్నారు. స్పీకరు గారి డెసిషన్‌కి మనందరమూ కట్టుబడి వుండాలి. స్పీకరు గారు ఏ విధంగా అయితే డెసిషన్ తీసుకున్నారో, ఆ విధంగా పోయేటువంటి సంప్రదాయం మనకు వుంది. ఆ విధంగా వెళ్లాలి తప్ప దీంట్లో తర్జన బర్జనలు అనవసరం. ఎందుచేతంటే తర్జన బర్జనల వల్ల మాకు టైం వృధా అవుతుంది తప్ప, మరొకటి కాదు. స్పీకరు గారు ఏదైతే డెసిషన్ ఇచ్చినతరువాత every Member has got one opportunity. ఏదైనా వుంటే చెప్పుకోవలసిన అవసరం వుంది. దానిని వారు రూల్ చేసే అధికారం ఎవరికి లేదు. స్పీకరు గారు చెప్పిన తరువాత Members are supposed to sit and hear.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, మేము specific గా మా యొక్క సబ్జక్ట్ మీద 304 ఇచ్చాము. మిగతా సభ్యులు వేరే 304 ఇవ్వదలచుకుంటే వారు కాని ఎవరు కాని ఇంకొక రోజు వాళ్లకు ఛాయిస్ వచ్చినప్పుడు ఆచ్చుకోవాలనుకుంటే మాకు అభ్యంతరం లేదు. ఈరోజు మేము specificగా కొన్ని subjects మీద మాట్లాడాము. మా సభ్యులు అంతా కూడా మాట్లాడారు. దాని విషయంలో మాకు జవాబు కావాలని మేము మాట్లాడుతున్నాము. మీకు కూడా specific గా ఇంకొక incident మీద మాట్లాడాలనుకుంటే మీకు కూడా opportunity వుంది. Let them take the opportunity. ఇంకొక రోజు ఆ 304 వేసుకోవాలనుకుంటే దాంట్లో క్లబ్ చేసి మా యొక్క opportunity చెడగొట్టవలసిన అవసరం లేదు. కాబట్టి మా 304 మా బి.జే.పికి వచ్చినటువంటి కోటాలో మేము రేజ్ చేశాము. కాబట్టి మాకు ఆన్సర్ అక్కడ నుంచి రావాలి. ఆన్సర్ వచ్చిన తరువాత ఎవరైనా మాట్లాడవచ్చు. ఎవరైనా క్లారిఫికేషన్స్ అడగవచ్చు. ఆ రకంగా క్లారిఫికేషన్స్‌కు పోవాలని మా ఉద్దేశ్యం . మేము బి.ఏ.సీలో డిసైడ్ అయిన నిర్ణయానికి కట్టుబడి వున్నాము. అంతే కాని, హౌజ్‌లోకి వచ్చి గొడవ చేయడం, ప్లేకార్డ్స్ చేయడం, ఇష్యూ చేయడం, స్లోగాన్స్ చేయడం లేదు. అట్టక్షన్స్ చేయడం ఇది కొంతమందికి అలవాటు కావచ్చు. మళ్లీ వాళ్లు ఏమో ఇక్కడ దెయ్యాల వేదాలు చెపుతున్నారు. చెప్పేవన్నీ నీతులు దూరేదేమో గుడిసెలు అన్నట్టుగా వీళ్లలాగా మేము బిహేవ్ చేయడం లేదు. కాబట్టి హౌజ్ యొక్క విలువ మాకు తెలుసు. రూల్స్, రెగ్యులేషన్స్ మాకు తెలుసు. దీని యొక్క డిసిప్లైన్ తెలుసు. దీని యొక్క కాలం విలువ కూడా మాకు తెలుసు. మేము self control దాంట్లో మేము చేస్తున్నాము. దయచేసి మెంబర్స్ అర్థం చేసుకోవాలి. కాబట్టి దానిని తీసుకొని ఏదైతే 304 మాకు ఇచ్చారో ఆ రకంగా దానికి జవాబు చెప్పాలి. ఆ తరువాత క్లారిఫికేషన్స్ దాని తరువాత ఎవరికైనా అవకాం ఇవ్వాలి. జవాబు లేకుండా ఇంకొకరికి అనకాశం ఇవ్వకూడదు. ఆ రకంగా ప్రొసీడ్ అవ్వాలని చెబుతున్నాను. తరువాత మిగతా సభ్యులకు ఇంకొక రోజు అవకాశం ఇవ్వాలి. వాళ్లకు ఛాయిస్ వుంది కాబట్టి అది వుపయోగించుకోవాలి.

SRI D. NAGENDER: sir, there are two options before you.

(బిజెపి సభ్యుల నుంచి అంతరాయం)

ఇది ఏ రకంగా వుందంటే ట్రెజరీ బెంచ్ వాళ్లు ఏమో నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారు. మీరు చాలా క్యాటగారికల్‌గా రెండు గోటీసులను కూడా క్లబ్ చేశామని చెప్పారు. ఎప్పుడైనా రూలింగ్ ఇచ్చినప్పుడు డైరెక్షన్స్ ఇచ్చినప్పుడు ఇక్కడ ఉన్నటువంటి ప్రతి మెంబరు దానిని పాటించవలసిన బాధ్యత వారి పై వుంది. అయితే మీరు చెప్పారు. దీని మీద ధరోగా డిస్కషన్ చేయవలసిన అవసరం ఉంది. whoever are there ఇక్కడ వున్నది హిందువులు, ముస్లింలు అని క్రైటీరియా కాదండి. దీని మీద జరుగుతున్నటువంటి ఇక్కడ ఏదైతే ISI activities కాని ఇన్నోసెంట్ పీపుల్ యొక్క మర్డర్స్ విషయంలో కాని లేకపోతే జరుగుతున్నటువంటి ఫేక్ ఎన్‌కౌంటర్స్ విషయంలో ధరో డిస్కషన్ కావలసిన అవసరం ఉంది. కాబట్టి మేము ఏమంటున్నామంటే అందరికి అవకాశం ఇవ్వండి. స్పీకర్ గారు రూలింగు అందరూ పాటించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్లీజ్ కోపరేట్

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, Legislative Affairs Minister గారు నిమ్మకు నీరెత్తినట్టు వున్నారని మాట్లాడడం జరిగింది. అది కరెక్టు కాదు. ఎందుచేతంటే వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు మాట్లాడారు దీని మీద నేను కూడా చెప్పాను. కాబట్టి హౌజ్ ప్రొసీడింగ్స్ ఫాలో కావాలి ఫాలో అవ్వకుండా నాగేందర్ గారు మాట్లాడారు. అందరి వ్యూస్ విన్న తరువాత మీరు రూలింగ్ ఇచ్చి ఎవరిని మాట్లాడించాలో వాళ్లను మాట్లాడిస్తే బాగుంటుంది. We will avoid by that.

శ్రీ కె. హరిబాబు: అధ్యక్షా, 304లో మీరు ఏదైతే అజెండాలో లిస్ట్ చేశారో ఆ లిస్ట్ చేసినటువంటి సబ్జెక్ట్ ఒకరు చేసిన దానిని ఇంకొకరు కూడా ఇవ్వడం వల్ల అవి రెండూ క్లబ్ చేశారు. నేను ఇంతవరకు చూడలేదు. ఇది ప్రాథమికంగా మీరు చేస్తున్నారు . రెండవది ఈ శాసనసభలో ఇంతవరకు పోడియంలోకి రానటువంటి సభ్యులు గంటలతరబడి వృధా చేశారన్న ప్రశ్నను అడిగే అవసరం లేకుండా చేశారు.

ఉ. 11.10

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : కమ్యూనిస్టు పార్టీ వాళ్ల వున్నది ఇద్దరు మెంబర్స్ . సమయం వృధా చేస్తున్నది వారే.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: నేను మాట్లాడుతాను కూర్చోండి . ప్లీజ్ కో ఆపరేట్ .

(బి.జె.పి. సభ్యులనుండి అంతరాయం)

శ్రీ కె . సత్యనారాయణ : (పత్రికలోని చంపివేయబడ్డ వ్యక్తి ఫోటోను చూపుతూ)గొంతుకోసి చంపారు . తమాషా చేస్తున్నారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : సత్యనారాయణగారూ కూర్చోండి .

శ్రీ కోట శ్రీనివాసరావు(విజయవాడ-తూర్పు): అక్కడ మా వాళ్ల గొంతులు కోస్తారు . ఇక్కడ మీరు మా గొంతు కోస్తారు .

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరంతా కూడా కోఆపరేట్ చేయాలి . ప్లీజ్.

(ఇంటరప్షన్)

రెండు రోజుల నుంచి కూడా 304 నోటీసులు పోస్ట్‌పోన్ అవుతూవున్నాయి. వినండి . 304 నోటీసులు సిమిలర్ కనుక స్పీకర్‌గారు డెసిషన్ తీసుకున్నారు . కోఆపరేట్ చేయండి.

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి: రెండూ సేమ్ సబ్జక్ట్స్ కావు . ఇది వేరు . అది వేరు . సేమ్ సబ్జక్ట్స్ కాదు . ఇవి వేరే. అవి వేరే. వారు ఇచ్చిన సబ్జక్ట్ వేరే. సేమ్ వున్నా సిస్టమ్ లేనే లేదు హౌస్‌లో. ఒకసారి మాట్లాడిన తరువాత వారు జవాబు ఇవ్వాలి . ఎప్పుడూ

లేనిది మావద్దకు వచ్చేసరికి ఎందుకు వచ్చింది . ఒకవేళ వుంటే బి .ఏ.సి .లో డిసైడ్ చెయ్యండి. హౌస్ అడ్జర్న్ చేసి నిర్ణయం చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః సమయం వృధా చేయకుండా కోఆపరేట్ చెయ్యండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేము కోఆపరేట్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము. డిసిప్లిన్‌గా ఉన్న వారిని ఆణచివేయాలనుకోవడం కరెక్ట్ కాదు. రోజూ ఉన్న రూలే ఇవాళ కూడా ఉండాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః వినండి. స్పీకర్‌గారు డెసిషన్ తీసుకున్నారు. ఇంద్రసేనా రెడ్డిగారూ వినండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః బిఎసిలో తీసుకున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః స్పీకర్‌గారికి అధికారం ఉంది. టైం టు టైం డెసిషన్స్ తీసుకోవచ్చు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః 304 నిబంధన క్రింద ఒకటే రావాలి. ఒకటే ప్రొసీజర్ ఉండాలి. ఈ రోజు ఎట్లా మారుస్తున్నారు? వారిది ఉంటే రేపు లేదా ఎల్లుండి వెయ్యండి. వారి ఛాయిస్ వచ్చినప్పుడు వెయ్యండి. ప్రొసీజర్ ఫాలో కండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః స్పీకర్‌గారి డెసిషన్ ఫాలో అవుతారా , లేదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః బి.ఎ.సిలో డెసిషన్ తీసుకున్నారు. డీవియేట్ చెయ్యడానికి లేదు. బి.ఎ.సి పిలవండి. బి.ఎ.సి ద్వారా నిర్ణయం తీసుకోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః స్పీకర్‌గారికి అధికారం ఉందా లేదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః బి.ఎ.సిని పిలవండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః అవసరాన్ని బట్టి నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అవసరాన్ని బట్టి అంటే, ఏ రోజుకి ఆ రోజు మార్చడానికి వీలు లేదు.

శ్రీ కోట శ్రీనివాస రావుః సాంప్రదాయాలను మారుస్తున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః సాంప్రదాయాలు పాటించే వారం మేము.

(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేడమ్,

మేడమ్ స్పీకర్ః నేను అంతా విన్నాను. కూర్చోండి. ఇవాళ ఫస్ట్ ఉంది. దాని మీద హోం మంత్రిగారు చెప్పడం జరిగింది. ఆయన రిక్వెస్ట్ చేశారు. బి.జె.పి తరఫున 304 నోటీసు, ఒవైసీగారు సిమిలర్‌గా మరొకటి ఇచ్చారు కనుక రెండూ ఒకేసారి ఎలవ్ చేస్తే రిప్లయ్ ఇస్తానన్నారు. సరేనన్నాను. రెండు పార్టీల వారూ మాట్లాడండి. అవసరమయితే కాంగ్రెస్ వారు, మిగతా సభ్యులు కూడా మాట్లాడిన తరువాత రిప్లయ్ ఇస్తారు. ఆ రకంగా డెప్యూటీ స్పీకర్‌గారు ఒవైసీగారికి అవకాశం ఇచ్చారు. మంత్రిగారు చెప్పిన తరువాత శాటిస్‌ఫై కాకపోతే సభ్యులు ఎవరు మాట్లాడాలనుకున్నా ఎలవ్ చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేడమ్,

మేడమ్ స్పీకర్ః నో, ఐ విల్ నాట్ ఎలవ్. కూర్చోండి. నేను చెప్పేది చెప్పాను కదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మా అభిప్రాయం చెప్పనివ్వండి. 304 నిబంధన క్రింద ఎప్పుడయినా సరే ఒకరు ఇచ్చిన తరువాత, సిమిలర్ సబ్జెక్ట్ మరొకరు ఇస్తే క్లబ్ చేస్తున్నారు. వారి పేర్లు యాడ్ చేస్తారు. ప్రతి రోజూ అదే రకంగా చేస్తారు.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ వినండి. ఇది కొత్త కాదు. మీరు చెప్పింది జరుగుతున్నదే. ఇక్కడ గల సభ్యులు వింటున్నదే. కొన్ని సందర్భాలలో కొన్ని ఇష్యూల మీద ఏదయినా నిర్ణయం తీసుకునే అవసరం వస్తే, స్పీకర్ అవసరాన్ని బట్టి నిర్ణయం తీసుకున్నప్పుడు దయచేసి సభ్యులందరూ కోఆపరేట్ చెయ్యవలసిన అవసరం ఉంటుంది. నేను చెప్పింది సభ్యులందరూ అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. బి.ఎ.సిలో చాలా నిర్ణయాలు తీసుకుంటాము. అవి ఇక్కడ ఎంత వరకూ అమలు జరుగుతున్నాయో చూస్తే కొన్ని జరుగుతున్నాయి. కొన్ని జరగడం లేదు. మీరు కోఆపరేట్ చెయ్యడం లేదని నేను అనడం లేదు. మీరు ఎబైడ్ అవుతున్నారు. హోం శాఖ మంత్రిగారు వస్తే, నేను ఎలవ్ చేశాను. మీకు వినే బాధ్యత ఉంది. దయచేసి వినాలి. ఒవైసీ గారూ మాట్లాడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేడమ్,

మేడమ్ స్పీకర్ః నేను ఎలవ్ చెయ్యడం లేదు. కూర్చోండి. దయచేసి ఛైర్‌తో కోఆపరేట్ చెయ్యండి. నేను ఇంత చెప్పిన తరువాత కూడా ఇంకా మాట్లాడడం భావ్యం కాదు. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మేము ఎప్పుడయినా కోఆపరేట్ చేస్తున్నాము. మాకే కండిషన్స్ పెడితే ఎట్లా? డిసిప్లిన్ పేరుతో మా వాయిస్‌ను నొక్కివేస్తున్నారు. ఎట్లా?

మేడమ్ స్పీకర్ః హోం మంత్రిగారు రిక్వెస్ట్ చేశారు కనుక ఎలవ్ చేశాను. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అది కాదు. సబ్జెక్ట్స్ వేరు. మా సబ్జెక్ట్‌కు వేరే తెచ్చి కలిపితే ఎట్లా?

మేడమ్ స్పీకర్ః చాలా సందర్భాలలో సిగ్నిటరీస్ కాని సందర్భాలలో కూడా నేను అవకాశం ఇచ్చిన సందర్భాలున్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః కరెక్ట్.

మేడమ్ స్పీకర్ః ఎప్పుడూ కూడా కోఆపరేట్ చేసే అవసరం ఉంది. ఛైర్‌కు కోఆపరేట్ చెయ్యాలి. మరొక 304, మంత్రిగారి స్టేట్‌మెంట్ ఉన్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః పార్టీకి ఆప్షన్ ఇచ్చినప్పుడు, మేము పర్టిక్యులర్ సబ్జెక్ట్ ఆప్ట్ చేసుకున్నాము. వారిని మరొక రోజున తీసుకోమనండి.

మేడమ్ స్పీకర్ః ఎట్లాగండీ?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఆ సబ్జెక్ట్ వేరు, ఇది వేరు. వారిది మరొక రోజు తీసుకోండి.

మేడమ్ స్పీకర్ః మంత్రిగారు ఆన్సర్ ఇవ్వడానికి కేపబుల్. 304 నిబంధన క్రింద వేరే వారు మాట్లాడారా?
ఉ.11.20

ఆ పార్టీకి చెందిన వారే మాట్లాడతారా? దయచేసి వినండి. ఏ పార్టీదయినా మంత్రిగారు రిప్లయ్ ఇచ్చిన తరువాత ఒవైసీ గారిని మాట్లాడనివ్వచ్చు. కాంగ్రెస్ పార్టీని ఎలవ్ చెయ్యవచ్చు. టి.డి.పిని చెయ్యవచ్చు. ఆ అలవాటు ఉంది. ఏం డిఫరెన్స్ ఉంటుంది?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఉంది. మంత్రిగారి సమాధానం తరువాత క్లారిఫికేషన్స్‌లో ఎవరయినా అడగవచ్చు.

మేడమ్ స్పీకర్ః అది కరెక్ట్ కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మా ఛాయిస్ ఉన్నప్పుడు మేము అడగాలి. మేము అడిగిన తరువాటత క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వారిని అడగమనండి. క్లారిఫికేషన్ ఎవరయినా అడగవచ్చు. సబ్జెక్ట్ వేరే.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః బి.జె.పి వారు 304 ఇచ్చారు. తరువాత ఎం.ఐ.ఎం వారు ఇచ్చారు. రెండు అడ్మిట్ అయిన తరువాత మాకు వచ్చింది. కనుక సిమిలర్ సబ్జెక్ట్ కనుక ...

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః సిమిలర్ కాదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః మా వద్ద సిమిలర్‌గా జవాబు ఉంది. అందుకే చెప్పాను.ఇద్దరికీ ఇంచుమించు సమాధానం అదే విధంగా ఉంటుంది కనుక నేను తమరిని రిక్వెస్ట్ చేశాను. మీరు దయతో అంగీకరించారు. ఇద్దరినీ మాట్లాడమనండి. జవాబు చెప్పండి అన్నారు. స్టేట్‌మెంట్‌లో కొంత దాని ప్రకారం తయారు చేశాము. స్టేట్‌మెంట్ ఆ విధంగా ఇచ్చామని తెలియచేస్తున్నాను. కనుక మీరు వారికి అవకాశం ఇవ్వండి. అందరికీ ఇవ్వండి. నేను గౌరవ సభ్యులు రెయిజ్ చేసే వాటన్నిటికీ సమాధానం చెబుతాను.

మేడమ్ స్పీకర్ః ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయాలు తీసుకుంటాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఉదయం కూడా ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయం తీసుకోవలసింది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేడమ్ స్పీకర్, విషయాలు స్పెసిఫిక్ ఇన్సిడెంట్‌కు సంబంధించినవి. స్టేట్‌మెంట్‌లో కొంత తేడా ఉన్నా, ఓవరాల్ పార్టిసిపేషన్ ఒకటే మ్యాటర్‌కు సంబంధించినది కనుక హోం మంత్రిగారి ఆలోచన బాగుంది. తప్పకుండా ఆ మేరకు నిర్ణయం తీసుకోవాలి.

శ్రీ కోట శ్రీనివాస రావుః కాంగ్రెస్ వారు టి.డి.పిని సపోర్ట్ చేస్తున్నారు. వచ్చిన స్వాతంత్ర్యం పోతుందేమో?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, చాలా సందర్భాలలో ఈ హౌస్‌లో రూల్స్ అన్నీ ప్రక్కకు పెట్టి ఒకటే రూల్ డి- రూల్ అంటే దబాయింపు సెక్షన్ నడుస్తుంది. ఇప్పుడు ఇక్కడ అదే నడుస్తోంది తప్ప మరొకటి వచ్చేట్లు లేదు.

మేడమ్ స్పీకర్ః మీకూ అదే.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఉదయం అంత సేపు ఏ రూల్ ప్రకారం వారు ప్లకార్డ్స్ పట్టుకుని నిలబడ్డారు? ఏ రూల్ ప్రకారం గొడవ చేశారు? మేము రూల్స్ పాటించే వారము. చైర్ మీద గౌరవం గల వారము. రూల్స్ అందరికీ ఒకటే. ఈ హౌస్‌లో 304 నిబంధన విషయం వస్తే, ఇటు వైపు మాట్లాడిన తరువాత అటు నుండి జవాబు చెబుతారు. తరువాత క్లారిఫికేషన్స్‌లో అందరూ అడగవచ్చు. ఆ రైట్ అందరికీ ఉంటుంది. ఇంతకు ముందు ఎట్లా ఫాలో అవుతున్నారు? గత రెండు, మూడు రోజులుగా అదే ఫాలో అవుతున్నారు. అదే రకంగా మా ఛాయిస్‌తో ఇచ్చారు. మేము మాట్లాడిన తరువాత, సమాధానం వచ్చిన తరువాత వారికీ ఇవ్వండి. కావలసినంత టైం ఇవ్వండి. అభ్యంతరం లేదు. ఆ రకంగా కాకుండా డీవియేట్ చేసి, ఇవ్వడం సరైనది కాదు.

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, తమరు ఒక నిర్ణయానికి వచ్చారు. పూర్తి క్వశ్చన్స్ అన్నీ తమరి కస్టడీలో ఉంటాయి. పరిశీలించిన తరువాత సంబంధిత మంత్రిగారితో మాట్లాడిన తరువాత ఈ విధమైన అభిప్రాయానికి వచ్చి, రూలింగ్ ఇచ్చారు. తమరికి మనవి చేసేది, రూల్ 319 క్లియర్‌గా ఉంది. All matters not specifically provided for under these Rules and all questions relating to the detailed working of the Rules shall be regulated in such a manner as the Speaker may from time to time direct.

( బి.జె.పి సభ్యుల నుండి అంతరాయం)

మా సబ్మిషన్ క్లియర్‌గా ఉంది. ఇంతకు ముందు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారు చెప్పారు. మీరు ఇచ్చిన రూలింగ్‌కు బైండ్ కావాలని అనుకున్నాము. బి.ఎ.సిలో అగ్రీ అయినాము. 45 నిమిషాలు వారు టైం పోగొట్టారు. వారు మొత్తం ఇదే పెట్టుకుని కబుర్లు చెప్పడం న్యాయం కాదు. ఖచ్చితంగా రూలింగ్‌కు బైండ్ కావాలి. ఛైర్‌కు వ్యతిరేకంగా పోతున్నారు.

( బి.జె.పి సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎం ధర్మారావు(హనుమకొండ)ః నీతులు చెప్పేది వారా?

రామ కృష్ణా రెడ్డి గారూ మీరు అవకాశ మడిగి మైకు తీసుకుని అప్పుడు మాట్లాడండి. నిజానికి ఇప్పుడు మనం ఆలోచించవలసింది చనిపోయింది ఏ మతం వారు, ఎవరు అని కాదు, మానవతా దృక్పథంతో చూడాలి. హిందూపూర్‌లో మనం చూసినట్లైతే, అక్కడ వున్న ఎస్‌పి అంజనా సేన్ ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ కాస్ట్ అక్కడ కేసులు పెట్టారు.

( అంతరాయం )

ఛైర్మన్ :- నాగేందర్ గారూ మీరు ఆఫీసరు పేరు చెప్ప కూడదు. అలా పేర్లు చెప్పకూడదు.

శ్రీ డి.. నాగేందర్ :- అధ్యక్షా, అక్కడ ఎవరైతే ఆ సంఘటనలకు పాల్పడ్డారో , ఎవరికైతే సంబంధం వుందో వారందరి మీద కేసులు పెట్టారు. మిత్రులు లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీ వారు వత్తాసు పలుకుతున్నారు అంటున్నారు. ఈ దేశం చరిత్ర అందరికీ తెలుసు. ఇక్కడ విచ్ఛిన్నకర శక్తులు పుట్టగొడుగులుగా పుట్టుకు వస్తున్న సందర్భంలో స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధి గారు ఆ రోజు ఖలిస్తాన్ ఉగ్రవాదులు ఈ దేశంలో విచ్ఛిన్నకర శక్తులుగా మారి దేశాన్ని చిన్నాభిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.

ఆ నాడు వున్న ఇంటెలిజెన్స్ విభాగం వారు ఇందిరా గాంధీ గారితో మీ పరిరక్షకులే మిమ్మల్ని పొట్టన పెట్టుకునే ప్రమాదం వుందని తెలిపారు. అయినా ఆ నాడు ఆమె దేశ ప్రజల శ్రేయస్సుకంటే తన ప్రాణాలు ముఖ్యం కాదని , దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధమని తెలిపారు. ఆమె తన ప్రాణాలను కోల్పోవడం జరిగింది. ఈ విషయం దేశం ఎన్నడూ మరచి పోదని తెలియజేస్తున్నాను.

దేశంలో ఎవరిని ఎవరు రెచ్చగొడుతున్నదీ అందరికీ తెలుసు. ఈ విషయమై అయ్యా, దేశమంతా కోడై కూస్తున్నది. దేశంలో ఉంటూ గాంధీ గారిని ఎవరు పొట్టన పెట్టుకున్నదీ అందరికీ తెలుసు. కాబట్టి ఈ దేశం ఎక్కడికి పోతున్నదో మనం ఆలోచించాలని తెలియజేస్తున్నాను. అదే విధంగా శ్రీలంకలో ఎల్‌టిటిఇ ఈ దేశంలో అరాచకాలు సృష్టించేలా చేస్తున్నపుడు స్వర్గీయ రాజీవ్ గాంధి గారు ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్‌ను పంపించి ఆ రోజు అక్కడ జరుగుతున్న అరాచకాలను ఆపారు. ఆ తర్వాత రాజీవ్ గాంధీ గారిని వారు పొట్టన పెట్టుకున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

అధ్యక్షా, రాజకీయంగా పబ్బం గడుపుకునేందుకు గాను ఈ దేశంలో మళ్లీ ఒకసారి దేశాన్ని చిన్నాభిన్నం చేయడానికి కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయి. దురదృష్టకరమైన సంఘటనలు ఈ రోజు మళ్లీ ఉత్పన్నం అవుతున్నాయి. ఆ విచ్ఛిన్నకర శక్తులు మళ్లీ పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి. వారు దేశాన్ని చిన్నాభిన్నం చేసే రీతిలో వ్యవహరించిన సంఘటనలు వున్నాయి. ఈ నాడు అశోక్ సింఘాల్ ఒక స్టేట్‌మెంట్, ప్రవీణ్ తొగాడియా మరొక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతోంది. అక్కడ జరిగిన సంఘటనలు గురించి మరియు దేశంలో పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్న విచ్ఛిన్నకర శక్తుల గురించి రైట్ ఫ్రమ్ ది బిగినింగ్ మేము చెబుతూనే వున్నాము . కుల మతాలతో సంబంధం లేకుండా ఎవరినైనాసరే అది హిందువు గానీ, ముస్లిమ్ గానీ ఎవరినైనా గానీ విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించే విషయంలో మేము రైట్ ఫ్రమ్ ది బిగినింగ్ వ్యతిరేకులమని తెలియజేస్తున్నాను.

పార్లమెంట్‌లో ఈ నాడు ఎన్‌డిఏ ప్రభుత్వం పాకిస్తానుకు వ్యతిరేకంగా ఒక తీర్మానాన్ని మూవ్ చేస్తే, మొట్టమొదటగా ఆ తీర్మానాన్ని బలపరిచిన వనిత కాంగ్రెస్ పార్టీకి చెందిన సోనియా గాంధీ గారేనని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, మనం డిస్కషన్ చేస్తున్నది. 304 గురించి. నాగేందర్ గారు దానికి సంబంధించి మాట్లాడాలి. అనుమతి ఇచ్చిన 304 గురించి కాకుండా వారు తమ పార్టీ వారి మీద ఎలిగేషన్స్ చేశారంటూ మాట్లాడుతున్నారు. అలా ఎలిగేషన్స్ గురించి మాట్లాడాలంటే పార్టీ లీడరుకు చెప్పి మాట్లాడాలి. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ కౌల్ అండ్ షక్దర్‌ను కోట్

చేస్తూ ఇలా మాట్లాడకూడదని చెప్పడం జరిగింది. వారు ఏదైనా మాట్లాడ దలచుకుంటే జనరల్ బడ్జెట్‌లో మాట్లాడమనండి. ఎలిగేషన్స్ అప్పుడు చెప్పుకోమనండి. దేశం గురించి, దేశ రాజకీయాల గురించి అన్‌నెసెసరీగా మాట్లాడుతూ విషయాలను డైవర్ట్ చేయవద్దని కోరుతున్నాను. ఇప్పటికే పావు తక్కువ ఒంటి గంట అయింది. మాట్లాడవలసినవి ఇంకా ఎంతో ముఖ్యమైన 304లు వున్నాయి. నిజానికి కాంగ్రెస్ పార్టీకి ఒక అలవాటు వుంది. వారికి 304 కి సంబంధించి మాట్లాడమని అవకాశం ఇచ్చినపుడు దానిని గురించి డిస్కస్ చేయకుండా , దానిని మరచిపోయి వేరే ఏదో మాట్లాడతారు. తర్వాత వారం రోజులకు గుర్తుకు వచ్చి అప్పుడు మళ్లీ 304 గురించి అడుగుతారు. లేదా మరో సెషన్‌లో దానిని లేవనెత్తుతారు. Why they are diluting the importance of the 304 by raising the issues which have nothing to do with the 304 subject?

శ్రీ డి . నాగేందర్ :- అధ్యక్షా, పాపం విద్యాధర రావు గారికి ఒక అలవాటుంది. వారు సగం సగమే వింటారు. ఇక్కడ కాంగ్రెసు పార్టీ పై వారు ఆరోపణ చేశారు. ఇది మేజర్ ఇండస్ట్రీస్ కి సంబంధించిన సబ్జెక్ట్ కాదు. హోం మినిష్టర్ గారికి సంబంధించిన సబ్జెక్ట్. (Addressing the Hon'ble Minister for Major Industries) You keep quiet. It is none of your business.

అధ్యక్షా, నేను , తమరి ద్వారా ఈ రోజు ఈ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి హత్యలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ రైట్ ఫ్రమ్ ది బిగినింగ్ మాట్లాడుతున్నది. లష్కరే తోయిబా గానీ, ఐఎస్ఐ ఏజెంట్స్ గానీ, పార్లమెంట్‌లో ఎన్‌డిఏ ప్రభుత్వం ద్వారా అక్కడ ఉన్నటువంటి హోం మంత్రి ఒక తీర్మానం మూవ్ చేస్తే దానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన బిలవెడ్ లీడర్ సోనియా గాంధీ గారు ముందుగా సపోర్టు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. పాకిస్తానుకు వ్యతిరేకంగా సపోర్ట్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. దేశంలోని ఐఎస్ఐ అరాచక శక్తులను పట్టుకోవడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. అయితే కాంగ్రెసు పార్టీ మీద దుమ్మెత్తి పోయడం చేస్తున్నారు. అలా ఎందుకు చేస్తున్నారు? మేము డిమాండు చేస్తున్నది, మా కాంగ్రెసు పక్షాన మేమడిగేది, ఎవరైతే డిస్టర్‌బెన్సెస్ సృష్టిస్తున్నారో, ఐఎస్ఐ కార్యకలాపాలకు పాల్పడుతున్నారో వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవలసిన గురుతర బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపై వుంది. విచ్ఛిన్నకర శక్తులు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి. వాటిని నిరోధించవలసిన బాధ్యత కలిగిన ఇంటలిజెన్స్ విభాగం ఫెయిల్యూర్ అయినట్లు కాదా? దాని మీద మీరు డిపెండ్ అయి మాట్లాడుతున్నారు. అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ సాయిబాబా టెంపుల్ వద్ద 6 బాంబులు పెడితే దేవుడి దయ వల్ల ఒక బాంబు మాత్రమే పేలిందని, ఇంకో 5 పేల లేదని అన్నారు. కాంగ్రెసు పార్టీ సాయిబాబా గుడి వద్ద బాంబు పేలిన సంఘటనలో గాయపడిన వారు హాస్పిటల్‌లో చేరితే మొటమొదటగా వెళ్లి వారికి ట్రీట్‌మెంటుకి డబ్బు ఇచ్చింది. ఆ విధంగా మేమే చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. మీరొక విషయం ఆలోచించాలి. ఇక్కడ కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి. హిందువులా, ముస్లిములా అన్న క్రైటీరియా లేదు. ఎందుకంటే కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ సెక్యులర్ సిద్ధాంతాలతో పని చేస్తున్నది. వారికి ఎప్పుడూ ఒక ఇష్యూ కావాలి. ఎందుకంటే ఎన్నికల ముందు ఇటువంటి ఇష్యూలు వారికి అవసరం. లేకపోతే వారికి గడవదు. ఏదో రకంగా కాంగ్రెసు పార్టీ మీద వారు ఆరోపణలు చేస్తారు. The Congress Party never bothers about this. ఇలాంటి చౌకబారు ఆరోపణలకు కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ పాల్పడలేదు. కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుంది. ఈనాడు వీళ్లు పెద్ద పెద్ద లెక్చర్లు ఇస్తున్నారు. మీరూ ఆలోచించండి. వీరిచ్చే స్టేట్‌మెంట్స్ రెచ్చగొట్టేవిగా ఉన్నాయి. పేద వారిని పొట్టన బెట్టుకున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మీరు దానిని అరికట్టాలి. అలా చేయకుండా ఎవరు చనిపోయినా వారి ముఖం చూడకముందే హిందువుని చంపేరని అంటారు. లేదా ముఖం చూడకుండానే ముస్లింని చంపేరని అంటారు. అధ్యక్షా, ఈ రోజు ఈ సభను దీనిని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

మ.12.50

ఒక ప్రక్కన మనందరం కూడా ఎన్నో రకాలుగా మాట్లాడుకుంటున్నాము చర్చించుకుంటున్నాము. కాని బయట ప్రజలందరు ఏమి అనుకుంటారో అనే విషయంపైన కూడా గురుతరమైన బాధ్యత ప్రతి శాసన సభ్యుని మీద వుంది. ప్రభుత్వం ఇచ్చిన స్టేటుమెంటు ఒకసారి చూసినట్లయితే వాళ్ల మీద పెట్టిన సెక్షన్స్ అన్నీ కూడా రేపో, మాపో బెయిల్ తీసుకొని వస్తారు. ఐఎస్ఐ కార్యకలాపాల్లో వాళ్లు ఇన్‌వాల్వు అయివుంటే వాళ్ల మీద వీక్ కేసులు ఎందుకు పెట్టారని కాంగ్రెస్ పార్టీ కోరతావుంది. నిజంగా ఐఎస్ఐతో వీళ్లకు కనక్షన్స్ వుంటే లష్కర్-ఎ-తోయిబా కనక్షన్స్ వుంటే వేరే కేసులు పెట్టండి. వేరే రాష్ట్రాలలో పొల్టికల్ లీడర్స్ మీద పోటా క్రింద అరెస్టు చేస్తున్నారు. ఏ రకమైన కేసులు పెట్టినారో, ప్రభుత్వం డ్యూయల్ పాలసీ ఎడాప్టు చేస్తున్నారని చెప్పకతప్పదు. ప్రభుత్వాన్ని రెండు నాలుకల ధోరణి మానండని మనవిచేస్తున్నాను. భారతీయ జనతా పార్టీ వాళ్లు హిందూ సంస్థ వీళ్ల సొత్తుఅని వీళ్ల జాగీరుగా బిహేవ్ చేస్తున్నారు. ఈ దేశంలో ఉన్నటువంటి విచ్చనకరశక్తులను పారద్రోలడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు త్యాగం చేసుకుంటునే వచ్చింది. అవసరం అయితే రాబోయో రోజుల్లో కూడా ఎలాంటి త్యాగానికి అయినా కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా వుందని చెప్పి మనవిచేస్తున్నాను. వారియొక్క పబ్బం గడుపుకోడానికి హిందువుల పేరు మీద ముస్లిమ్‌ల మీద ఇప్పటికే ఎంతోమంది అమాయకులను పెట్టుకొన్న ఘనత బిజెపికే దక్కిందని ఈసందర్భంగా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

ఈ స్టేట్‌మెంటు మీద పెద్ద చర్చ చేస్తావున్నాము బయట ప్రజలకు ఏ మెసేజ్ పంపిస్తున్నామో ఒకసారి ఆలోచించండి. ఈ చర్చలవల్ల ప్రజల్లో లేనిపోని ఒక అపోహ కల్గుతుంది. లేనిపోని ఉద్రిక్త వాతావరణం సృష్టించిన వాళ్లం అవుతాము. హిందువులు కాని ముస్లీమ్‌లు కాని ఆదుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. అది మర్చి పోయి కేవలం ఏదో ఒక నిర్మాణ కార్యక్రమం పెడతారు, ఇప్పుడు అసదుద్దీన్ చెప్పినట్లు ఏదో కార్యక్రమాలు జరుగుతావున్నాయి. ఈ రాష్ట్రంలో హిందువులు కాని ముస్లీమ్‌లు కాని ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకొనే బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఏ రకమైన కార్యక్రమాలు తీసుకోవాలో వాళ్లను ప్రభుత్వానికి చెప్పమనండి. ఈ రోజు రాజకీయాలకు అతీతంగా మనం ఈసభ ద్వారా ప్రజలకు మెసేజ్ పంపాల్సిన భాద్యత వుంది. కేవలం వారు , వారియొక్క పబ్బం గడుపుకోడానికి.................

(అంతరాయం)

అవునయ్యా వినండి (బిజెపి సభ్యులను ఉద్దేశించి) ఎన్నికల ముందు రామ మందిరం నిర్మాణం చేస్తామని ఒక ప్రచారం చేస్తారు. ఇప్పటి దాకా రామ మందిర నిర్మాణం లేదు. ప్రతి ఎన్నికల ముందు రామ మందిర నిర్మాణం గుర్తుకు వస్తుంది.

(అంతరాయం)

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ఒకటే చెప్పింది.

مسجد توڑو ، مندر توڑو
لوگوں کا دل نہ توڑو

(అంతరాయం)

స్పోర్ట్స్‌ను కాడా లక్ష్మణ్‌గారు రాజకీయం చేశారు, ఓడడం, గెలవడం మన చేతుల్లో లేదు, భారత దేశం గెలవాలని మనం భగవంతుని ప్రార్ధన చేద్దాము. కాకపోతే ఈ విషయం లోపల రాజకీయం చేస్తామంటే ఇంకా ఎక్కడికిపోతున్నాము.

(అంతరాయం)

ఇక్కడ వారియొక్క పబ్బం గడుపుకోడానికి ఎన్ని మాట్లాడుకున్నా మేము లెక్కపెట్టేదే లేదు. కాని ఇన్‌ద లార్జర్ ఇంటరెస్టు ఆఫ్‌ద పబ్లిక్ మేము ఒకటి కోరుతాము. ఈ ప్రభుత్వం సిబిఐ ద్వారా ఎంక్వైరీ చేయించండి, దీనికి బాధ్యులైన వారి మీద ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? ప్రభుత్వం పెట్టిన సెక్షన్సువల్ల బెయిల్‌బుల్ అఫెన్సు ఉన్నాయి, పోలీస్ కష్టడీలో వాళ్లు ఇంటరాగేట్ చేయవచ్చు ఇంకా ఏదో చేయవచ్చు కాని, అల్టిమేట్‌గా ప్రభుత్వం పెట్టిన కేసుల ద్వారా ఎస్కేప్ అయ్యే ప్రమాదం వుంది. నిజంగా ఐఎస్ఐతో సంబందం వుంటే లస్కరే-ఎ-తోయిబాతో సంబందం వుంటే వారి మీద కఠిన మైన చర్య ఏమి తీసుకుంటారు, ఇంకా ఏ రకమైన సెక్షన్సు ప్రభుత్వం పెట్టబోతున్నది. తమరి ద్వారా హోం మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను. లేని పక్షంలో సిబిఐ ఎంక్వైరీ పెట్టించండి, ఎవరైనా కఠినమైన చర్య తీసుకోడానికి ఈ ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను.

చైర్మన్: నరసింహయ్యగారు,

(అంతరాయం)

లక్ష్మణ్‌గారు మళ్లీ వాళ్ల మీద ఎలిగేషన్ చేస్తే మళ్లీ వాళ్లకి చాన్సు ఇవ్వడానికి అవకాశం వుంది. కాబట్టి ఆ అవకాశం ఇవ్వవద్దు.

డా.కె. లక్ష్మణ్: అధ్యక్షా, వాళ్లు మాట్లాడుతూ నేను రాజకీయంగా మాట్లాడానని చెప్పారు. స్పష్టంగా అడగదల్చుకున్నాను. హైద్రాబాదులో అల్లర్లు జరిగాయి అమాయకులు చనిపోయారు దానికి భారతీయ జనతా పార్టీ కారణం అని వారు అన్నారు. ఈ సందర్భంగా మీ ద్వారా నేను అడుగుతున్నాను. హైద్రాబాదులో కాంగ్రేస్ ముఖ్యమంత్రులను మార్చడానికి అల్లర్లను సృష్టించి అమాయుకుల ప్రాణాలను తీసుకున్నారు వీరు.

(అంతరాయం)

చైర్మన్: దయచేసి కూర్చొండి,

(అంతరాయం)

చైర్మన్: నరసింహయ్యగారు,

నోముల నరసింహయ్య: అధ్యక్షా, హోం మంత్రిగారు రాష్ట్రంలో ఐఎస్ఐ మద్దతుతో కార్యక్రమాలకు సంబంధించి........

(అంతరాయం)

చైర్మన్: ఆయనకు మైక్ ఇవ్వలేదు, మీరు (కాంగ్రేస్ సభ్యులను ఉద్దేశించి) మాట్లడవలసిన అవసరం లేదు. ఆయనకు వెంటనే మైక్ కట్ చేశాము. మీరు మాట్లాడవలసిన అవసరం లేదు.

(అంతరాయం)

SRI D. SRINIVAS: They should be expunged from the records. అనుచితమైన వాఖ్యలు అవి, అవి కరక్టుకావు, వాళ్ల విత్‌డ్రా చేసుకుంటే చాలా సంతోషం, రికార్డ్సులో నుంచి తీసివేయండి, ఫర్దర్‌గా అయితే మాత్రం మేము చాలా తీవ్రంగా రియాక్టు కావలసి వస్తుంది.

(అంతరాయం)

ఛైర్మన్: ఇంద్రసేనారెడ్డిగారు నా మాట వినండి, చాన్సు తీసుకొని సబ్జెక్టు మీద మాట్లాడాలి కాని, పాత హిస్టారికల్ ఈవెంట్సు చెబితే ఎలాగండీ? ఎప్పుడో జరిగి పోయిన ఇన్సిడెంట్సు రిఫర్ చేస్తావున్నారు.

(అంతరాయం)

మ.1.00

మీకు అవకాశం ఇస్తాను, కూర్చోండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: వారు కొన్ని మాటలు మాట్లాడినప్పుడు మీరు ఆపలేదు. ఇప్పుడు మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? మా పార్టీగురించి, మా సభ్యులగురించి మాట్లాడారు.

ఛైర్మన్: వారు మాట్లాడినప్పుడు కొన్ని ఎలిగేషన్స్ చేశారు, మీరు మాట్లాడినప్పుడూ కొన్ని ఎలిగేషన్స్ చేశారు. ఇప్పుడు దీనిని ఇలాగే కంటిన్యూ చేస్తే there will be no end.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మేమేమి ఎలిగేషన్స్ చేయలేదు. మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్: లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ ఒకటి చెప్పారు. అది ఎక్కడకు వెళ్లిపోతుందో చూడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అది రికార్డులలోకి ఏమీ పోలేదు, చెప్పనీయండి.

ఛైర్మన్: మీరు వయొలెన్స్ చేయించి ఉండకపోతే చేయించలేదని చెప్పండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అదే చెబుతారు సర్.

ఛైర్మన్: లక్ష్మణ్‌గారూ, ఎలిగేషన్స్ చేయవద్దు. మీరు చెప్పదలచుకున్నది చెప్పండి, మీరు వయొలెన్స్‌చేయలేదని చెప్పండి.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, వారు మాట్లాడుతూ బి.జె.పి. ఎన్నికల సమయంలో రామమందిర నిర్మాణంగురించి ప్రస్తావించి ఇప్పుడు మరచిపోయిందని అంటున్నారు. మందిర నిర్మాణానికి ఎవరు అడుగుతున్నారో దేశ ప్రజలందరికీ తెలుసు. మందిరం

కట్టే విషయంలో వారు కూడా సిద్ధంగా ఉన్నారో, లేదో కాంగ్రెస్‌పార్టీ తెలపాలి. అదేవిధంగా బి.జె.పి. మతకల్లోలద్వారా రాజకీయ లబ్ధి పొందుతోందని చెప్పారు. ఇది ఇంతకుముందు నేను చెప్పింది కాదు, ఇంతకుముందు వారి నాయకులు ప్రస్తావించిన అంశాన్నే నేను ప్రస్తావించాను. ★★** అని అన్నారు.

CHAIRMAN: Why do you refer to it ? I will expunge whatever unnecessary he told.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: వారు చెప్పారు కదా సర్.

ఛైర్మన్: వారు చెప్పారని మీరు చెప్పి , మీరు చెప్పారని వారు చెబితే ఎట్లా? We will peruse the records, whatever that is unnecessary will be removed from the records. కూర్చోండి, నరసింహయ్యగారు మీరు చెప్పండి.

శ్రీ డి. నాగేందర్: వారు చెప్పాల్సిందంతా చెప్పారు. మేము క్లారిఫై చేయవద్దా సర్?

CHAIRMAN: That will be removed. We will remove it from the record.

శ్రీ నోముల నర్సింహయ్య: హోంమంత్రిగారు ఇచ్చిన సమాధానం నాలుగు పేజీలు ఉంది. దీంట్లో సారాంశం మాత్రం ఏమీలేదు. మన కళ్లకు అద్దాలు పెట్టుకున్నాము, మనకు అంతే కన్పిస్తోంది. రంగారెడ్డి జిల్లాలో జరిగిన డి.జె.ఎస్. హత్యలు, తెలంగాణా గ్రామాల్లో బాంబు పేలుళ్ల వెనుక ఎవరో అరాచకశక్తులు ఉన్నారు. దీనిని బయటకు తీయవలసిన బాధ్యత రాజ్య యంత్రాగానిది. వారు చేయాల్సిన అవసరం ఉన్నది. వారు చేయటంలేదు, తగువిధంగా వ్యవహరించటంలేదు అనేది ఖచ్చితమైన అంశం. సాయిబాబా గుడికి వంద గజాల దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్నది. పోలీసులందరూ అక్కడే ఉంటారు. వంద గజాల దూరంలో ఆరు బాంబులు పెట్టారంట. వంద గజాల దూరంలో పెట్టిన బాంబులను పసిగట్టలేకపోవటం పోలీసుల ఇన్‌ఎఫిషియెన్సీ కాదా? ఇది పోలీసుల ఇన్‌ఎఫిషియెన్సీ అని హోంమంత్రిగారికి ఆరోజే చెప్పాను. దీనిపై ఎంతమంది పోలీస్ అధికారులపైన ఏ రకమైన చర్య తీసుకున్నారు? వంద గజాల దూరంలో జరిగిన సంఘటనే కనిపెట్టలేకపోయారు. తెల్లవారగానే కొన్ని గంటల వ్యవధిలోనే మైక్రోస్కోప్‌లో కన్పించారు, వారిని తీసుకెళ్లి చంపారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, చాలా సందర్భాలలో నరసింహయ్యగారు ప్రతిరోజూ డిబేట్‌లో పాలుపంచుకుంటున్నారు. ఆయనకు చాలా విషయాలు లైటర్ వ్యూలో మాట్లాడటం తెలుసు. అది అలవాటు ప్రకారంగా చేస్తున్నారు. ఇక్కడ జరిగిన ఇన్సిడెంట్ బహుశా లక్షల్లో ఒకటిగా వారికి కన్పించవచ్చు. ఇది చాలా సీరియస్ ఇన్సిడెంట్. మీవద్ద సమాచారం ఉంటే కంట్రిబ్యూట్ చేయండి. లేకపోతే దీంట్లో మీకు ఉన్న అమాయకత్వాన్ని వ్యక్తంచేయవద్దు. You must be very serious about the issue. ఏవిధమైన సమాచారం ఉండి మాట్లాడినా నాకు అభ్యంతరం లేదు. అది వదిలిపెట్టి ఇంత పెద్ద ఇష్యూపైన, భయంకరమైన పరిస్థితులకు దారితీసే ఇన్సిడెంట్‌పైన అంత లైటర్ వ్యూలో మాట్లాడుతూ ఈ విధంగా చేయటం ధర్మం కాదు. ఒక సభ్యుడు మాట్లాడుతూ ఆఫీసర్స్ పేర్లన్నీ తీశారు. Because of their efforts, దేశద్రోహుల ప్రయత్నాలను మనం ప్రివెంట్ చేయగలిగాము. వారికి ఎన్నో లింక్స్ ఉన్నాయి. అధికారులు ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్నారు.

ఒక సభ్యుడు మాట్లాడుతూ అధికారుల పేర్లు తీశాడు. మీరు మాట్లాడతూ పోలీసు అధికారులుపైన యాక్షన్ ఏమి తీసుకున్నారంటున్నారు. రాత్రింబవళ్లు దేశద్రోహులను పట్టుకోవటానికి ప్రయత్నించే వారిని అభినందించేందుకు బదులు వారిపైనే

** Expunged as ordered by the Chair.

మాట్లాడటం, వారికి వార్నింగ్ ఇచ్చే పద్ధతిలో మాట్లాడటం సబబుకాదు. ఈవిధంగా మాట్లాడటం ఒక బాధ్యతగల రాజకీయ పార్టీ, వ్యక్తులుగాని చేసే పని కాదు. Kindly take it very seriously. దేశద్రోహులు చేస్తున్న పని ఇది, ఒక మతానికి సంబంధించినది కాదు. మైనారిటీ ప్రజలపైన దౌర్జన్యాలు చేసేవిధంగా వేరేవారిని ప్రేరేపించటానికి చేసిన పని తప్ప ఇది మరొకటి కాదు. It is a very serious issue. మీ వద్ద సమాచారం లేకుండా మాట్లాడవద్దు. మీకు సమాచారం లేకుంటే నావద్దకు రండి, నేను సమాచారం చెబుతాను. దయచేసి బయట జనానికి ఒక మెస్సేజ్ ఇవ్వాలి. Yes, the whole country is with you, అందరం కలసి మీ యంత్రాంగం వెనుక ఉంటాము, ఇలాంటి దేశద్రోహులను కంట్రోల్ చేయండి అనే విధంగా పోలీస్ ఆఫీసర్స్‌కు ఒక మెస్సేజ్ ఇవ్వాలి. మీరు ఇవ్వాలనుకుంటే సూచనలు ఇవ్వండి తప్పితే లైటర్ వ్యూలో మాట్లాడవద్దు. వేలమంది పోలీసులు పార్లమెంట్‌వద్ద కాపలా కాస్తుంటేనే బాంబులతో పార్లమెంట్‌పైన దాడిచేశారు. వారికి ఉన్న ఇన్ఫర్మేషన్ ఏమిటో మీరు ఆలోచన చేసుకోండి. టెర్రరిస్ట్‌లకు ఉన్న సదుపాయాలు, వారికి ఉన్న తెలివితేటలు ఏ స్థాయిలో ఉన్నాయో ఊహించుకోండి. టెర్రరిస్ట్‌ల ప్రభావం, వారి చూపు మనపైన పడకుండా ఏమైనా సజెషన్ చేయదలస్తే చేయండి. మీవద్ద సమాచారం లేకపోతే మాట్లాడవద్దు. ఆఫీసర్స్‌మీద డిబేట్ చేయవద్దు. కష్టపడి పనిచేసే అధికారులను పనిచేయటానికి కూడా ముందుకురానీయకుండా చేసేట్లు ఈ డిబేట్ చేయకూడదని నరసింహయ్యగారికి తెలియచేస్తున్నాను.

మ.1.10

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, హోమ్ మంత్రిగారు చాలా ఆవేశంగా మాట్లాడారు. మేము చాలా లైట్‌గా తీసుకుంటున్నామట. మేము బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదట. మీరు చెప్పినంత ఆవేశంగా లేవండి మీ డిపార్టుమెంటు చర్యలు. మీ ఇంటెలిజెన్సు డిపార్టుంటు పనితీరు. మరి మీ డిపార్ట్‌మెంట్లు ఆ రకంగా పనిచేయడం లేదు. మీ ఇంటెలిజెన్సు డిపార్టు మెంటు సకాలంలో స్పందించి సక్రమంగా పనిచేసినట్లయితే ఈ టెర్రరిస్టు కార్యకలాపాలుజరగకుండా కంట్రోలు చేయడానికి అవకాశముంటుంది. మరి మీ వైపునుంచి కూడాఅందుకు తగిన విధంగా స్పందించవలసిన అవసరముంది. ఆ విధంగా స్పందించివున్నట్లయితే పది మర్డర్లు జరిగిన తరువాత కూడా వాటి చర్యలను కంట్రోలు చేయలేకపోవడం ఎవరి అజ్ఞానం ? జాతిపితను కాల్చి చంపింది ఎవరండీ? వారిప్పుడెక్కడున్నారు? ఏంచేస్తున్నారండీ? ప్రస్తుతం వున్న పరిస్థితులలో 1976లో 42వ రాజ్యాంగ సవరణ తీసుకువచ్చిన నాడే మన రాజ్యాంగంలో సెక్యూలర్ అన్న పదాన్ని చేర్చి ఏ విధమైన కులాలకుకాని, మతాలకుగాని విద్వేషం కలిగించే విధంగా ఎవ్వరూ వ్యవహరించకూడదన్న లౌకికవాద సిద్ధాంతాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. పూర్తిగామత రహిత లౌకిక వాద దేశంగామన దేశాన్ని వుంచుకోవడం కోసం ఆ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఆ విధంగా మన విధానాలు కూడా వుండవలసిన అవసరం వుంది. ప్రస్తుతం ఆ విధంగా లేవు కాబట్టి ఆలోచించమంటున్నాం . ఇంతకు ముందు మంత్రి గారు బయటివారికి ఒక మంచి సందేశం వెళ్లాలని చెప్పారు. మరి ఇది మంచి సందేశమా? కొంతమంది సెంటిమెంట్సును రెచ్చగొట్టే విధంగా వ్యవహరించే వారి పట్ల పాలకులు ఖచ్చితంగా వుండవలసిన అవసరం వుంది. కొంతమంది చట్ట సభలకు కత్తులు, బల్లేలతో ఎందుకు వస్తున్నారు?

**(BJP పక్షం సభ్యులనుంచి అభ్యంతరాలు)**

నేను బి.జే.పి సోదరుల గురించి చెప్పడం లేదు. గుమ్మడి కాయల దొంగ అంటే బుజాలెందుకు తడుముకుంటారు. ఇందులో బి.జే.పికి సంబంధం లేదు. ఈరోజున ఈ ఉగ్రవాద, తీవ్రవాద కార్యకలాపాలు చేసేవారు వారిదే upper hand కావాలని చూస్తున్నారు. కాబట్టి ఇటువంటి సంఘటనలుజరిగినప్పుడు ప్రభుత్వంనిర్దాక్షిణ్యంగా వ్యవహరించి వీటిని కఠినంగా అణచివేయవలసిన అవసరం వుంది. అందుకు కావలసిన విధంగా పోలీసు యంత్రాంగం యొక్క బలాన్ని పెంచి మతోన్మాదాన్ని రెచ్చగొట్టే వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ఇటువంటివి పునరావృతం కాకుండా చూడవలసిన అవసరం వుంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఇల్లు కాలిపోతున్నప్పుడు పేలాలు ఏరుకునేవారు కొందరుంటారు. ఇలాంటి సందర్భాలలో

కొంతమంది అటువంటి సంఘవ్యతిరేక శక్తులు సొమ్ము చేసుకోవాలని చూస్తుంటారు. అలాంటి వారి పట్ల నిఘా వేసి మళ్లీ ఎటువంటి దుస్సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. మనకు evidence act కూడా వుంది. కాబట్టి confession before a police officer is not admissible కాబట్టి ఇటువంటి విషయాలలోఅన్ని రాజకీయ పక్షాల సపోర్టు తీసుకొని, అలాంటి సంఘటనలను కఠినంగా అణచివేయండి. ఇలాంటి విషయాలలో మా పార్టి సపోర్టు ఎల్లప్పుడూ వుంటుంది. రాజ్యాంగ హక్కుల కోసం కాని, మరే ఇతర విషయాలలో కాని , అనేక ఇతర సందర్భాలలో కాని గతంలో మా పార్టి ఎన్నో త్యాగాలు చేసింది. చేస్తాము కూడా. కాబట్టి ఈ రెండు విషయాల పై క్లారిఫై చేయాలని మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ బి. జనార్ధన్: అధ్యక్షా, ఈనాటి 304 నిబంధన క్రింద చర్చకు వచ్చిన అంశానికి సంబంధించి జంటనగరాలలో ISI, DJS, SIM లాంటి ఉగ్రవాద సంస్థల కార్యకలాపాల వల్ల చాలా మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అలాంటి సంఘటనలు మా పార్టీ తరపున పూర్తిగా ఖండిస్తున్నాను. అలాంటి ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొంటున్న వారెవరైనా సరే అలాంటి ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని ఈ సభా ముఖంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా మొదటి నుండీ మన దేశం దాదాపు అన్ని కులాలకు మతాలకు ఆలవాలమై అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచంలో గుర్తింపు పొందింది. మన దేశంలో అనేక మంది పేదరికంలో మ్రగ్గుతున్నారు. అయినప్పటికీ, ప్రజాస్వామ్య సిద్ధాంతాలతో ముందుకు సాగుతున్నారు. మన దేశంలో కొనసాగుతున్న కుల,మత వర్గ విభేదాలకు అతీతమైన విధానాలను దృష్టిలో వుంచుకొని కొంతమంది ఇతర దేశాల ప్రజలు మన దేశంలో అక్రమంగా ప్రవేశించి కుల, మత విద్వేశాలను రెచ్చగొట్టే విధంగాఅమాయకులైన కొంతమంది నిరుద్యోగులైన యువకులను ప్రోత్సహిస్తూ వారిని అసాంఘిక కార్యకలాపాల వైపు ఆకర్షితులను చేస్తున్నారు. అందులో భాగంగానే ఈ సమస్య ఉత్పన్నం అయింది. రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి ఈ ఉగ్రవాద కార్యకలాపాలు మితిమీరిపోయాయి. వాటిని అరికట్టడంలో రాష్ట్రప్రభుత్వ పోలీసు శాఖ కాని హోం శాఖా మంత్రి గారు కాని, ముఖ్యమంత్రి గారు కాని ఎప్పటికప్పుడు కఠినమైన చర్యలు తీసుకోవడం వలన ఇలాంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా అణచివేయబడ్డాయి. అలాంటి చర్యలు తీసుకోవడం వల్లనే ఈ ఉగ్రవాద కార్యకలాపాల వల్ల ఎక్కువమంది అమాయకుల ప్రాణాలు కోల్పోకుండా అరికట్టడం జరిగింది. లేకపోతేఇంకా ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం మెండుగా వుండేది. ఇటువంటి పరిస్థితులలో కుల, మత విద్వేషాలను ప్రోత్సహించి ప్రజలలో ఇటువంటి కార్యకలాపాలను రెచ్చగొడుతున్న వారెవరైనా సరే, ఏపార్టీ వారైనా సరే కఠినంగా అణచివేయవలసిన అవసరం వుంది. ఇంతకుముందు చాలా మంది పెద్దలు చాలా విషయాలు చెప్పారు. అయితే కొన్ని రాజకీయ పార్టీల వారు ఇక్కడ అసెంబ్లీలో చెప్పేది ఒకటి, అసెంబ్లీ దాటి బయటకు వెళ్లిన తరువాత చెప్పేది ఒకటి.

మ 1.20

అధ్యక్షా, ఈ భారతదేశంలో మనమందరమూ పుట్టాం . ఈ భారతదేశంలో అనేక కుల, మతాలున్నప్పటికీ ఈ దేశాన్ని గౌరవించవలసిన బాధ్యత మనమందరి మీద వుందని సభా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ ఏదేవుడి మీదైనా నమ్మకం వుంటే ఆ దేవుణ్ణి పూజించడం తప్పు లేదు గాని, ఈ దేశం మీద భక్తి లేని విధంగా ప్రవర్తిస్తే మాత్రం తప్పని చెప్పక తప్పదు. ఈ దేశంలో జీవించే వారెవరైనా సరే, ఈ దేశానికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. కొంతమంది తమ పదవుల కోసమో, ఇంకొక దాని కోసమో మత విద్వేషాలను రెచ్చగొట్టి లబ్ధి పొందే అవకాశాలున్నాయి. అంతేగాకుండా హిందూ పండగలు, ముస్లిం పండగలు వచ్చినపుడు మత కల్లోలాలను సృష్టించి తద్వారా లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారు. ఈనాడు కొంతమంది చెబుతున్నారు, మా పార్టీ నాయకులు త్యాగాలు చేశారని, ఇంకొకరు చేశారంటున్నారు. కాని ఈ దేశంలో జరిగిన విషయాన్ని చూస్తే, ఈ రాష్ట్రంలో జరిగిన విషయాన్ని గాని చూస్తే , గతంలో ఒక ముఖ్యమంత్రిని మార్చడానికి మత కల్లోలాలు సృష్టించి మూడు వందల మందిని పొట్టన పెట్టుకుని సందర్భాన్ని తెలియజేయవలసిన అవసరం వుంది. మత విద్వేషాలను రెచ్చగొట్టి, పదవుల కోసం రాజకీయాలు చేసిన వారు ఈనాడు మీ ప్రభుత్వం ఏమి చేసిందని మాట్లాడడం తగదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత

రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొన్నాయని చెప్పక తప్పదు. గతంలో ఒక పండగ వస్తే జంటనగరాలలోని ప్రజలందరూ వలస పోయే వాళ్లు. కొంతమంది ఇళ్లలోంచి బయటకు రాని సందర్భాలున్నాయి, స్కూల్స్‌కు సెలవులు ఇచ్చేవారు, పిల్లలను బయటకు పోనీయకుండా ఇళ్లల్లోనే కూర్చోబెట్టేవారు, అంత భయంకరమైన పరిస్థితులు వుండేవి. అదే ఈరోజు ఏ పండుగ వచ్చినా స్వేచ్ఛగా వీధుల్లో తిరుగుతూ షాపింగ్ చేసుకుంటున్నారు. పిల్లలు నిర్భయంగా ఇతరులతో కలిసి పండుగలను జరుపుకుంటున్నారు. ఇదంతా ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా సాధ్యమైందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని ఆనాడున్న ప్రభుత్వాలు ప్రోత్సహించినందువల్లే ఈనాడు కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. మా నాయకులే వీటిని అణచి వేయడానికి చర్యలు తీసుకున్నారని మీరు చెప్పుకోవడం భావ్యం కాదు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా, ఈ ఉగ్రవాదాన్ని అణచి వేయడానికి మీరందరూ సహకరించి దేశభక్తిని చాటుకోవలసిన అవసరం వుంది. ఈ విధమైన ఉగ్రవాద, తీవ్రవాద కార్యకలాపాలకు ఊతమిచ్చే వారిని, జంటనగరాలలో పేదరికంలో వుండి ఇబ్బందులు పడుతున్న వారి నిస్సహాయ స్థితిని ఆసరాగా చేసుకుని, పాకిస్తాన్ నుంచి లేదా ఇతర దేశాల నుంచి వస్తున్న నిధులతో వారిని ప్రలోభ పెట్టి ఉగ్రవాదం వైపు మళ్లించే వారి చర్యలను ఖండిస్తూ, అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, వరుస హత్యలు చేసినటువంటి వారు ఎవరైతే వున్నారో, వాళ్లు చంపిన పద్ధతిని చూస్తే అది చాలా హీనాతిహీనంగా వుంది. వాళ్లు ముందుగానే ప్లాన్ చేసి ఒక కారును ఎంగేజ్ చేసి, ఒకటి రెండు సంవత్సరాల క్రితమే ఆ కారు పోయినట్లు పోలీసు రికార్డులు సృష్టించి, ఆ తర్వాత అదే కారును వాడిన విషయం వాస్తవమా? కాదా? రెండు సంవత్సరాల నుంచి ఎన్నో ఇన్సిడెంట్స్ చేస్తూ వచ్చిన వీళ్లు, మేము ఎన్ని ఇన్సిడెంట్స్ చేశామో మాకే తెలియదని చెప్పిన విషయం వాస్తవమా? దీంట్లో తప్పించుకుని వచ్చిన వాళ్లు చెబితేనే మనకు విషయాలు తెలిశాయి. ఈ గ్యాంగు వాళ్లు మనుష్యులను తీసుకెళ్లి హలాల్ చేసినట్లుగా ముందు కొట్టి, పడుకోబెట్టి గొంతు కోశారు, ఈవిధంగా చేసినట్లుగా ఫోటోలు వున్నాయి. మనుష్యులను హత్య చేసే వాళ్ల మోడస్ ఒపారండీ చాలా హీనాతి హీనంగా వుంది. ముందు కొట్టి,పడుకోబెట్టి గొంతులు కోశారు. వీళ్లకు సంబంధించిన సెల్‌ఫోన్స్ ఇతర సామగ్రి అంతా కూడా పోలీసులకు దొరికింది. వాళ్లే చెప్పారో, ఇటువంటివి ఎన్ని చేశామో మాకే తెలియదని. మేమందరమూ కూడా డిజెఎస్ అనే సంస్థలో ట్రెయినింగ్ అయ్యామని, డిజెఎస్ నాయకులే ఈవిధంగా చేస్తున్నారని చెప్పడం జరిగింది. ఏరోజు రాత్రి అయితే వాళ్లను అరెస్ట్ చేశారో అదే రోజు కోర్టులో హెబియస్ కార్పస్ కోసం పెట్టారు. ఈ విధంగా ఒక పద్ధతి ప్రకారం ఏవిధంగా చేయాలో ఆ విధంగా చేస్తున్నారు. ఒక పద్ధతి ప్రకారం ఆర్గనైజ్డ్ క్రైమ్స్ చేసే బ్యాచ్ వుంది. ఇందులో ఇన్వాల్వ్ అయిన ఐదుగురిపైనే చర్యలు తీసుకోవడమే గాకుండా , దీని వెనకాల వున్న డిజెఎస్ సంస్థను కూడా బ్యాన్ చేయవలసిన అవసరం వుంది. ఈ డిజెఎస్ సంస్థకు చెందిన ప్రముఖులను పోటా చట్టం క్రింద అరెస్ట్ చేయవలసిన అవసరం వుంది. ఈ డిజెఎస్‌కు చెందిన వ్యక్తి ఈవిధంగా ట్రెయినింగ్ ఇస్తున్నామని చెప్పినట్లుగా తేజ టి.వి.లో చూపించారు. పోలీసులకు తెలియకుండా ఈవిధంగా ట్రెయినింగ్ ఇస్తున్నామని వాళ్లే తేజ టి.వి.లో యాక్సెప్ట్ చేశారు. ఈవిధంగా ఎంతమందికి ట్రెయినింగ్ ఇస్తున్నారని అడిగితే, ఆవిషయం పోలీసులకు తెలిస్తే రికార్డులు, ఫైల్స్ తీసుకెళ్లి కేసులు బుక్ చేస్తారని చెప్పారు. కాబట్టి ఈ ట్రెయినింగ్‌కు బ్యాక్‌గ్రౌండ్‌గా వున్న వాళ్లను పోటా క్రింద అరెస్ట్ చేసి కంట్రోలు చేయకపోతే మనం రాష్ట్ర ప్రజలకు సరైన న్యాయం చేయని వాళ్లం అవుతాము. సాయిబాబా గుడి దగ్గర జరిగిన ఇన్సిడెంట్‌తో సంబంధం వున్న ఇద్దరు ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఆ సంఘటనకు సంబంధించి బ్యాక్‌గ్రౌండ్‌లో వున్న వాళ్లెవరు? వాళ్ల బ్యాక్‌గ్రౌండ్ తెలుసుకున్నారా? లేదా? ఈవిధంగా చేసిన వాళ్లు మరో ప్రాంతంలో కూడా అదే విధంగా చేసే అవకాశాలున్నాయి. ఇటువంటి వారిని అరెస్ట్ చేసి వారి చర్యలను అరికట్టవలసిన అవసరం వుంది. బెంగళూరు ఎక్స్‌ప్రెస్ పట్టాలు కోసిన వారు ఉగ్రవాదులన్నారు. వాళ్లను ఎందుకు అరెస్ట్ చేయలేదు? వారి పేర్లను ఎందుకు బయట పెట్టడం లేదు? మహబూబ్‌నగర్ జిల్లాలో బస్‌ను తగలబెట్టిన వాళ్లే వీళ్లు, ఎందుకు పట్టుకోవడం లేదు? ప్రజలను ఎందుకు అప్రమత్తులను చేయలేకపోతున్నారు? అధ్యక్షా, ఈరోజు బస్సులో ప్రయాణం చేసినా, రైల్లో ప్రయాణం చేసినా సేఫ్టీ లేదు. నడుచుకుంటూ పోతే కూడా తీసుకెళ్లి కాళ్లు నరికేస్తున్నారు. అదే విధంగా బిర్లా టెంపుల్ మీద ఎటాక్

చేశారు. ఎవరు చేశారు? వీటన్నింటినీ తెలుసుకోవడానికి కౌంటర్ ఇంటెలిజెన్స్‌ను డెవలప్ చేసుకోమని మేము ఎప్పటి నుంచో చెబుతున్నాం . ఇంటెలిజెన్స్‌ను బలోపేతం చేసుకోవాలని చెబుతున్నాం . ఎందుకు ఇంతవరకు వాళ్లను అరెస్ట్ చేసి, వారి పేర్లను బయట పెట్టలేదని అడుగుతున్నాం . దీన్ని థొరోగా ఎంక్వైరీ చేసి వాళ్లను అరెస్ట్ చేయవలసిన అవసరం వుంది. అదే విధంగా ప్రజలను కూడా అప్రమత్తం చేయవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాము. అసాంఘిక చర్యలకు, విద్రోహ చర్యలకు పాల్పడేందుకు ట్రె యినింగ్ ఇస్తున్న డిజెఎస్ సంస్థను వెంటనే బ్యాన్ చేసి, దాని వెనక వున్న వారిని అరెస్ట్ చేయాలి. సాయిబాబా టెంపుల్ సంఘటనలో చనిపోయిన వాళ్లకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని సంఘటనా స్థలాన్ని సందర్శించిన హోం మంత్రిగారు చెప్పారు. ఇంతవరకూ రాలేదు, చనిపోయిన వాళ్ల సంబంధీకులు రోజూ మాదగ్గరకు వచ్చి పోతున్నారు. సాయిబాబాగుడి బాంబు పేళుడు సంఘటనలో ఇన్వాల్వ్ అయి ఎవరైతే ఎన్‌కౌంటర్‌లో చనిపోయారో వాళ్లు మొన్న 1999లో జరిగిన ఎలక్షన్స్‌లో మాదగ్గర సిపిఐ పార్టీ తరపున ఎలక్షన్ ఏజెంట్స్‌గా కూర్చున్నారు. వాళ్లు పొలిటికల్ పార్టీలతో లింకులు పెట్టుకుని ఆ క్రమంలో అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారు. చనిపోయిన వాళ్లు మంచి వాళ్లని చెప్పి కాంగ్రెస్, ఎంఐఎం రాజకీయ పార్టీల వాళ్లు వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. దీన్ని ఏవిధంగా సమర్థించుకుంటారని అడుగుతున్నాను. ఈరోజు హిందులకు వ్యతిరేకంగా మాట్లాడడమే సెక్యులరిజమని కాంగ్రెస్ పార్టీ భావిస్తే వాళ్లను ఇక ఆ భగవంతుడే రక్షించాలి. సాయిబాబా గుడి పేళుడు సంఘటనను వారు ఖండించారా? ఖండించలేదు. వాళ్ల ఇండ్లకు వెళ్లి పరామర్శించి వచ్చారు. పైగా మేము ఈరోజు మత విద్వేషాలను రెచ్చగొడుతున్నామని అంటున్నారు. 1984లో ఇందిరాగాంధీ హత్య అనంతరం సిక్కులను ఊచకోత కోసింది మీరు కాదా? రాజీవ్‌గాంధీ హత్య చేయబడిన తర్వాత ఇక్కడ థియేటర్లను తగలేసిందెవరు? ఈ దేశంలో అల్లకల్లోలాలు సృష్టించింది కాంగ్రెస్ పార్టీ కాదా? అని అడుగుతున్నాను. అధ్యక్షా, కాంగ్రెస్ వాళ్లు మాట్లాడుతూ, మేము ప్రజలను రెచ్చగొడతున్నామని అన్నారు. 1984లో నాలుగువేల మంది సిక్కులను ఊచకోత కోసిన మీకు మాగురించి మాట్లాడే అర్హత ఎక్కడ వుంది? బింద్రన్‌వాలాను సృష్టించింది వాళ్లే, ఎల్‌టిటిఇ ను సృష్టించింది వాళ్లే . అధ్యక్షా, జరిగినటువంటి వరుస హత్యలకు బాధ్యులైన వాళ్లను, డిజెఎస్ సంస్థకు వెనకాల వున్న వాళ్లను అరెస్ట్ చేస్తూ, వెంటనే సదరు డిజెఎస్ సంస్థను బ్యాన్ చేయాలి . డిజెఎస్ సంస్థను సమర్థిస్తున్న రాజకీయ పార్టీల వారి మీద కూడా పోటా క్రింద కేసులు పెట్టి అరెస్ట్ చేయాలి. సాయిబాబా గుడి దగ్గర జరిగిన బాంబు బ్లాస్ట్‌లో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం .

మ. 1.30

శ్రీ డి. నాగేందర్ ః వారు చెప్పిన దానిమీద క్లారిఫై చేయనివ్వండి......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః వారు చెప్పిన తరువాతే మేము చెప్పాం, వారు చెప్పకముందు మేము చెప్పలేదు. వారు ఏమి చెప్పారంటే ఎలక్షన్స్ ముందు మేము మాట్లాడుతున్నామని చెప్పారు.....

శ్రీ డి. నాగేందర్ ః అధ్యక్షా......

చైర్మన్ ః నాగేందర్‌గారూ, రికార్డులో లేదు అంటే అది ఇక్కడ చెప్పలేదని అర్థం . అది మీరు గుర్తు పెట్టుకోండి ...

శ్రీ డి. నాగేందర్ ః ఓన్లీ వన్ క్లారిఫికేషన్....

చైర్మన్ ః ఐ విల్ గివ్ యు ఓన్లీ వన్ మినిట్.....

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, రైట్ ఫ్రం ది బిగినింగ్ – మొదటినుంచీ కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో విచ్ఛిన్నకర శక్తులు ఏవైతే ఉన్నాయో వాటికి వ్యతిరేకంగా పోరాడుతూనే వచ్చింది. ఈ దేశంలో విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా ఏదైనా పార్టీ మేజర్ లాస్ అయింది అంటే ఇటీజ్ ఓన్లీ కాంగ్రెస్ పార్టీ. మీరు చూడండి, ఇందిరాగాంధీగారు విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేసారు, రాజీవ్‌గాంధీగారు ప్రాణాలను త్యాగం చేసారు. అఖిల భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడైన మోహన్‌సింగ్ బిట్టాపై ఎన్నోసార్లు హత్యా ప్రయత్నం జరిగింది. ఎంతో మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చనిపోయారు. పంజాబ్ చీఫ్ మినిస్టర్ బాంబు దాడిలో చనిపోయారు. ఒకసారి ఈ దేశ చరిత్ర చూడండి......

చైర్మన్ : క్లారిఫికేషన్ అని పంజాబ్ ఇన్సిడెంట్ మొదలైన వాటి గురించి మాట్లాడితే ఎట్లా?

శ్రీ డి. నాగేందర్ : లాస్ట్ పాయింట్, వారు చెప్పిన దాని గురించి క్లారిఫై చేస్తాను, కాంట్రవర్సీలోకి పోదలచుకోలేదు. మొదటినుంచీ ఈ దేశంలో ఏదైనా పార్టీ ఉంది అంటే కాంగ్రెస్ పార్టీ త్యాగాలకు నిలయం . కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలోని విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ వచ్చింది. మీరు పబ్బం గడుపుకొనడానికి సుప్రీం కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా మళ్లీ రామ మందిర నిర్మాణం అంటున్నారు....

చైర్మన్ : నో, నో....

(శ్రీ యం . ధర్మారావు, శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి తదితరులనుంచి అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : వారు సెంట్రల్ గవర్నమెంట్ గురించి మాట్లాడారు, కాబట్టి నేను మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వాలి....

చైర్మన్ : ఇటీజ్ రిమువ్డ్ ఫ్రం ది రికార్డ్స్....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : వారు సెంట్రల్ గవర్నమెంట్ గురించి మాట్లాడారు....

చైర్మన్ : సెంట్రల్ గవర్నమెంట్ గురించి మాట్లాడితే దాని గురించి ఆన్సర్ చేయవలసింది మీరు కాదు, ప్లీజ్ టేక్ యువర్ సీట్....Nothing will go on record.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : వారు సమాధానం చెప్పడానికి అవకాశం ఇచ్చారు, మేం కూడా చెపుతాం ....

చైర్మన్ : ఇటీజ్ రిమువ్డ్ ఫ్రం ది రికార్డ్స్....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్ లాజిక్ ఏమిటంటే కోర్టు డిసిషన్‌కు కట్టుబడి ఉంది. మీలాగా 45 సంవత్సరాల నుంచి పెండింగులో పెట్టి తేల్చకుండా రెచ్చగొట్టేది మా పద్ధతి కాదు. .....................

చైర్మన్ : నో, నో, దట్ విల్ నాట్ గో ఇంటు రికార్డ్, ఓవైసీగారూ, మాట్లాడండి....ఈ రకంగా ఎలిగేషన్స్ చేసుకొంటూపోతే డిబేట్ ఎప్పటికి అవుతుంది?.....

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ మేము ...............

చైర్మన్ : దటీజ్ రిమువ్డ్ ఫ్రం ది రికార్డ్స్.....

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : చిన్న క్లారిఫికేషన్ ఇస్తున్నాను అధ్యక్షా. ఐ యామ్ నాట్ గోయింగ్ ఇంటు డిటెయిల్స్. దానికి సంబంధించి జుడిషియల్ కమిటీ కూడా ఎస్టబ్లిష్ అయింది. Judicial Committee has gone into depth of the subject. దానికి సంబంధించి ఎంక్వయిరీ కూడా పూర్తి అయింది, ఎంక్వయిరీ రిపోర్ట్ కూడా వచ్చింది. ఆ ఎంక్వయిరీ ప్రకారం ఏ ఒక్క రాజకీయవాదికీ ఆరోజు జరిగిన మత కల్లోలాలతో సంబంధం లేదని నిర్ద్వందంగా రిపోర్టు వచ్చింది. ఆ విషయాలు తెలియకపోతే తెలుసుకొంటే మంచిదని మనవిచేస్తున్నాను. ఇక హిందువులను అవమానపరచడమే సెక్యులరిజం అని అనుకొంటోంది కాంగ్రెస్ పార్టీ అనే పద్ధతిలో ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడారు.....

చైర్మన్ : కాంగ్రెస్ పార్టీ అని అనలేదు.....

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడడమే సెక్యు లరిజం అని అనుకొంటున్నారు కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 1920 లోనే సెక్యులరిజం గురించి తీర్మానం చేసినప్పుడు......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఆ కాంగ్రెస్ పార్టీ వేరు, ఈ కాంగ్రెస్ పార్టీ వేరు....

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : భారత దేశంలో కులాల ఆధిపత్యం వుండకూడదు, ఒక కులం మరొక కులానికి వ్యతిరేకంగా ఉండడంగాని, మతం పేరుతో ఏ విధమైన విద్వేశాలను రెచ్చగొట్టగూడదని, కులాల పేరుతోగాని, మతాల పేరుతోగాని ఏ ఒక్కరూ రాజకీయం చేయకూడదని 1920 లోనే కాంగ్రెస్ పార్టీ తీర్మానించుకొన్నది. ఆరోజునుంచి ఈరోజు వరకూ అదే విధమైన పద్ధతిలో పోతున్నది. కులాన్నిగాని, మతాన్ని గాని రాజకీయంలోకి తీసుకురావలసిన అవసరం లేదనే ఒక్క భావనతో ఆరోజు వుంది, ఈరోజూ వుంది. ఆరోజు కాంగ్రెస్ పార్టీ వేరు, ఈరోజు కాంగ్రెస్ పార్టీ వేరు అని ఇంద్రసేనారెడ్డిగారు అన్నారు. ఇంద్రసేనారెడ్డిగారి సర్టిఫికేట్ కాంగ్రెస్ పార్టీకి వుండవలసిన పని లేదు. ఆరోజు, ఈరోజు కూడా మేము మహాత్మాగాంధీ నాయకత్వం క్రింద వున్నాం .....
మ. 1.40

SRI ASADUDDIN OWAISI: We are one with the Hon'ble Home Minister as far as condemning the terrorists and terrorists activities. There are no two opinions about it. We also believe that terrorists are a blot on our country and they should be tackled effectively. He has indirectly mentioned during the course of his clarifications that the names of the police officers should not be mentioned. We would like to know from him as to whether this is a national secret. If so, it has to be covered under the Official Secrets Act. Sir, it has come out in the press and the newspapers. After going through that only, we are mentioning. The reason we are mentioning over here is that it has to be corroborated. It is not mentioned to ridicule them. It has to be backed up by facts which we have presented.

Secondly, we would like to know as to whether the Hon'ble Minister is Minister for Home or a Spokesman of the Police Department because he is speaking as if he is the Spokesman of the Police

Department. We would like to know as to what action will be taken against an I.P.S. Officer who had gone to Ramgopalpet Police Station and taken off one person from the police custody. Strictly speaking, the said senior I.P.S. Police Officer should have been suspended. But a small time S.I. has been suspended in this case. This is this their justice. There is a saying in urdu.

***"JO SEESHE KE GHAR ME RAHTE HAI, WOH DOOSROEN KE GHAR PE PATTAR NAHI MARTE"***

They are living in a glass house. Madam Speaker, promotions have been given to those people who have taken money from pseudo naxalites. But we should not mention their names. This is their justice. Sir, so many concocted stories are coming out in regard to Aziz and Azam. I would like to know from the Hon'ble Minister the reasons as to why Azam was not checked and handcuffed as soon as he had entered Hyderabad city. Azam's mother and his wife are willing to go on record if a Judicial enquiry is ordered. Azam's mother said that on the day of bomb blast it was Ramzan time and his son had opened fast. He was picked up on the next day morning. Regarding Aziz, let the copy of the pass port be supplied. The Hon'ble Minister knows pretty well that if an amount of Rs.35,000/- is paid to S.B.Department, people sitting in U.S. can get their pass ports stamped over here. Do they mean to say that Aziz had walked all the way from Kashmir to Hyderabad. He was in the custody. Does the Hon'ble Minister mean to say that we should believe as to whatever he says. Sir, whatever is stated by him is based on the information from the Intelligence Department. But the information from the Intelligence Department is not a word of God. We want truth to come out. Does he mean to say that he is the only caretaker for justice and that only he is a man of virtue. What about us? Why are we sitting here? Sir, we want him to examine as to what we are saying. We want justice. Let a judicial enquiry be ordered not only in connection with Saibaba Temple bomb blast case but also the subsequent encounter that took place. Let truth come out. We want the truth to come out.

(INTERRUPTIONS)

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ బిజెయస్‌ను బ్యాన్ చేయాలని, ''పోటో'' క్రింద వారిని అరెస్ట్ చేయాలని, అదే విధంగా బ్యాక్ గ్రౌండ్ గురించి, యివన్నీ రెయిజ్ చేశారు. అధ్యక్షా, యిన్వెస్టిగేషన్ జరుగుతూ వుంది. ఇంకా కావలసిన ఎవిడెన్స్‌లు కొన్ని కలెక్ట్ చేస్తున్నాము. అప్రాప్రియేట్ టైమ్‌లో ఏ చర్య అవసరం అనుకుంటే ఆ చర్య ఈ ప్రభుత్వం తీసుకుంటుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పారు. వారికి ఎక్స్‌గ్రేషియా యిచ్చినట్లు కొంత సమాచారం మా దగ్గర వున్నది. ఆ రోజు ప్రామిస్ చేసినట్లుగా ఫుల్‌ఫిల్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా డి. నాగేందర్ కొన్ని విషయాలు చెప్పారు. కేసుకు సంబంధించి కాకుండా మిగతా విషయాలు చెప్పారు. సిబిఐ గురించి అడిగారు. అందువల్ల లేట్ అవుతుంది. Still it is going on. Our people are competent. They will do it. They are sharing with the Government of India. ఇంటర్ స్టేట్ యిన్ఫర్మేషన్స్ వున్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు గవర్నమెంట్, అదేవిధంగా అక్కడున్న సెంట్రల్ ఏజన్సీస్‌తో అందరితో యిన్ఫర్మే షన్ షేర్ చేసుకుంటూ యిన్వెస్టిగేషన్ చేస్తున్నామని మీకు తెలియజేస్తున్నాను. ఒవైసిగారు వారికి సంబంధించిన ......

( ఇంటరప్షన్స్)

అవి కూడా జరుగుతూ వున్నాయి. ఇన్వెస్టిగేషన్ జరుగుతూ వుంది. ఖచ్చితంగా సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఓవైసి గారు టెక్నికాలిటీస్ చెప్పారు. ఏవిధంగా పాకిస్థాన్‌లోకి ఎంటర్ అయినారో, అక్కడ ఎక్కడ ట్రైనింగ్ తీసుకున్నారో, ఎక్కడ బార్డర్ క్రాస్ చేశారో, ఆ తరువాత హైదరాబాదుకు ఎప్పుడు వచ్చారో, దెన్ చెన్నయ్‌కి ఎట్లా వెళ్లారో , we have lot of information. What kind of links they are having with Chennai, we do have the information. Mr.Asaduddin Owaisi, let me tell you one thing in this particular case. Those who are dead, they may be muslims, but they are anti muslims. I can say, because you can find, if any incident or communal tension takes place, it is the minorities who suffer in the community clashes.

SRI ASADUDDIN OWAISI: Why is the Minister bringing religion. There is no need to bring religion. I strongly object to this. They are terrorists. They do not have any religion. Sir, children have become orphans. Let the judicial enquiry be ordered. Does the Hon'ble Minister mean to say that whatever he says, we have to believe. It has to be verified. It has to be enquired. Let Judicial enquiry be ordered by a sitting High Court Judge. Let the facts come out. Terrorists should be taught a lesson. There is no two opinion about that. But we cannot accept as to whatever he says. Facts have to be verified.

CHAIRMAN: We can understand your sentiment. Please resume your seat.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, వారేమో నన్ను నమ్మండి అంటారు. With all the responsibility, the Government is telling the facts before the House. I know my responsibility. I know as to what kind of information we are having and I am placing whatever information I have with me. These are the facts. ఇది పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడడం లేదు. ఎక్కడికి వెళ్లారు, ఏమి చేశారన్నది సమాచారం వుంది. పాస్ పోర్ట్ వుందంటే రాంగ్ అంటారు మీరు. తమిళనాడులో, ముంబాయిలో టెర్రరిస్టులను పట్టుకున్నప్పుడు what kind of links they are having with Chennai ,they stated. యల్‌టిటిఇ వారు బాంబేలో ఒప్పుకున్నారు. ఆజం అన్న వ్యక్తి ఎన్నిసార్లు వారిని కలిశారో, ఎక్కడ ట్రైనింగ్ తీసుకున్నారో, ఇవన్నీ చెప్పిన తరువాత కూడా మమ్మల్ని నమ్మండి అంటారు వారు. ప్రభుత్వాన్ని నమ్మడానికి వారు సిద్ధంగా లేకపోతే ఎలా? They are anti nationals. In any communal incident, minority people are suffering a lot. It is the history. This is a fact. These two persons want communal tensions in Hyderabad. It is a fact that they have lost their lives. వాళ్ల పర్పస్, చనిపోయిన వారి పర్పస్ కూడా రాష్ట్రంలో, దేశంలో మతకల్లోలాలను సృష్టించడవమే. నిజంగా పదిమందినో, 20 మందినో చంపాలంటే ఏదో ఒక రకంగా ప్రార్థనా మందిరాలను సెలెక్ట్ చేసుకోవలసిన అవసరం లేదు. వారు టెంపుల్స్‌ను బేస్‌గా చేసుకున్నారు. టెంపుల్స్ మ్యాప్స్ తయారు చేశారు. అంబేడ్కర్ విగ్రహాలను ఎలా బ్లాస్ చేయాలనేది ప్లాన్ చేసుకున్నారు. కులం, మతం ప్రాతిపదికగా తగాదాలు, అల్లకల్లోలాలు సృష్టించడానికి ప్లాన్ చేసుకున్నారు. వీరు మనుషులా? ఇటువంటి వ్యక్తులను గురించి ఎందుకు మాట్లాడడం? దీనికి సంబంధించి మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ జరుగుతోంది. అక్కడ ఫ్యాక్ట్స్ బయటకు వస్తాయి. మేము స్పష్టంగా చెప్పదలచుకున్నాము. ఏమతంతో సంబంధమున్న వ్యక్తులైనా, ఎవరైనా సరే మత కల్లోలాలు సృష్టిస్తే సహించేది లేదు.

మ. 1.50

మేడమ్ స్పీకర్, శాంతి భద్రతలకు ఆటంకం కలుగచెయ్యాలని వారు ఏ కార్యక్రమాన్ని చేసినా వదిలిపెట్టేది లేదు. We are not going to allow the communal incidents to take place in the State. చాలా క్లియర్‌గా, ఫర్మ్‌గా ఉన్నాము. ఉంటాము అని తెలియచేస్తున్నాను.

ఛెర్మన్: స్టేట్‌మెంట్ బై మినిస్టర్.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: డి.జె.ఎస్‌కు సంబంధం ఉందని తెలిసిన తరువాత బ్యాన్ చెయ్యడానికి ఇబ్బంది ఏమిటి? డిమాండ్ చేస్తున్నాము. బ్యాన్ చెయ్యండి.

ఛైర్మన్: చెప్పారు కదా?

(ఎం.ఐ.ఎం పార్టీకి చెందిన సభ్యులు శ్రీ సయ్యద్ సజ్జాద్, శ్రీ ముంతాజ్ అహమ్మద్ ఖాన్‌లు 'వెల్' లోకి వచ్చారు.)

## హోమ్ మంత్రి స్టేట్‌మెంట్

## ఫిబ్రవరి 24, 2003న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన సంఘటన గురించి

SRI T. DEVENDER GOUD: As a part of State wide agitation on 24.2.2003 at about 10.00 A.M CPI Members about 100 of Ranga Reddy district under the leadership of D.G. Narasimha Rao, District Secretary staged dharna without any permission in front of Ranga Reddy District Collectorate by raising slogans demanding immediate relief measures in drought affected areas. At 10.15 A.M the District Collector, Ranga Reddy was prevented by the agitators to enter his Office. Police persuaded and made way for the Collector. The agitators continued slogan-shouting. When they were offered to take a delegation to meet the Collector, the agitators refused. By 11.00 A.M the agitators turned violent, attacked the police men and caused injuries to five constables and forcibly tried to break open the gate. Police used minimum force and disbursed the agitators. In this connection, the Saifabad Police arrestyed 1. D.G. Narasimha Rao 2. P. Madhu 3. M. Chandram 4. G. Narasimhulu 5. K. Mallesham and 6. M. Ramesh, vide Cr. No. 154/03 u/s 147, 353, 341 R/W 149 IPC and produced them before the Hon'ble Court of XV Metropolitan Magistrate, Hyderabad on 24.2.2003. The Hon'ble Court ordered to produce them today ie., on 25.2.2003. Case is under investigation. The CPI (M) also organized dharnas in other districts. In this connection, about 1,000 agitators were taken into preventive custody u/s 151, Cr. P.C and later were released on bail.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః పేర్లు చదువుతామన్నారు.. పేర్లు చదవరా? 10 మంది పేర్లు చెప్పాలి.

(బి.జె.పి సభ్యుల నుండి అంతరాయం)

పేర్లు చదవడానికేముందండీ?

శ్రీ ఎం. ధర్మారావుః పేర్లు చెప్పమనండి.

శ్రీ అసదుద్దీన్ ఒవైసీః జ్యుడిషియల్ ఎంక్వయిరీ.

శ్రీ ఎం. ధర్మారావుః పోటో చట్టం పెట్టాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః పేర్లు చదువుతామన్నారు.

ఛైర్మన్ః కానివ్వండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః చదవగానే మీరు అడ్జర్న్ చేస్తారు.

ఛైర్మన్ః మంత్రిగారూ, జ్యుడిషయల్ ఎంక్వయిరీ గురించి, జె.డి.ఎస్ బ్యాన్ గురించి అడుగుతున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది.

I have already told the D.G (Investigations)ప్రాపర్ యాక్షన్ తీసుకుంటాము. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ జరుగుతోంది. కాగానే చర్య తీసుకుంటాము. It is the stand of the Government.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః 10 పేర్లు తెప్పించుకుని చెబుతామన్నారు.

ఛైర్మన్ః చదివారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అన్ని పేర్లు చదవలేదు.

CHAIRMAN: You can get the names. The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(Then the House is adjourned at 1.54 p.m to meet again at 8.30 A.M on 26th February, 2003. )